22వ జన్మదిన ప్రత్యేక అనుబంధంతోపాటు

VISALAANDHRA Phone No. 75701 ఉదయం ★★★ Regd No. 203

విశాలాంధ్ర

704172

సంపుటి 23 సంచిక 86 | విజయవాడ 22-6-73 శుక్రవారం | 16 పేజీలు 20 పైసలు

విశాలాంధ్ర దినపత్రిక చందారేట్లు	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

15 పైసలు

ఆదివారం సంచిక 18 పైసలు

మెక్సికో విమాన ప్రమాదం

మెక్సికో, జూన్ 21

మెక్సికో విమాన సంస్థకు చెందిన ప్రయాణీకుల జట్ విమానం ఒకటి ప్యూర్టో వల్లార్టా విమానాశ్రయానికి సమీపంలో గతరాత్రి కూలిపోయింది.

ఈ జట్ విమానంలో 27 మంది ప్రయాణీకులున్నారు.

తెలుగుజాతిపురోభివృద్ధికివిశాలాంధ్రకృషి

జన్మదినోత్సవ సందర్భంగా శ్రీ చండ్ర రాజేశ్వరరావు సందేశం



'విశాలాంధ్ర' పత్రిక 22 వ జన్మదినోత్సవానికి హాజరు అవుదామని ఎంతో ఉత్సాహపడినాను, కాని ఇక్కడ అత్యవసర పనులవల్ల సాధ్యపడలేదు. అందుచే శుభాకాంక్షలు పంపడం తప్ప చేయగలిగిందిలేదు. స్వయంగా హాజరు కాలేనందుకు మన్నిస్తారనిఆశిస్తున్నాను.

విశాలాంధ్ర గత 21 సంవత్సరాల సుదీర్ఘమైన జీవితంలోను ఎన్నో ఒడిదుడుకులకు లోనయి గూడ తెలుగు ప్రజలకు, ఆంధ్రదేశానికి ఎనలేని సేవ చేసింది. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, మధ్యతరగతి ఉద్యోగులు మొదలైన కష్టజీవుల కోర్కెలను ప్రతిబింబించి, వారివాణిగా ఖ్యాతిని గాంచింది. వారి పోరాటాలను నిర్భయంగా బలపరిచి వారి విజయాలకు తోడ్పడింది. విద్యార్థుల, యువకుల, మహిళల ఉద్యమాలను శక్తివంచన లేకుండా బలపరచింది.

అలాగే యావదాంధ్ర దేశంయొక్క సమస్యలలో మార్గదర్శిగా ఉండి తెలుగు ప్రజల పురోగమనానికి ఎంతగానో తోడ్పడింది. ఆంధ్ర రాష్ట్ర, విశాలాంధ్రల సాధన, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలను రాబట్టుటలో నిరంతర కృషిచేసింది. తెలుగు ప్రజల సాంస్కృతికాభివృద్ధికి గూడ ఎంతగానో పాటుపడింది.

తెలుగు ప్రజల త్యాగఫలితంగా ఉద్భవించిన విశాలాంధ్ర ముక్కచెక్కలు అయ్యే ప్రమాదం వచ్చినపుడు 1969 లోనూ, 7972-73 లోనూ, దాన్ని నివారించి నాలుగున్నరకోట్ల తెలుగు ప్రజల ఐక్యతను రక్షించడంలో చారిత్రాత్మక పాత్రను నిర్వహించింది. అందుకు నేను విశాలాంధ్ర సంపాదకవర్గ మిత్రులకు, ప్రెస్సు కార్మికులకు, మేనేజిమెంటు వారికి హృదయపూర్వక అభినందనలు అందజేస్తున్నాను.

కమ్యూనిస్టుపార్టీ 1946 లో "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే నినాదంతో శంఖం పూరించింది. ఆ రోజుల్లో ముక్కోటి తెలుగు ప్రజలు ఆ శంఖారావంతో ఉర్రూతలూగారు. వీర తెలంగాణా పోరాటాన్ని సాగించారు. ఫలితంగా విశాలాంధ్ర వచ్చింది గాని ప్రజారాజ్యం ఏర్పడలేదు. అందుచేతనే విశాలాంధ్రకు ఈ అవాంతరాలు ఏర్పడినవి. ప్రజారాజ్యం ఏర్పడినప్పుడే 4½ కోట్ల తెలుగు ప్రజల ఐక్యతకు ప్రమాదం శాశ్వతంగా తొలగిపోతుంది. భారత దేశంలో అంతర్భాగంగా ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖ పురోగమనం చేస్తూ మానవ కళ్యాణాన్ని ఒనగూర్చే సోషలిజం అనే మహదాశయాన్ని చేరుకుంటుంది. గతంలో వలెనే ఈ మహా ప్రస్థానంలో విశాలాంధ్ర మార్గదర్శిగా తన పాత్రను నిర్వహించుతుందని ఆశిస్తాను.

విశాలాంధ్ర 22 వ జన్మదినోత్సవ సంతోష సమయాన సంపాదకవర్గం వారికి, కార్మికులకు, మేనేజిమెంటు వారికి అందరికీ నా శుభాకాంక్షలు.

చండ్ర రాజేశ్వరరావు,

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కా.దర్శి,
అజయ్ భవన్, ఢిల్లీ.

40 కాలేజీల్లో టీచర్ల రెండవరోజు సమ్మె

విజయవాడ, జూన్ 21

ఆంధ్రప్రాంత అనుబంధ కాలేజీల టీచర్ల సమ్మె రెండవరోజు పరిస్థితి ప్రోత్సాహకరంగా వున్నదని టీచర్లసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. మాణిక్యాలరావు ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఇప్పటికందిన వార్తల ప్రకారం సమ్మె 40కాలేజీల్లో జరుగుతున్నది.

18మంది మంత్రుల "అవినీతి చర్య"

శ్రీ శర్మకు పాండే ఫిర్యాదు

పాట్నా, జూన్ 21

మంత్రివర్గంలోనే ఉండి తనను పార్టీ నాయకత్వం నుండి కూలదోయడానికి 18 మంది మంత్రివర్గ సహచరులు చేసిన "అవినీతి చర్య" గురించి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్ శర్మ దృష్టికి తెచ్చారు.

శ్రీ శర్మ ఇచ్చే [illegible] బట్టి ఆ మంత్రులపై భవిష్యత్తులో చర్య తీసుకోబడుతుందని శ్రీ పాండే ఇక్కడ పత్రికల వారికి చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన లేఖలో పేర్కొన్న మంత్రుల పేర్లను శ్రీ పాండే వెల్లడించలేదు.

రాజమల్లు ఢిల్లీ పయనం

హైదరాబాద్, జూన్ 21

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ కె. రాజమల్లు యీరోజు ఉదయం ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్ర పరిస్థితిపై ఆయన కేంద్ర నాయకులతో చర్చిస్తారు.

ప్రేలుడు ప్రమాదంలో నలుగురి మృతి

పూనా, జూన్ 02

ఇక్కడకు దగ్గరలోగల కిర్కీ యుద్ధ పరికరాల తయారీ ఫ్యాక్టరీలో ప్రేలుడు సంభవించి నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

ఈ ప్రమాదం సంభవించిన గదిలో ప్రేలుడుపదార్థాలు వున్నాయి. ప్రేలుడువల్ల పైకప్పు లేచిపోయి, గోడలు పగిలిపోయాయి.

ప్రమాద కారణాల విచారణకు కోర్టును ఏర్పాటుచేయటం జరిగిందని ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ తెలిపారు. ఈ ఘటన విద్రోహచర్యకాదని ఆయన అన్నారు.

చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రు. 2 వేల ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరుగుతుంది.

బ్రెజ్నెవ్, నిక్సన్‌లమధ్య స్థూలమైన ఏకాభిప్రాయం

పశ్చిమాసియా, యూరప్ భద్రతపై చర్చలు

వాషింగ్టన్, జూన్ 20

సోవియట్ కమ్యూనిస్టు నాయకులు బ్రెజ్నెవ్ అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌ల మధ్య రెండు దేశాల దీర్ఘకాలిక ఆర్థిక సంబంధాలు, వాణిజ్యాభివృద్ధి అణ్వాయుధ పరిమితికి సంబంధించి స్థూలంగా ఏకాభిప్రాయం కుదిరినట్లు నేడు మూడవ రోజు చర్చల ముగింపు సందర్భంగా తెలియవచ్చిందని పి. టి. ఐ విలేకరి చక్రపాణి రాస్తున్నారు.

పశ్చిమాసియా యూరప్ భద్రతవంటి క్లిష్టమైన సమస్యలపైకూడా వారు చర్చించారు. కీలకాయుధాల పరిమితి ఒప్పందం రెండవ దశలో జరిగే చర్చల మార్గదర్శక సూత్రాలపై విస్తృతమైన ఏకాభిప్రాయానికి వారువచ్చారని భావించబడుతోంది.

ఒకప్రక్క చర్చలుసాగుతుండగా అధ్యక్ష సలహాదారు హెన్రి కిసింగర్ ఇక్కడి చైనా ప్రతినిధిని నేడు కలుసుకున్నారు. శిఖరాగ్రసభ గురించి ఆయన చైనా ప్రతినిధి వివరించి ఉండవచ్చునని విలేకరుల అంచనా

ఎరువుల కర్మాగారంపై ఒప్పందం?

ఇలా ఉండగా సోవియట్ అమెరికాల సంయుక్త ఎరువుల కర్మాగారాన్ని సోవియట్‌లో నిర్మించేందుకు 18 కోట్ల డాలర్ల ఒప్పందంపై రెండుదేశాల ఎగుమతి దిగుమతి బ్యాంకులు దాదాపు సంతకాలు చేయనున్నాయని తెలియవచ్చింది. ఒప్పందంవల్ల వచ్చే రెండు దశాబ్దాలలో రెండు దేశాల మధ్య 800 కోట్ల డాలర్ల వాణిజ్యం పెరుగుతుంది. ఈ రెండు దేశాల మధ్య ఇంతపెద్ద వాణిజ్య ఒప్పందం జరగడం ఇదే ప్రథమం అవుతుంది. ఎరువుల కర్మాగారం నిర్మాణానికి 40 కోట్ల డాలర్ల ఖర్చవుతుంది. ఇందులో 45 శాతం రుణాన్ని అమెరికా ఎగుమతి-దిగుమతి బ్యాంకు ఇస్తుంది. మరో 45 శాతం ప్రైవేటు పెట్టుబడి నుండి రుణంగా ఇవ్వబడుతుంది. మిగతా 10 శాతం (4 కోట్ల) డాలర్లను సోవియట్ విదేశ వాణిజ్య బ్యాంకు సమకూరుస్తుంది

సైబీరియా సహజ వాయువు కోసం

సోవియట్ సైబీరియాలోని సహజ వాయువు వెలికి తీయడానికై తమ పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడానికి అనుకూలంటున్న వ్యాపారులు, బ్రెజ్నెవ్ పర్యటనవల్ల మరింత ఉత్సుకత ప్రకటిస్తున్నారు.

1971 లో నిక్సన్ మాస్కో వచ్చినప్పుడు ఈ విషయంపట్ల ఆసక్తి చూపించారు. కాని దానికి భద్రత ఉండదేమో నన్న కారణంతో అశ్రద్ధ చేశారు

ప్రస్తుతం చర్చలలో బ్రెజ్నెవ్ ఈ విషయాన్ని మళ్ళీ లేవనెత్తారు. అయితే అమెరికా పక్షం సమాధానమేమిటో తెలియలేదు.

అల్‌అహ్రామ్ కథనం

కైరో, జూన్ 20

పశ్చిమాసియాలో ఆయుధ పోటీని సోవియట్ యూనియన్ సస్పెండ్ చేసే అరబ్ దేశాలపై దాడికి ఇజ్రాయిల్, అమెరికా ఆయుధాలను ఉపయోగించబడనే అమెరికా హామీఇచ్చినటు వేదిక్కడ తెలియవచ్చింది,

సోవియట్, అమెరికాలమధ్య జరుగుతున్న శిఖరాగ్ర చర్చలలో అమెరికా ఈ హామీ ఇచ్చినట్లు కైరో పత్రిక అల్-అహ్రామ్ ప్రకటించింది.

అమెరికా ఆయుధ సరఫరాలను రక్షణ అవసరాలకు మాత్రమే వినియోగిస్తామని, వాటిని ఇరాక్, దక్షిణయెమెన్ వంటి [illegible] అరబ్ దేశాలకు వ్యతిరేకంగా వినియోగించబోమని ఇరాన్, కువాయిట్, సౌదీ అరేబియాలు చెప్పినట్లు అమెరికా తెలిపిందని ఆ పత్రిక ప్రకటించింది.

ఇది ఇలావుండగా పశ్చిమాసియా సమస్య రేపటి చర్చలలో ప్రస్తావనకు రావచ్చునని మధ్యప్రాచ్య అధికార వార్తా సంస్థ మీనా, అల్-అహ్రామ్ పత్రికలు ప్రకటించాయి.

పశ్చిమాసియా సమస్యపై గతమాసంలో భద్రతా మండలిలో ప్రారంభమైన చర్చను, సోవియట్-అమెరికాల శిఖరాగ్ర చర్చలు పూర్తయే వరకు వాయిదా వేయవలసిందిగా ఈజిప్టు చేసిన విజ్ఞప్తి మేరకు, భద్రతామండలి వాయిదా పడింది.

అరబ్ భూభాగాల నుంచి ఇజ్రాయిల్ వైదొలగాలని సోవియట్ పట్టుపడుతున్నట్లు అల్-అహ్రామ్ తెలిపింది.

22వ జన్మదినోత్సవసందర్భంగా

శ్రామిక జనకోటికివిప్లవాభినందనలు

అంతరిక్షంలో దీర్ఘకాలిక మనుగడ సాధ్యం

టెలివిజన్ పత్రికాగోష్ఠిలో స్కైలాబ్, యాత్రికుల ప్రకటన

హ్యూస్టన్, జూన్ 21

తాము ఇంతకాలం స్కైలాబ్‌లో ఆరోగ్యంగా ఉండగలిగినందువల్ల స్కైలాబ్ యాత్రికులు నేడు విస్మయం ప్రకటించారు.

అంతరిక్షంలో బహుశా మానవుడు ఆరోగ్యంగా వుండి సమర్థవంతంగా పనిచేయగలడని బుజువైందని వారు స్కైలాబ్ నుంచి నిన్న ఇచ్చిన టెలివిజన్ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

నేను భూమి నుండి బయలుదేరినప్పుడు ఎంత ఆరోగ్యంగా వున్నానో దాదాపు ఇప్పుడుకూడా అంత ఆరోగ్యంగావున్నట్లు అనుకుంటున్నాను" చార్లెస్ కాన్‌రాడ్ అన్నారు.

"ఇది వ్యక్తిగతంగానూ, వైద్యశాస్త్రరీత్యానూ చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది" అని డా॥ జోసెఫ్ కర్విన్ అన్నారు. ఈయన అంతరిక్షయాత్ర జరిపిన మొట్టమొదటి డాక్టరు.

పత్రికా విలేకరుల ప్రశ్నలకు వీరు ముగ్గురు సమాధానం చెప్పారు.

స్వేచ్ఛ పేరుతో సమానతను నొక్కివేస్తున్న శక్తులు

టోరంటో సభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విమర్శ

టోరంటో, జూన్ 20

స్వేచ్ఛ పేరుతో సమానత్వం లేకుండా చేసేందుకు, మార్పులు జరగకుండా చూచేందుకు కొన్నివర్గాలు చేస్తున్న ప్రయత్నాలను తట్టుకొని నిలబడగలిగితే, భారత్‌లో ప్రజాస్వామ్యం మనగలుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ అన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాల కెనడా సంస్థ, ఎంపైర్ క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

ప్రాథమిక హక్కులపై దాడిచేసే సమిష్టి [illegible] అనే బూచిని చూపి ఈ వర్గాలవారు అన్యాయమైన ప్రచారాన్ని చేస్తున్నారని ఆమె అన్నారు.

ప్రపంచంలో జరుగుతున్న మార్పులను, ప్రజల అభిప్రాయాలను, అనేక రకాల పోకడలు వున్నాయనే వాస్తవాలను గుర్తించలేకపోవటాన్ని ఇది సూచిస్తున్నదని ఆమె అన్నారు.

శ్రీమతి గాంధి యింకా ఇలా అన్నారు: వాక్ స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం వంటి అమూల్యమైన విశ్వాసాలను పెంపొందించుకునే స్వాతంత్ర్యం, అలాగే జీవించే హక్కు, స్వతంత్రంగా తిరిగే హక్కులకు ప్రభుత్వం చట్టబద్ధమైన రక్షణ ఇచ్చింది.

అయితే, ప్రాథమిక హక్కులపేరుతో, అతి కొద్దిమంది వ్యక్తులు అపరిమిత సంపదను కలిగివుండటానికి ప్రభుత్వం అంగీకరించదు.

దారిద్ర్యంఅనేది అంతర్జాతీయ సమస్య, వలసవాద దోపిడీవల్ల అనేక దేశాలు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాయి. దారిద్ర్యాన్ని నిర్మూలించటానికి, శాంతిని పరిరక్షించడం అంతర్జాతీయంగా సహకరించుకోవలసిన అవసరం ఎక్కువగావుంది.

భారత యువకులలో పెరుగుతున్న అశాంతి ఉక్రోషం, వ్యతిరేకాత్మక ధోరణిని శ్రీమతి గాంధి ప్రస్తావించారు. భారత దేశం ముందుకు పోయేందుకు పాత భావాలు, గతశతాబ్ది పరిస్థితులు, విముక్త శక్తి ఇవన్నీ ఏకం కావలసివుంది; భారతదేశం మనగలుగుతుందా? అని కొన్ని విదేశ శక్తులు, స్వదేశంలో కొందరు తరచుగా ప్రశ్నిస్తున్నారు. భారత ప్రజలలో రాజకీయ ఐక్యత అనేది సమస్యకాదు. స్వాతంత్ర్యంతో పాటు ఈ ఐక్యతను పరిరక్షించేందుకు నిరంతరం పాటుపడాలి.

అత్యధిక సంఖ్యాక ప్రజలలో నమ్మకం కలిగించడంలోనూ, శాంతియుతంగా పాలనచేయటంలోనూ భారత్‌లో రాజకీయ క్రమం విజయాన్ని సాధించింది.

భారత్ కొన్ని ఇబ్బందులను, అస్థిరతలను ఎదుర్కొంటున్నది. శాంతియుత మార్పులోనూ, పార్లమెంటరీ సంస్థలలోనూ నమ్మకం లేనివారు కూడా భారత్‌లో వున్నారు.

అయితే రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకుంటున్న ప్రజలు సత్వర మార్పుల కోసం ఆతురత చెందుతున్నారనే విషయం వాస్తవం, అది సమయంలో తమ శక్తి పట్ల కూడా వారికి నమ్మకమున్నది.

పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు సామాజిక అన్యాయంనుంచి విముక్తిని సహజంగానే కోరుకుంటారు. ఉత్పత్తి యంత్రాంగాన్ని విస్తృతం చేయటంద్వారానూ, అభివృద్ధి ఫలితాలను సక్రమంగా పంపిణీచేయటం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుంది.

మధ్యప్రదేశ్‌లో సేథీ, తివారీలరాజీ

భోపాల్, జూన్ 21

మధ్యప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ తర్వాత ఏర్పడినపరిస్థితిపట్ల ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ సంతృప్తి వ్యక్తపరిచారు.

తాను జూన్ 17 న రాసిన లేఖకు అటవీశాఖ మంత్రి శ్రీ చంద్రప్రకాష్ తివారీ పంపిన సమాధానం తనకు సంతృప్తి కలిగించిందని ముఖ్యమంత్రి అన్నారు

మంత్రివర్గ సమావేశం తర్వాత జరిగిన పత్రికాగోష్ఠిలో మంత్రి పై ప్రకటన కావించారు,

మంత్రివర్గ నిర్ణయంపైన ఆధారపడి శ్రీ తివారీ నిర్ణయించిన ధరలను కాదని, బిర్లాకుచెందిన ఓరియంట్ పేపర్ మిల్స్ కొనుగోలుచేసే వెదురు బొంగులకు ఎక్కువ రాయల్టీని ముట్టజెప్పటంవల్ల శ్రీ సేథీపైన శ్రీమతి ఇందిరాగాంధికి శ్రీ తివారి గత నెల ఫిర్యాదు చేయటంతో ముఖ్యమంత్రికి, తివారీకి మధ్య రగడ ప్రారంభమయింది.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ కిషోరీలాల్ శుక్లా వీరిరువురికి రాజీకుదిర్చారు.

కాంబోడియాలో అమెరికాచే లక్ష టన్నుల బాంబులు

వాషింగ్టన్, జూన్ 20

అమెరికా, కాంబోడియాలో ఏప్రిల్ మేనెలల మధ్య 1,04,000 టన్నుల బాంబులు వేసిందని అమెరికా రక్షణశాఖ నేడు విడుదల చేసిన లెక్కలవల్ల తెలిసింది.

గత రెండు మూడు నెలల్లో 53 వేల టన్నుల బాంబులు మాత్రమే వేయడం జరిగింది.

పోర్చుగల్‌ను బహిష్కరించండి

ఐరాసలో భారత్ పిలుపు

ఐరాస, జూన్ 20

పోర్చుగల్‌తో "దౌత్య సంబంధాలను బహిష్కరించాలి" అని ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధి శ్రీ దిలీప్ లాహిరి నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

అంతర్జాతీయంగా పోర్చుగల్ వలసదేశాలలో స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న ఉద్యమాలకే గుర్తింపునివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్రీ దిలీప్‌లాహిరి, వలసవాదంపై 24 దేశాల కమిటీ ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కొన్ని పాశ్చాత్యదేశాలు పోర్చుగల్‌కు పరోక్షంగా అంతర్గతంగా మిలటరీ సహాయాన్ని చేయటంపట్ల ఆయన తీవ్రంగా విమర్శించారు.

కృష్ణానది జలాల వివాదంపై సెప్టెంబరులో తీర్పు

హైదరాబాదు, జూన్ 20

కృష్ణానది జలాల వివాదంపై ట్రిబ్యునల్ తీర్పును వచ్చే సెప్టెంబర్‌లో ఇస్తుంది.

గత 10 సంవత్సరాలుగా మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ మధ్య ఈ నదీజలాల పంపిణీ విషయమై జరుగుతున్న వివాదంపై ట్రిబ్యునల్ తీర్పు ఇస్తుంది.

ఈ ట్రిబ్యునల్ తీర్పు ప్రభావం నాగార్జున సాగర్ ప్రాజెక్టు పైన నిర్ణాయకంగా వుంటుంది.

పూర్తి అసంతృప్తిని కల్గించిన ప్రభుత్వ నిర్ణయం

డి. ఎ. హెచ్చింపుపట్ల కేంద్రోద్యోగుల నిరసన

న్యూఢిల్లీ, జూన్ 21

ప్రభుత్వం ప్రకటించిన కరువుభత్యం అలవెన్సును కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, కార్మికుల కాన్ఫెడరేషన్ నేడిక్కడ త్రోసిపుచ్చింది.

కొద్ది హెచ్చింపుతో ప్రకటించిన కరువు భత్యం అలవెన్సు "చాలా అసంతృప్తితో" కూడుకొన్నదని కాన్ఫెడరేషన్ వ్యాఖ్యానించింది.

"ఈ పద్ధతిలో కరువుభత్యం హెచ్చింపు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల బాధను ఏమాత్రం తీర్చలేదని" కాన్ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కె. యస్. నాయగం ఒక ప్రకటనలో తెలిపారు,

పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని వాస్తవ పరిస్థితిని ఆలోచించి తిరిగి పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు

ప్రస్తుత హెచ్చింపు వాస్తవాలను [illegible] మోసపూరితమని ఆయన విమర్శించారు.

జీవితావసర వస్తువుల ధరలు అంతు చిక్కకుండాపోయిన ఈ పరిస్థితిలో 208 [illegible] ప్రకారంగా డి. ఎ. హెచ్చింపు చూడ న్యాయం కాదని ఇప్పటికే [illegible] శ్రీ నాయగమ్ తెలిపారు.

రాష్ట్ర ఉద్యోగులకు కేంద్ర కరువుభత్యం

కేరళ ప్రభుత్వం పరిశీలన

తిరువనంతపురం, జూన్ 21

కేంద్ర కరువుభత్యం రేట్లను రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా అన్వయించడానికి "తప్పనిసరిగా పరిశీలిస్తామని" కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నేడిక్కడ శాసనసభలో ప్రకటించారు,

శ్రీ తల్వాడే ఓమ్మెన్ కె యన్ అడిగిన ప్రశ్నకు జవాబుగా శ్రీ మీనన్ ఈ విషయం తెలియచేశారు

అయితే ఈ పరిశీలన కేంద్ర ప్రభుత్వ తుది నిర్ణయం వెల్లడి అయిన తర్వాతనే చేస్తామని తెలిపారు.

కేంద్రం ప్రకటించిన డి. ఎ. పట్టిక పత్రికలలో మాత్రమే చూశానని, వివరాల కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆయన అన్నారు.

పన్నుల మినహాయింపు ఒప్పందంపై సంతకాలు

వాషింగ్టన్, జూన్ 20

పన్నుల మినహాయింపుకు సంబంధించి అమెరికా, సోవియట్ యూనియన్‌లు నేడిక్కడ ఒక ఒప్పందంపై సంతకాలు చేసినట్లు టాస్ తెలియచేసింది.

వాణిజ్య, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సాంస్కృతిక రంగాలలో ఎక్కువ ప్రయోజనకరంగా వుండేవిధంగా సంబంధాలను పెంపుచేసేందుకు అనుకూల పరిస్థితి ఏర్పాటుచేసుకోవటం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం.

ఈ ఒప్పందంప్రకారం లైసెన్సుల అమ్మకం లేదా మార్పిడి సాంకేతిక సమాచారం, పేటెంటు హక్కులు, ఉభయదేశాలమధ్య వాణిజ్యానికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, ఎగుమతి చేసుకున్న వస్తువులను విక్రయం చేయటం, నౌకా, విమానాల ద్వారా జరిగే రవాణాలపై విధింపబడే పన్నులు మినహాయింపబడతాయి.

ఈ ఒప్పందంపై సోవియట్ విదేశ వాణిజ్య మంత్రి నికోలాయ్ పటోలిచేవ్, అమెరికా ఆర్థికమంత్రి షుల్జ్ సంతకాలు చేశారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 21

విజయవాడలో నేడు అత్యధిక ఉష్ణోగ్రత 107.0 ఫారన్‌హీట్ డిగ్రీలు.

బస్సురూట్ల జాతీయాన్ని అడ్డుకుంటున్న యజమానులు

ఆర్. టి. సి ఉద్యోగుల యూనియన్ కార్యదర్శివర్గం విమర్శ

హైదరాబాదు, జూన్ 20

లిటిగేషన్లు పెట్టడంద్వారా రాయలసీమ, నెల్లూరు జిల్లాలలో ప్రైవేటు బస్సు రూట్ల జాతీయాన్ని ఆలస్యం చేస్తున్నారని నేడిక్కడ యూనియన్ అధ్యక్షులు శ్రీ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షతన సమావేశమైన ఎ. పి. యస్. ఆర్. టి. సి. యూనియన్ కార్యదర్శి వర్గం అభిప్రాయం పడింది. ఈ లిటిగేషన్ ఫలితంగా జాతీయం చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా [illegible] ఇచ్చేసింది. వెంటనే లిటిగేషన్లు తొలగించి జాతీయం చేయటానికి ముందు తీసుకోవలసిన ప్రాథమిక [illegible] రాయలసీమ, నెల్లూరులోని బస్సురూట్లను జాతీయం చేయటానికి [illegible] విజ్ఞప్తి చేశాము" అని కార్యదర్శివర్గం ఒక తీర్మానంలో పేర్కొంది

వీటి పరిశ్రమల్లో మెయింటెనెన్సు కోర్టు [illegible] ప్రారంభించాలని, నిర్ణయాన్ని కార్యదర్శి వర్గం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తిక ఉద్యోగులతో సహా అందరికీ పనిచేసే చోటికి [illegible] సమావేశం కోరింది.

ఆర్. టి. సి. ఉద్యోగులు గుర్తింపు కార్డులు చూపించినప్పటికీ టిక్కెట్లు లేనందుకు గొడవ పెట్టిన సంఘటనను ఖండిస్తున్నామని సమావేశం పేర్కొంది

ట్రావెలింగ్ టికెట్ చెకింగ్ సిబ్బందికి టిక్కెట్లులేని ప్రయాణీకుల వద్దనుండి [illegible] టిక్కెట్లు [illegible] ప్రయాణాన్ని [illegible] అధికారాన్ని ఇచ్చే విధంగా నిబంధనలను మార్చవలసిందిగా మేనేజిమెంటుకు కార్యదర్శివర్గం విజ్ఞప్తి చేసింది.

పోలీస్ స్టేషన్ ప్రక్కనే దొంగతనాలు

నిడదవోలులో

నిడదవోలు, జూన్ 20

నిడదవోలులో ఈనెల 13 వ తేదీన శ్రీ కత్తుల వెంకటేశ్వరరావు ఇంటిలో దొంగలుపడి రెండు వెండికంచాలు, ఖరీదైన ఆరు చీరెలు, తులం బంగారం మరికొన్ని ఇతర వస్తువులు ఎత్తుకుపోయారు.

తిరిగి 18 వ తేదీన మెయిన్‌బజారులో, పోలీస్‌స్టేషన్‌కు అతి దగ్గరగా వున్న శ్రీనివాసా [illegible] ప్యాలెస్‌లో దొంగతనం జరిగి సుమారు రు. 10 వేల విలువగల బట్టలను, వస్తువులను తీసుకెళ్ళారు.

అగ్నిప్రమాదం

ఈనెల 15 వ తేదీ 11 గంటల ప్రాంతంలో నిడదవోలు 14 వ వార్డులో అగ్నిప్రమాదం సంభవించింది.

నిడదవోలుకు ఫైరింజను సౌకర్యం లేనందువల్ల ఏలూరు నుండి ఫైరింజను వచ్చేసరికి నష్టం పూర్తిగా జరిగిపోయింది.

ఈ ప్రమాదంలో 18 ఇళ్ళు కాలిపోయి 81 కుటుంబాల ప్రజలు నిరాశ్రయులైనారు.

విశాలాంధ్ర

1973 జూన్ 22 శుక్రవారం

పునరంకితం

నేడు విశాలాంధ్ర 22 వ జన్మదినోత్సవం. విశాలాంధ్ర పత్రిక ప్రచురణ ప్రారంభించి 21 సంవత్సరాలు గడిచిన ఈ సంతోష సమయంలో యావత్తు తెలుగు ప్రజానీకానికి విశాలాంధ్ర తన శుభాకాంక్షలను తెలియజేస్తూంది.

21 సంవత్సరాల క్రితం 1952 జూన్ 22 వ తేదీన తన తొలి సంపాదకీయంలో "విశాలాంధ్ర పత్రిక ఆంధ్ర మహాజనులందరిదీ. దానిని పోషించవలసిన బాధ్యత, సర్వాంగసుందరంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తెలుగు ప్రజలదే"నని విశాలాంధ్ర విన్నవించింది.

ఈ 21 సంవత్సరాలుగా ఎన్నో ఆర్థిక యిబ్బందులు, కష్టనష్టాలు, ఎదురైనా, వాటన్నిటిని తెలుగు ప్రజల అండదండలతో విశేషించి శ్రామికజనాళి తోడ్పాటుతో విశాలాంధ్ర అధిగమించింది. అందుకు నేడీ జన్మదినోత్సవ సమయంలో విశాలాంధ్ర తన కృతజ్ఞతను వెలిబుచ్చుతూంది.

21 సంవత్సరాలక్రితం విశాలాంధ్ర ఏ ఆశయంతో ప్రారంభించబడిందో, ఆ ఆశయ సాధనకు - తెలుగుజాతి సమైక్యతా పరిరక్షణకు - విశాలాంధ్ర అహరహం కృషి చేసిందనీ, ఆ కృషిలో అనేక అవాంతరాలు అగ్నిపరీక్షలు ఎదుర్కొనవలసి వచ్చినా అచంచల దీక్షతో నిలబడిందనీ ఈ జన్మదినోత్సవ సమయాన సగర్వంగా అదే సమయంలో వినమ్రతతో విశాలాంధ్ర విన్నవించుకుంటూంది.

తెలుగుజాతి సమైక్యంగా ఉన్నప్పుడే తెలుగుదేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమనీ, అప్పుడే కృష్ణా, గోదావరి నదీ జలాలను సద్వినియోగం చేసుకొని, తెలుగు మాగాణాన్నంతను సస్యశ్యామలం చేసుకోడానికి వీలుపడుతుందనీ, తెలుగుగడ్డ నలుమూలలా ఉన్న ప్రకృతి వనరులను, ఖనిజ సంపదను సమన్వయ పరచుకొని, రాష్ట్రాన్ని పారిశ్రామికవంతమొనరించుకోవడానికి సాధ్యమవుతుందని, విశాలాంధ్ర దృఢంగా విశ్వసించింది, అందుకు నిరంతర కృషి చేసింది

1952లో స్వరాష్ట్రం సాధించుకున్నప్పుడూ, 1956లో ఆంధ్ర- తెలంగాణాలు ఏకమై ఆంధ్రప్రదేశ్ సాధించుకున్నప్పుడూ విశాలాంధ్ర తెలుగు ప్రజలందరికీ చేసిన ఒక వినతిని, ఒక హెచ్చరికను ఈ సమయంలో జ్ఞప్తికి తేవడం విశాలాంధ్ర తన కర్తవ్యంగా భావించుతూంది.

ఇల్లలుకగానే పండుగ కానట్లే, విశాలాంధ్ర ఏర్పడగానే తెలుగు ప్రజల భావసమైక్యత సర్వతోముఖాభివృద్ధి సిద్ధించవని తెలుగు ప్రజలందరికీ తిండి బట్ట యిల్లు, విద్య, ఉద్యోగం తదితర కనీస జీవిత సౌకర్యాలు లభింపజేయగల ప్రజారాజ్యం సాధించుకోవాలనీ అప్పుడే తెలుగు ప్రజలందరిలో సంతృప్తి, సౌహార్దం పెంపొందుతాయని, తెలుగు సంస్కృతి నూరు పువ్వులు ఆరు కాయలుగా వికసించి మనందరం కలలుగన్న నవభారతదేశంలో అంతర్భాగంగా సమైక్య తెలుగుజాతి రూపొందుతుందనీ విశాలాంధ్ర విస్పష్టంగా చెప్పింది.

కాని దురదృష్టవశాత్తు గడచిన 25 సంవత్సరాలం స్వతంత్ర భారతదేశంలో, 16 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ లో అట్టి ప్రజారాజ్య నిర్మాణానికి అవసరమైన మౌలిక ఆర్థిక సామాజిక మార్పులు రాలేదు. అట్టి సంస్కరణలు తీసుకొని రావడంలో కాంగ్రెసు పాలకులు విఫలమైనందువల్లనే నేడు దేశంలోను-రాష్ట్రంలోను అసంతృప్తికర పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఒకవైపు సంపద కేంద్రీకరణ, మరొకవైపు దారిద్ర్యం తాండవించుతున్నాయి అధికధరలు, ఆహారకొరత నిరుద్యోగం పెచ్చుపెరిగాయి. తత్ఫలితమైన ప్రాంతీయతత్త్వాలు, విభేదాలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితులను స్వార్థపరశక్తులు, ప్రతీపవరాలు వినియోగించుకుంటున్నాయి.

మౌలికమైన ఆర్థిక, సామాజిక సంస్కరణల కోసం అందరూ సమైక్యంగా పోరాడడమే నేటి కర్తవ్యం అవుతుందే కాని, ఒక రాష్ట్రాన్ని రెండు మూడు రాష్ట్రాలుగా విభజించడం కాదు. శతాబ్దాల తరువాత సమైక్యమైన తెలుగుజాతిని మళ్ళీ చీల్చడం అంతకన్నా కాదని విశాలాంధ్ర విస్పష్టంగా తెలుగు ప్రజలందరికీ తిరిగి విజ్ఞప్తి చేస్తూంది.

స్వార్థపరమైన, సంకుచితమైన దృష్టితో గాక, దేశభక్తియుతమైన దృష్టితో ఆలోచించే ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని అంగీకరించక తప్పదని, అంగీకరించుతారని భావించుతూంది.

విశాలాంధ్రలో ప్రజారాజ్య లక్ష్యసాధనకోసం, తెలుగు ప్రజల ఉజ్వలభవిష్యత్తుకోసం ప్రాణాలర్పించిన వేలాది తెలుగు యోధుల ఆశయసాధనకు, ఆంధ్రజాతీయ పునరుజ్జీవనోద్యమ లక్ష్యాల పరిపూర్తికి తెలుగుజాతి సమైక్యంగా ఉండాలని విశాలాంధ్ర కోరుతూంది. అందుకు నిరంతరం పోరాడుతుందని ప్రతిన చేస్తూంది.

21 సంవత్సరాల క్రితం ప్రకటించిన తన ఆశయాలకు వినమ్రతతో విశాలాంధ్ర తన 22 వ జన్మదినోత్సవ సమయాన పునరంకితమౌతూంది.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నిరాహారదీక్షలు: అధిక ధరలకు నిరసన

ఏలూరు, జూన్ 20

కమ్యూనిస్టుపార్టీ, ఎ. ఐ. టి. యు సి.ల ఇచ్చిన పిలుపు మేరకు ఏలూరు పట్టణ కమ్యూనిస్టు సమితి, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యాన అధిక ధరలకు నిరసనగా నేడు వరుసగా మూడవ రోజున అనేకమంది కార్మికులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు

మూడు రోజుల్లోనూ మొత్తం 105 మంది కార్మికులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

జూట్, చేనేత, బీడీ సిగార్, ఆర్.టి.సి. వస్త్రాల మిల్లులు, పొగాకు కార్మికులు, వ్యవసాయ కార్మికులు, చిన్నవ్యాపారులు. విద్యార్థులు, యువకులు, మహిళలు మూడు రోజుల నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

నేటి సాయంత్రం అధికధరలకు నిరసనగా పట్టణ కార్మికులు ప్రధాన వీధుల గుండా పెద్ద ఊరేగింపు జరిపారు. అనంతరం లేబరక్లబ్ గ్రౌండ్సులో జరిగిన బహిరంగ సభకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. పర్వేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పశ్చిమగోదావరిజిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు, శ్రీ [illegible] వెంకటావధాని ప్రసంగిస్తూ అధిక ధరల వ్యతిరేక పోరాటం ఆవశ్యకతగూర్చి వివరించారు. ప్రభుత్వ ఆహారధాన్య విధానం ఘోరంగా విఫలమైపోయిందని విమర్శించారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, జూన్ 20

ఈ రోజు తాడేపల్లిగూడెంలో టౌన్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన అధిక ధరలకు నిరసనగా నేడు మూడవరోజు నిరాహారదీక్షలు జరిగాయి.

పట్టణమహిళా సమాఖ్య తరఫున శ్రీమతి మందలపర్తి శేషమ్మ నాయకత్వాన 10మంది మహిళలు, శ్రీ రామస్వామి నాయకత్వాన ఆరుగురు ఆర్. టి. సి. కార్మికులు నేటి నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

జూనెల 18 వ తేదీన శ్రీయుతులు కె. వి. సత్యనారాయణరావు, పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి డి. శ్రీరాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. శ్రీరామరాజు, కె. సూర్యచంద్రరావు, సి.హెచ్. సత్తిరాజు, పి. సుబ్బారావు (పై నలుగురు ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన వారు), కె. చంద్రరావు (రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు) పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగులు శ్రీయుతులు యస్. రామారావు (బ్యాంకు ఎంప్లాయీస్ సమన్వయ సమితి కార్యదర్శి), ఎం. ఎ. రామచంద్రరావు, పి. వెంకటరత్నం, ఎ. బోరామయ్య, డి. శ్యామ్‌సుందర్, ఆర్. కనకయ్య, ఎ. హెచ్. వెంకటేశ్వర శర్మ, టి. వి. వి. జి. సత్యనారాయణ పాల్గొన్నారు.

రేపల్లెలో

రేపల్లె, జూన్ 20

రేపల్లెలో తాలూకా ఆఫీసు ముందు గత మూడు రోజులుగా నిరాహారదీక్ష జరిపిన పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అబ్దుల్ జఫార్, జిల్లా యువజన నాయకులు శ్రీ యం. వి. సుబ్బారావు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ షద్దాల వెంకటేశ్వర్లు తాలూకా చేనేత కార్మిక నాయకులు శ్రీ నారాయణ, శ్రీ రాధాకృష్ణమూర్తి నేడు బుధవారం నిరాహారదీక్ష విరమించారు.

తెనాలిలో ప్రదర్శన

తెనాలి, జూన్ 20

నిన్న తెనాలిలో కమ్యూనిస్టుపార్టీ, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యాన అధిక ధరలకు నిరసనగా పెద్ద ప్రదర్శన జరిగింది.

ప్రదర్శకులు ఆర్.డి.ఓను కలుసుకుని మెమొరాండం సమర్పించారు

కేరళకు బియ్యం సరఫరా సమస్య కేంద్రానికి నివేదన

హైదరాబాద్, జూన్ 20

రోజుకు మూడులక్షల యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేయగలమని, అయితే అందుకు ప్రతిగా 30 వేలటన్నుల బియ్యాన్ని సరఫరా చేయాలనే కేరళప్రభుత్వ సూచనను ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం కేంద్రానికి తెలియచేసినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియుచున్నది.

విద్యుత్ - బియ్యం పరస్పర మార్పిడి అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో నిన్న ఇక్కడ కేరళ విద్యుత్, ఆహారశాఖ మంత్రులు శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్, [illegible] చర్చించారు.

కేంద్రం సరఫరా చేస్తున్న ధాన్యంగాక అదనంగా 30 వేల టన్నుల బియ్యం మేరకు కావలసి వుంటుంది.

కేరళ కోరిన బియ్యాన్ని సరఫరా చేసే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వున్నప్పటికీ రెండు రాష్ట్రాలు స్వతంత్రంగా పరస్పర వస్తు మార్పిడి పద్ధతిపై అంగీకారానికి రావటం మంచిదికాదని భావిస్తున్నట్లు అధికార వర్గాలు తెలియచేశాయి. [illegible] అవసరాలను సెంట్రల్ పూల్ నుండి తీర్చవలసిన బాధ్యత కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖదని యీ వర్గాలు చెప్పాయి.

ఇంటిల్లిపాదీ నిరాహారదీక్ష

విజయవాడ, జూన్ 20

అధిక ధరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఇక్కడ సాగుతున్న నిరాహార దీక్షలో నేడు ఒక కుటుంబం మొత్తం ఇంటికి తాళం వేసి వచ్చి పాల్గొంది.

ఇంటిల్లిపాదీ వచ్చి నిరాహార దీక్షలో పాల్గొనడం ఇక్కడి ప్రజల దృష్టిని ఎంతగానో ఆకర్షించింది

శ్రీ లంకా గోవిందరాజులు, ఆయన భార్య శకుంతల, వారి పిల్లలు నాగేశ్వరరావు (14 సం॥) రవికుమార్ (12 సం॥) అజయ్ కుమార్ (10 సం॥) వీరుకాక వారి అల్లుడు సత్యమూర్తి [illegible] కిషోర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు

పలు ప్రాంతాల్లో బ్యాంకుఉద్యోగుల ప్రదర్శనలు

తాడేపల్లిగూడెం, జూన్ 20

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు తాడేపల్లిగూడెం బ్యాంకి ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన ఈరోజు ఉదయం పట్టణంలోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సమ్మె చేశారు.

ఉదయం 10 గంటలనుంచి 11½ గంటల వరకు బ్యాంకు ఉద్యోగులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు ప్రదర్శన జరిపారు.

బరోడా బ్యాంక్, స్టేట్‌బ్యాంక్ మేనేజ్‌మెంట్ల పగసాధింపు చర్యలకు, అక్రమ బదిలీలకు, సస్పెన్షనులకు నిరసనగా పై బ్యాంకుల ఉద్యోగులుచేస్తున్న ఆందోళనకు సంఘీభావంగా నేడు అన్ని బ్యాంకుల ఉద్యోగులు సమ్మె చేశారు.

తెనాలిలో

తెనాలి, జూన్ 20

ఈరోజు తెనాలిలోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు ఉదయం 10 గంటలనుంచి 2 గంటలవరకు సమ్మె చేశారు.

స్టేట్ బ్యాంకుముందు ప్రదర్శన జరిపారు.

విజయనగరంలో

విజయనగరం, జూన్ 20

స్టేట్ బ్యాంకు ఉద్యోగులు మినహా విజయనగరంలోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు నేడు ఉదయం 10 గంటల నుండి 12 గంటలవరకు సమ్మె చేశారు

బరోడా బ్యాంకు మేనేజ్‌మెంట్ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక ధోరణులకు వ్యతిరేకంగా సమ్మె చేశారు.

విజయవాడలో

విజయవాడ, జూన్ 2

బరోడా బ్యాంకు మేనేజిమెంట్ వైఖరికి నిరసనగా ఆ బ్యాంకి ఉద్యోగులు సాగిస్తున్న ఆందోళనను బలపరుస్తూ నేడు విజయవాడలోని బ్యాంకు ఉద్యోగులు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు సమ్మె చేశారు.

సమ్మె సమయంలో స్టేట్‌బ్యాంకు ఎదుట బ్యాంకుఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

నిరశనం

విజయనగరం, జూన్ 20

ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు నేడు విజయనగరం బ్యాంకుఉద్యోగులు అధిక ధరలకు నిరసనగా నిరాహారదీక్ష చేశారు.

శ్రీయుతులు కె కృష్ణమూర్తి, బి. వి. దామోదర్, కె ఎస్ ఎ. నాయుడు, టి.ఎస్. రామారావు. వి. జె పంతులు, సి.హెచ్. నరసింగరావు. నేటి నిరాహార దీక్షలో పాల్గొన్నారు

బందరులో

మచిలీపట్నం, జూన్ 20

మచిలీపట్నంలో బ్యాంక్ ఉద్యోగులు ఈరోజు రెండు గంటల పాటు సమ్మె చేసి నిరసన ప్రదర్శన జరిపారు.

సమ్మెలో కె. సి. వి. బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ పిలుపుమేరకు [illegible] వ తేదీనుండి పట్టణంలో బ్యాంకుఉద్యోగులు నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారు. నిన్న స్టేట్‌బ్యాంకు ముందు ఉద్యోగులు నిరసనప్రదర్శన జరిపారు

వరంగల్‌లో శివన్ పర్యటన

వరంగల్, జూన్ 20,

[illegible] 1971 [illegible] 100 లక్షలు [illegible] ఖమ్మం, మెదక్, నల్లగొండ జిల్లాల్లో [illegible] పర్యటన జరిగింది.

విజయవాడ పట్టణ అభివృద్ధికై సంస్థ ఏర్పాటు

మంత్రి కె ఎల్.రావు సూచన

విజయవాడ, జూన్ 21

విజయవాడ పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ఒక అభివృద్ధిసంస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేసినట్లు కేంద్ర ఇరిగేషన్ శాఖమంత్రి శ్రీ కె. ఎల్. రావు నేడు పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ తెలియ చేశారు

ఈ అంశాన్ని అధ్యయనం చేసి సూచనలిచ్చేందుకు కేంద్రంలో టౌన్ ప్లానింగ్ అధికారుల బృందాన్ని పంపమని కోరినట్లు ఆయన తెలిపారు.

ప్రపంచంలో ఎక్కడా లభించనంత చౌకగా, పరిశుభ్రమైన మంచినీటిని విజయవాడ పట్టణ ప్రజలకు సరఫరా చేసేందుకు అవకాశాలు, వనరులున్నప్పటికీ పట్టణంలో నీటి కొరత వుండటం విచారకరమైన విషయం అన్నారు.

ప్రస్తుతం 4 లక్షల జనాభాకు 8 మిలియన్ల గ్యాలన్ల నీరు సరఫరా అవుతూందని మరొక 16 మిలియన్ల గ్యాలన్ల నీటి సరఫరాకు పథకం సిద్ధం చేసినట్లు, ఈ పథకం మొదటి దశకు రు 1 కోటి వ్యయం అవుతుందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు ఆయన తెలిపారు.

ఈ పథకాన్ని కేంద్రం ఆమోదించినా సంస్థ యిచ్చే ఋణంతోపాటు, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపాలిటీ భరించాల్సి వుంటుందని ఆయన అన్నారు. ప్రస్తుతం వున్న 2 మిలియన్ గాలన్ల స్టోరేజికి తోడు మరొక 8.4 మిలియన్ల గాలన్ల స్టోరేజి కూడా నిర్మించాల్సి వుందని ఆయన తెలిపారు.

కృష్ణా నదిపై అనేక లిఫ్టు ఇరిగేషన్ పథకాలు పెట్టడం జరిగిందని, ఇందువల్ల 8.10 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని తెలిపారు.

విద్యుచ్ఛక్తి

గతమాసంలో హిమాలయాలపై మంచు ఎన్నడూలేనంత విపరీతంగా కరగడంచేత, ఆ ప్రాంతంలోని నదుల్లో విపరీతంగా నీరు ప్రవహించిందని, అందువలన విద్యుత్ కొరత కొంతమేరకు తీరడంచేత పంజాబ్, హరియానా రాష్ట్రాల్లో విద్యుత్ వాడకంపై కోత రద్దు చేయబడిందని తెలిపారు.

ఇంతవరకు కనీవిని ఎరుగనిరీతిలో ఈ సంవత్సరం హిమాలయాల్లో మంచు కరగడానికి కారణాలను అధ్యయనం చేయుటానికి ఒక కేంద్ర నిపుణుల బృందాన్ని హిమాలయాలకు పంపడం జరిగిందని తెలిపారు.

విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి దేశంలో మొత్తం 20 ఏజన్సీలు క్రింద పని సాగుతున్నదని, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి పనులన్నిటినీ సమన్వయపరచే సమగ్రమైన కేంద్ర సంస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ చాలా వెనుకబడి వుందని, ఈ కొరతను తీర్చుటకు రాష్ట్ర ప్రభుత్వంతో తాము చర్చలు జరిపినట్లు తెలిపారు.

'పాక్ దరఖాస్తుపై విచారణ హక్కు హేగ్ కోర్టుకు లేదు'

పాక్ వార పత్రిక వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 19

యుద్ధ నేరాలకు గాను 195మంది పాక్ యుద్ధ ఖైదీలపై బంగ్లాదేశ్ విచారణ జరపటానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ పెట్టుకున్న దరఖాస్తుపై విచారణ జరిపే హక్కు ప్రపంచ న్యాయస్థానానికి లేదని కరాచీ నుండి వెలువడే ఆంగ్ల వారపత్రిక "పాకిస్తాన్ ఎకనమిస్టు" తెలియజేసింది

అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు పెట్టడం ద్వారా పాకిస్తాన్ సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించిందని తెలియజేసింది. అంతేగాక యాహ్యాఖాన్‌తో సహా నేరం చేసిన అనేక మంది సైనికులను, సైనిక అధికార్లను రక్షించడానికి ప్రయత్నిస్తున్నదని వివరించింది.

పాక్ దరఖాస్తుపై విచారణ జరిపే హక్కు అంతర్జాతీయ న్యాయస్థానానికి లేదని, భారతదేశం తన ప్రతినిధిని హేగ్‌కు పంపలేదు.

195 మంది యుద్ధ ఖైదీల పైవిచారణ జరపకుండా బంగ్లాదేశ్ ను నిరోధించేవిధంగా ఎటువంటి [illegible] లేదని తెలిపారు

అంతర్జాతీయ న్యాయసూత్రం ఉల్లంఘనమైన సంఘటనను అవగాహన చేసుకోవటంలో, [illegible] సహాయం చేసే సంస్థ మాత్రమేనని తెలియజేసింది.

దేశాలమధ్య సమస్యలను పరిష్కరించి వాటిపై తీర్పుచెప్పే అధికారం ఆ సంస్థకు వుంది. అయితే సమస్యకు సంబంధించిన రెండుపార్టీలు, ఆ సమస్యను ఆ సంస్థకు నివేదించాలని అంగీకరించవలసి వుంటుందని తెలియజేసింది.

ప్రపంచ జనాభాలో ప్రతి ఏడవ వ్యక్తి భారతీయుడే

బెంగుళూరు, జూన్ 20

1971 జనాభా లెక్కల మేరకు, ప్రపంచ జనాభాలో ప్రతి ఏడవ వ్యక్తి భారతీయుడే 1971 నాటికి భారత జనాభా 54 కోట్ల 79 లక్షలు.

భారతదేశ జనాభాలో 80 శాతం జనాభా 5 లక్షల 66 వేల గ్రామాల్లో నివసిస్తున్నారు మిగతా 20 శాతం ప్రజలు 3000 పట్టణాల్లో నగరాల్లో నివసిస్తున్నారు.

1971 జనాభాలెక్కలప్రకారం భారత దేశంలోని పెద్దపట్టణాల జనాభా యీ క్రింది విధంగా వుంది:

కలకత్తా	70	లక్షల	31	వేలు
గ్రేటర్‌బొంబే	59	,,	71	,,
ఢిల్లీ	36	,,	47	,,
మద్రాసు	31	,,	70	,,
హైదరాబాద్	17	,,	96	,,
అహమ్మదాబాద్	17	,,	72	,,
బెంగుళూరు	16	,,	54	,,
కాన్పూరు	12	,,	75	,,
పూనా	11	,,	35	,,

ప్రపంచంలోని అత్యధిక జనాభా గల నగరాల్లో కలకత్తా 7 వ స్థానం, బొంబాయి 12 వ స్థానం ఆక్రమిస్తున్నాయి

ప్రపంచంలోని అన్ని పట్టణాల్లో కంటే న్యూయార్క్‌లో ఎక్కువ జనాభా వుంది. దాని జనాభా కోటి 15 లక్షలు

భారతదేశంలో మహిళా జనాభాకంటె పురుష జనాభాకోటి 31 లక్షలు ఎక్కువ

నాగర్ నిర్మాణం పూర్తికి మరో రు. 60 కోట్లు

అధికార ప్రతినిధి వెల్లడి

హైదరాబాద్, జూన్ 20

బహుళార్థసాధక నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఐదవప్రణాళికకాలంలో పూర్తి చేసేందుకు మరో రు. 60 కోట్లు కావలసి వుంటుందని అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియచేశారు

ప్రాజెక్టు నిర్మాణానికై ప్రతిసంవత్సరం రు. 12 కోట్లను కేటాయించినట్లయితే ఐదవ ప్రణాళిక ముగింపునాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాగలదని ప్రతినిధి అన్నారు.

మొదట ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రు. 118.43 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అయితే నిధులు లేనందువల్ల అంచనాలమేరకు ప్రాజెక్టు పూర్తి కాలేదు. 1962 అంచనాను సవరించటం జరిగింది. ప్రాజెక్టు సామాగ్రి ధరలు పెరిగినందువల్ల ప్రాజెక్టు వ్యయం రు. 253.42 కోట్లకు పెరిగింది,

అయితే 1973 మే నాటికి నాలుగవ ప్రణాళికలో కేటాయించిన రు. [illegible] కోట్లతోపాటు మొత్తం రు, 186.43 కోట్లను ఖర్చుచేయటం జరిగింది

ప్రాజెక్టు క్రిందవున్న మొత్తం 20.34 లక్షల ఎకరాలలో 10.07 ఎకరాల భూమిని మాగాణి, మెట్టభూములుగా అభివృద్ధి చేయటం జరిగింది. 1973-74 అంతానికి 10.32 లక్షల భూమిని అభివృద్ధి చేయటం జరుగుతుంది

[illegible] ప్రణాళికలో కేటాయించే నిధిపై ప్రాజెక్టు క్రింద భూముల అభివృద్ధి ఆధారపడి వుంటుందని అధికార ప్రతినిధి వివరించారు.

ప్రస్తుతం నాగర్ నీరు రైట్ కెనాల్ ద్వారా 57 మైళ్ళవరకు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 72 మైళ్ళ వరకు అందుతున్నాయి. రైట్ కెనాల్ కింద మూడింట ఒకవంతు భూమి మాగాణిగా మార్చారు. రెండువంతుల భూమి ఇరిగేటెడ్ మెట్ట భూములుగా చేశారు రైట్ కెనాల్ ద్వారా గుంటూరు, ఒంగోలు జిల్లాలలోని భూములకు నీరు అందుతున్నాయి.

అదే విధంగా లెఫ్ట్ కెనాల్ క్రింద నల్గొండ ఖమ్మం, కృష్ణా, జిల్లాలకు నీరు సరఫరా అవుతుందని ప్రతినిధి చెప్పారు. లెఫ్ట్ కెనాల్ క్రింద మొత్తం 8.8 లక్షల ఎకరాలను, రైట్ కెనాల్ క్రింద 11.7 లక్షల ఎకరాలను మాగాణి భూములుగా చేశారు.

తూర్పు, పశ్చిమ జర్మనీల ఒప్పందం ధృవీకరణ

బాన్, జూన్ 20

రెండు దేశాల మధ్య సంబంధాలు ఏర్పాటుకు జరిగిన ఒప్పందాన్ని తూర్పు, పశ్చిమ జర్మనీలు నేడు ధృవీకరించుకున్నాయి

తూర్పుబెర్లిన్‌లో జరిగిన ఉత్సవంలో ధృవీకరణ పత్రాలను రెండుదేశాలు పరస్పరం మార్పిడి చేసుకున్నాయి

5వ ప్రణాళిక స్వరూపంలో మార్పు జరగదు

శ్రీ డి. పి. ధార్ ప్రకటన

శ్రీనగర్, జూన్ 21

దేశంలో టోకువ్యాపార ధరల సూచి పెరిగినప్పటికి ఐదవప్రణాళిక స్వరూపాన్ని మార్చే అవకాశం లేదని కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి పి. ధార్ నేడిక్కడ చెప్పారు.

1972-73 ధరల ఆధారంగా రూపొందించిన ఐదవ ప్రణాళిక పెట్టుబడులు కొంత పెరిగినట్లు కనిపించినప్పటికీ వాస్తవానికి ప్రణాళిక స్వరూపం ముందుగా భావించిన దానికన్నా కొంత తక్కువగా వుండవచ్చునని శ్రీ ధార్ అన్నారు.

ప్రణాళిక మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో శ్రీ ధార్ ప్రసంగించారు.

ప్రణాళికకు పూర్తిగా వ్యతిరేకమైన ప్రణాళికావాదం భావిస్తున్నట్లు కొంత మంది సభ్యులు చేసిన విమర్శలను మంత్రి తిరస్కరించారు.

ప్రణాళిక పెట్టుబడుల హెచ్చింపు అవాస్తవమయిన డెమికాదని, ఎందుకంటే అధిక ధరలతో పోలిస్తే ఆదాయం పన్ను, ఎక్సైజ్ సుంకాలు సమానంగా వుంటాయని శ్రీ ధార్ చెప్పారు.

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక యిబ్బందులను తప్పకుండా అధిగమించగలమని శ్రీ ధార్ అన్నారు.

ఆహార సమస్యను ప్రస్తుతం ఎదుర్కొంటున్న పెద్ద సమస్యగా పేర్కొంటూ సరైన పంపిణీ వ్యవస్థయే యిందుకు సరైన పరిష్కారమని భావిస్తున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా గోధుమల టోకు వ్యాపారం స్వాధీనం చేసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ లక్షలాది మంది ప్రజలను దొంగ నిల్వదారుల, బ్లాక్ మార్కెట్‌దార్ల దయాదాక్షిణ్యాలకు ప్రభుత్వం వదలి పెటలేదని అన్నారు.

'విద్యా సంవత్సరం కాపాడాలి'

గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్

గుంటూరు, జూన్ 20

సమ్మె ప్రారంభించిన అనుబంధ కళాశాల టీచర్ల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించి విద్యాసంవత్సరాన్ని కాపాడాలని రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ [illegible]కు విజ్ఞప్తిచేస్తూ గుంటూరుజిల్లా ఫెడరేషన్ నేటి సాయంత్రం ఒక ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో టీచర్ల సమ్మెను బలపరచారు.

గుంటూరు పట్టణంలోని జె. కె. సి. హిందూ కళాశాలలకు చెందిన టీచర్లంతా నేడు సమ్మెలో పాల్గొన్నారు.

యార్లగడ్డ రాజగోపాలరావు ఖండన

విజయవాడ, జూన్ 20

ఆంధ్ర ప్రాంతంలో 140 అనుబంధ కళాశాలలు వున్నాయని, అందులో 3 కళాశాలల్లో మాత్రమే వేతనాలు సక్రమంగా అందడం లేదని విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ చేసిన ప్రకటనను ఆంధ్రప్రాంత అనుబంధకళాశాల అధ్యాపక సంఘం కార్యదర్శి శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు నేడొక ప్రకటనలో ఖండించారు.

శ్రీ రాజగోపాల్ అలా ప్రకటించడం చాలా ఆశ్చర్యంగా వున్నదని, అన్ని కాలేజీలోనూ జీతాల బాకీలు బకాయిలున్నాయని శ్రీ రాజగోపాలరావు తమ ప్రకటనలో తెలిపారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా తెలిపారు:

అన్ని కాలేజీల్లోనూ మినహాయింపు లేకుండా వేతనాల బాకీలు బకాయిలున్నాయి. ఏ ఒక్క కాలేజీలో అయినా జీతాల బాకీలు బకాయిలేదని శ్రీ రాజగోపాల్‌ను నిరూపించుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం చాలా రోజుల క్రితం కళాశాల అధ్యాపకులకు వర్తింపచేసిన రు. 7 నుంచి 10 ల కరువుభత్యం పెంపుదల గురించి ఇప్పుడు ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేయటం ప్రారంభించింది. ఇది ప్రజలను మభ్యపెట్టేందుకుచేస్తున్న విఫల ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

టొరాంటో, జూన్ 20

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఒటావానుంచి కెనడా సైనిక విమానంలో టొరాంటో చేరుకున్నారు.

విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ "ఆర్థిక, రాజకీయ, సామాజిక [illegible]"ను వివరించారు.

భారత ప్రభుత్వం యిప్పుడు ఐదవ ప్రణాళిక రూపొందించుకుంటున్నదని తెలిపారు.

శ్రీలంకపై భారత్ విజయం

బాస్కెట్‌బాల్ టెస్ట్ పోటీలో

గుంటూరు, జూన్ 20

నేడిక్కడ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో భారత్. శ్రీలంక టీముల మధ్య జూనియర్ బాస్కెట్‌బాల్ మూడవ టెస్టు పోటీ జరిగింది. పోటీలో భారత్ టీము విజయం సాధించింది

భారత్ టీము 91 బాస్కెట్స్, శ్రీలంక టీము 72 బాస్కెట్స్ సాధించాయి.

ఇంతకుముందు మద్రాసులోనూ, మైసూరు రాష్ట్రంలోని [illegible]లోనూ జరిగిన ఒకటవ, రెండవ టెస్ట్ పోటీలలో కూడా భారత్ గెలిచింది.

నేటి క్రీడోత్సవాల సందర్భంగా గుంటూరుజిల్లా కమర్షియల్‌టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ శ్రీ యస్. కృష్ణమూర్తి [illegible] పరిచయంచేశారు

జిల్లాకలెక్టర్, జిల్లాస్పోర్ట్సుకౌన్సిల్ అధ్యక్షులు అయిన శ్రీ జనార్దనరెడ్డి క్రీడోత్సవాలకు అధ్యక్షత వహించారు.

శ్రీమతి [illegible] రెండు టీముల్లోని క్రీడాకారులకు [illegible] మెమెంటోలు బహూకరించారు,

ఆటలో ప్రత్యేక నైపుణ్యం ప్రదర్శించిన శ్రీ అబ్దుల్ మజీద్ (భారత్) శ్రీ జయసూర్య (శ్రీలంక)లకు ప్రత్యేక బహుమతులు అందచేశారు.

"దేశాల మధ్య అసమానతలు"

ప్రధాని ప్రసంగం

ఒటావా, జూన్ 20

ప్రపంచంలోని దేశాల మధ్య విపరీతమైన అసమానతలు వున్నాయని, లక్షలాది ఆఫ్రికా, ఆసియా, ప్రజల భవితవ్యానికి ప్రమాదం ఏర్పడుతున్నదని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ హెచ్చరించారు.

కెనడా ప్రధాని ట్రూడో తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆమె అలా హెచ్చరించారు.

జనాభా పెరుగుదల, వాతావరణ కాలుష్యం వగైరాలు అనేక క్లిష్ట సమస్యలను సృష్టిస్తున్నాయని చెప్పారు.

విజ్ఞాన శాస్త్రాలు విస్తరించటంవల్ల మానవజాతి జ్ఞానం పెరుగుతున్నదే కాని వివేకం పెరగడంలేదని, అంతర్జాతీయ సంస్థల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నదే కాని అవగాహన చేసుకునే శక్తి, సానుభూతి చూపే శక్తి, ఆ మేరకు పెరగడంలేదని ఆమె విచారం వెల్లడించారు

భవిష్యత్ నిర్మాణం కోసం సన్నాహక కార్యక్రమాలను నిర్వర్తించే బాధ్యతను రాజకీయరంగం స్వీకరించాలి పెరిగిపోతున్న విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలకు అనుగుణంగా జాతీయప్రయోజనం [illegible] భావనలకు కూడా కొత్త అర్థాలు ఇచ్చుకోవాలి, జాతీయ ప్రయోజనాల కోసం మొత్తం మానవజాతి విలువలను విస్మరించరాదు అని శ్రీమతి గాంధీ అన్నారు.

మాస్కోలో జరిగే అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో భారత్

మాస్కో, జూన్ 20

మాస్కోలో జూలై 10 న జరుగనున్న 8 వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో పాల్గొనే 80 దేశాల్లో భారతదేశం కూడా ఉందని నేడు టాస్ ప్రకటించింది

ఉత్సవాల్లో పాల్గొనే ప్రతి దేశమూ ఒక పూర్తి నిడివి చిత్రాన్ని ఒక నిడివి తక్కువ చిత్రాన్ని ప్రదర్శిస్తాయి.

రు. 10 వాయిదా పద్ధతిని పొందండి!



ప్రఖ్యాతిగాంచిన 'టోపి' ట్రాన్సిస్టర్ జపాన్ మోడల్ మాస్కో, ఒక [illegible] స్పీకరుద్వారా 4 బాండ్ ఆల్‌వరల్డ్, కొలిన్ కాబినెట్, కవర్ ట్రాన్సిస్టర్ పొందండి 5 సంవత్సరాల గ్యారంటీ, [illegible]

K. ELECTRONICS
10/84, OLD Rajinder Nagar
New Delhi-60

Daim/73

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులకు
బి-టెక్స్



అకౌంటింగ్ సెక్షన్

అరుణా ఆసఫాలీ శుభాకాంక్షలు

జూన్ 22వ తేదీన 'విశాలాంధ్ర' తన 22వ వార్షికోత్సవం జరుపుకుంటుందని తెలుసుకొనుటకు చాలా సంతోషంగావుంది. స్వాతంత్ర్యానంతరం 22 సంవత్సరాలలో ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే నిజమైన శక్తిగా విశాలాంధ్ర తనకు అర్హమైన ఖ్యాతిని సంపాదించుకొన్నది. నేను విశాలాంధ్రను ఎంతో సంతోషంతో చూశాను అది సామాన్య ప్రజల ఆశలను ఆశయాలను ఎలిగెత్తిచాటే దానిగాను, పీడిత ప్రజల సంరక్షకురాలిగా, దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా నిర్విరామంగా పోరాడే దానిగా అదివుంది. 1953లో భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు మార్గమేర్పరిచి విశాలాంధ్ర ఏర్పడటానికి అది నిర్వహించిన శక్తివంతమైన ప్రచారం దోహదం చేసింది. 1969 ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంగా, ఇటీవల ప్రత్యేక ఆందోళన సందర్భంగా తెలుగు ప్రజల ఐక్యతను కాపాడుటలోను విచ్ఛిన్నక అభివృద్ధి నిరోధక శక్తులను ఓటమి పాల్జేయుటలోను దాని పేరుకు, లక్ష్యానికి తగ్గట్టుగా అది సుదృఢంగా వ్యవహరించింది.

ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నానికి దారితీసే ధోరణులకు స్వస్తి చెప్పేందుకు రాష్ట్రంలోని ప్రగతిశీల శక్తులను సమీకరించడంలో విజయవంతమైన కృషి జరిపి తెలుగు మాట్లాడే ప్రజలకేగాక మొత్తం దేశానికి విశిష్టసేవ చేసింది. ప్రజావాణిగా అది కొనసాగుతుందని, ప్రజా ఉద్యమాలకు ముందుండగలదనే విశ్వాసం నాకు ఉంది.

విశాలాంధ్రకోసం కష్టించి పని చేసినవారికి నా మనఃపూర్వక అభివందనలు తెలియజేయండి. రానున్న కాలంలో మరెన్నో వార్షికోత్సవాలను జరుపుకొనగలదని ఆశిస్తూ

మీ

అరుణా ఆసఫాలీ

• • •

విశాలాంధ్ర 22వ వార్షికోత్సవానికి హాజరుకావాలని అనుకున్నాను. కాని దురదృష్టవశాత్తు నేను విరోచనాలతో బాధపడుతున్నందువల్ల ఉత్సవానికి రాజాలనేమోనని భయంగా వుంది. ఏ మాత్రం వీలుగావున్నా వస్తాను.

విశాలాంధ్ర 22వ జన్మదినోత్సవం విజయవంతంగాజరుగవలెనని, భారత దేశాభ్యుదయంతోపాటు అంతర్జాతీయ శాంతి అభ్యుదయములకు ఆ పత్రిక దోహదం చేయగలదని విశ్వసిస్తున్నాను.

మచిలీపట్నం

కొడాలి ఆంజనేయులు

ప్రజాభిప్రాయాన్ని ఉన్నదున్నట్లుగా ప్రతిబింబించటంతో, సమస్యల వాస్తవస్వరూపాన్ని ప్రదర్శించటంతో పత్రికల బాధ్యత తీరిపోదు. వాటికి స్పష్టమయిన రూపాన్ని యిచ్చి, సరియైన పరిష్కార మార్గాలు సూచించవలసిన ఉత్తరవాదిత్వంసైతం పత్రికలదే. అవ్యక్తంగానో అసంయుక్తంగానో వున్న ప్రజాభిప్రాయాన్ని సాంఘిక బాధ్యతలనే మూసలో కరగించి ప్రస్ఫుటమయిన మూర్తిగా మలచి ప్రభుత్వం దృష్టికి తేవలసి వుంటుంది. ప్రభుత్వపథకాల, వాటిని అమలు పరుస్తున్న విధానాల బాగోగులను శాస్త్రీయ పద్ధతిలో సమన్వయించి సరసమయిన రీతిలో ప్రజలకందించి విజ్ఞాన వంతులను చేయవలసి వుంటుంది. ఇవన్నీ అమరితే అలాటి పత్రిక రెండంచుల కత్తి. ఎవరు పెడదారి పట్టినా నిర్ద్వంద్వంగా, నిర్భీకంగా ప్రతిఘటించి మంచిదారికి మళ్ళిస్తుంది.

ఈ బాధ్యతలన్నింటినీ గుర్తించి 'విశాలాంధ్ర' తన పవిత్ర ధర్మాన్ని ప్రయత్న లోపం లేకుండా నిర్వర్తించిందని చెప్పవచ్చు. హేతుబద్ధమయిన ఆలోచనా ధోరణికి ఒక వేదికగా, ఆచరణ సాధ్యమయిన సమన్వయ సాధనకొక ప్రాతిపదికగా వెలుగొందుతున్న 'విశాలాంధ్ర' పత్రికా కృషిని అశేషాంధ్ర జనత హర్షిస్తున్నది. ప్రగతికి ప్రతిరూపంగా, అభ్యుదయ శక్తులకు ఆశాదీపంగా 'విశాలాంధ్ర' కలకాలం వర్ధిల్లుతుందని విశ్వసిస్తున్నాను.

తూమాటి దోణప్ప

ఆంధ్ర విశ్వవిద్యాలయం

వాల్తేరు.

• • •

ఇరవై రెండేండ్లుగా అభ్యుదయ మహాధ్వరంలో అనునిత్యం పురోగమిస్తూ ఆంధ్రజాతి జాగృతికి, సంక్షేమానికి కృషి చేస్తూవున్న విశాలాంధ్రకు సప్రశ్రయంగా అంజలి ఘటిస్తున్నాను.

యస్వీ. జోగారావు

పి. జి. సెంటరు, గుంటూరు.

• • •

విశాలాంధ్ర ద్వావింశతి జన్మదినోత్సవ ఆహ్వానం అందింది. కృతజ్ఞుడను.

అభ్యుదయ భావాలకు, అభినవ మార్గాలకు, పర్యాయపదం అయిన 'విశాలాంధ్ర' తన ప్రతిష్ఠను ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కాంక్షిస్తున్నాను.

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి,

కావలి.

• • •

తన హక్కులకోసం, సమతా సమాజ స్థాపనకోసం, ఉజ్వల భవిష్యత్తు కోసం పోరాడే పీడిత జనావళి చేతుల్లో ఆయుధంగా విశాలాంధ్ర పత్రిక ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.

భవదీయుడు,

బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

సోవియట్ లాండ్,

44, త్యాగరాయరోడ్,

మద్రాసు-17.

• • •

"విశాలాంధ్ర" కు 22వ జన్మదినోత్సవ సందర్భంగా నా శుభాకాంక్షలు అందజెయ్యడానికి మిక్కిలి సంతోషం. జాతీయ సమైక్యతా పరిరక్షణలో యీ ప్రముఖ దినపత్రిక తన క్రియాశీల ప్రగతిశీల పాత్రను యికముందుకూడా అనేక దశాబ్దాల పాటు కొనసాగిస్తుందని విశ్వసిస్తున్నాను.

బి. రామరాజు

ఎం. ఏ. పి. హెచ్. డి,

(ప్రిన్సిపాల్, పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్, (ఉస్మానియా యూనివర్సిటీ,)

వరంగల్.

• • •

[illegible]

అభివృద్ధి నిరోధకుల ప్రయత్నాలను వమ్ము చేయటానికి విశాలాంధ్ర అగ్రభాగాన నిలిచింది. మీ పత్రిక పాత్ర విశాలాంధ్ర చరిత్రలోనే భాగంగా కాకుండా ప్రజాస్వామ్యం, సమైక్యత, సోషలిజం కొరకు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరాటాల చరిత్రలో భాగంగా వుంటుంది.

మోహన్ చౌదరి,

ఎడిటర్, త్రిపుర్ కల్లా.



బైండింగ్ సెక్షన్

విశాలాంధ్ర నిర్మాణంలోనేకాక, నిర్వహణలోను, పరిరక్షణలోనూ నిర్నిద్రంగా నిరంతరం కృషి చేస్తూ, కష్టజీవుల హృదయాల్లో చైతన్యజ్యోతులు వెలిగించి, సమసమాజ సంస్థాపనకు బాటలు తీర్చి, నిర్భయంతో నిజం చెప్పగలిగిన ఒకే ఒక తెలుగు వాక్కుగా రూపొందిన 'విశాలాంధ్ర' దినపత్రికకు, ఈ ఇరవై రెండో జన్మదినోత్సవ సందర్భాన, నా శుభాకాంక్షలందజేస్తున్నాను. 'విశాలాంధ్ర' చిరకాలం ఆంధ్ర జాతి పురోగమనానికీ, పునర్నిర్మాణానికీ అగ్రగామిగా ఉండి తోడ్పడగలదని నా విశ్వాసం.

ప్రయాగ

వాల్తేరు

• • •

విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఆఫీస్ బేరర్స్ : శ్రీయుతులు చలసాని వాసుదేవరావు (కోశాధికారి), వై. వి. కృష్ణారావు (అధ్యక్షులు), పొన్నూరి వీరరాఘవయ్య (కార్యదర్శి).

స్వతంత్ర ఆట్టో ప్రింటర్స్ మేనేజిరియల్ సెక్షన్



స్వతంత్ర ఆరు ప్రింటర్స్ అటెండర్ కామ్రేడ్స్

మేనేజిరియల్ ఎడిటోరియల్ సెక్షన్ల అటెండర్ కామ్రేడ్స్

"పత్రికా నిర్వహణ కేవలం వ్యాపారంగా సాగుతోన్న ఈ నాడు యావదాంధ్రం యొక్క ఆర్థిక సాంఘిక రాజకీయ ప్రయోజనాల కోసం పోరాడడమే ఆశయంగా పెట్టుకొని శ్రామిక ప్రజల వాణిగా నిలచిన 'విశాలాంధ్ర' స్వర్ణోత్సవాలు, వజ్రోత్సవాలు ఇత్యాదిగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

స్వప్రయోజన పరుల, స్వార్థపరవరాల, పాలక వర్గాల పుణ్యమా అని, చిరకాల స్వప్నంగానూ, ధ్యేయంగానూ వుండి రూపొందిన ఆంధ్రప్రదేశ్ సమైక్యతకే యెసరు పెట్టడం జరుగుతోంది.

విశాలాంధ్ర సాధనలోనూ, తెలుగు ప్రజల పునరుజ్జీవనంలోనూ అగ్రగామి పాత్ర వహించిన 'విశాలాంధ్ర' అలాంటి కుట్రలనూ, కుహకాలనూ వోడించడంలో ఇతోధిక విజయాలను సాధించాలని ఆశిస్తున్నాను.

తన జీవన వసంతంలో 22వ మజిలీ చేరుకున్న విశాలాంధ్రకు నా శుభాకాంక్షలు.

కా॥ చిన వెంకట్రామారావు

అభ్యుదయ రచయితల సంఘం,

నల్లగొండ.

• • •

విశాలాంధ్ర దినపత్రిక 22వ జన్మదినోత్సవం జరుపుకొంటున్నందుకు సంతోషంగావుంది. గర్వంగా వుంది, తృప్తిగావుంది, 22 సంవత్సరాలుగా ఎన్ని యిబ్బందులు! ఎన్ని అగ్నిపరీక్షలు! అన్నింటినీ అధిగమించింది 'విశాలాంధ్ర'. కార్మికులు, కర్షకులు నడిపిన ప్రతి పోరాటాన్ని బలపరిచింది, వారి పోరాటాల స్వరూప స్వభావాలను వివరించి చెప్పింది. విప్పి చెప్పింది, వారి ఆశయ సాధనకు నిర్భీకంగా దృఢంగా పోరాడింది. పేదల పాలిటి పెన్నిధిగా నిలబడింది విశాలాంధ్ర. వామపక్ష ప్రజాతంత్ర శక్తులను ఐక్య పరచేందుకు అవిచ్ఛిన్నంగా కృషి చేసింది. అభ్యుదయకర శక్తుల వేదికగా నిలిచింది. విశాలాంధ్రకు జేజేలు.

వై. సి. వి. రెడ్డి

కడప

• • •



[illegible]

(విశాలాంధ్ర స్థాపననాటినుండీ (పెన్నులో బైండింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్నారు. వీరితో యింటర్వ్యూ IX పేజీలో యిచ్చాం.)



విశాలాంధ్ర పార్సిల్ వాన్ - సిబ్బంది

విశాలాంధ్ర గోడౌన్

యు.పి. గ్రామంలో 8 మంది దారుణ హత్య

గోరక్‌పూర్, జూన్ 20

ఇక్కడికు సమీప గ్రామమైన బిసన్‌పూర్వలో రెచ్చిపోయిన జన సమూహం 8 మందిని ఘోరంగా హత్యచేసినట్లు ఇక్కడికు అధికారిక వార్తలు అందాయి.

అంతకుముందు జరిగిన బ్లాక్ ప్రముఖ్ హత్యకు ప్రతీకారంగా ఈ హత్యలు జరిగాయి.

ఈ ఘటనకు సంబంధించిన 8 గురిని గత రాత్రి అరెస్టు చేసినట్లు, గ్రామంలో పోలీసు గస్తీ ఏర్పాటు చేసినట్లు పోలీసు సూపరింటెండెంటు శ్రీ ప్రకాశ్ కపూర్ తెలియచేశారు.

బ్లాక్ ప్రముఖ్ హత్యలో నిందితుడైన మక్బూల్ యూబవ్ ఇంట్లో రౌడీమూక చేరి వుండటాన్నిచూచి, మృతుడైన బ్లాక్ ప్రముఖ్ అనుచరులు ఆ ఇంటిపై దాడిచేయడం జరిగింది.

ఆ రౌడీలు అక్కడినుండి పారిపోయి పక్కనున్న భైరవపుర పంచ్ ఇంట్లో దాక్కొగా, గుంపు ఆ ఇంటిమీదకు దాడి చేసి వారిని బయటకు రమ్మన్నారు.

వారు బయటకు రాకపోవడంతో ఆ ఇంటికి నిప్పు పెట్టారు. ఇంటో వున్న వారు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో చంపి వేయబడ్డారని పోలీసు సూపరింటెండెంట్ తెలియచేశారు.

చనిపోయిన వారంతా సంఘ విద్రోహులని కూడా ఆయన తెలిపారు.

ఈ వార్త తెలియగానే ఒక పోలీసు సబ్ఇన్‌స్పెక్టరు, 4 గురు కానిస్టేబిళ్ళు అక్కడకు వెళ్ళారని. దాడికి గురైనవారిలో ముగురిని కాపాడగలిగారని, ఆయన తెలిపారు.

పోలీసులు 8 మృత దేహాలను స్వాధీనపరచుకొన్నారని తెలిపారు.

బ్లాక్ ప్రముఖ్ సోదరుడు చౌబేలాలా ఈ దాడికి నాయకత్వం వహించాడని, అతన్ని అరెస్టుచేసి ఒక తుపాకిని స్వాధీనం చేసుకొన్నామని ఆయన తెల్పారు.

బకింగ్‌హాంపేట పోస్టాఫీసులో రు. 6 వేలు చోరీ

విజయవాడ, జూన్ 21

ఈనెల 18వ తేదీ ఉదయం 9 గంటల ప్రాంతంలో విజయవాడ, బకింగ్‌హాంపేట పోస్టాఫీసుఆవరణలో రు. 6 వేలు దొంగతనం జరిగింది.

ఈ సొమ్ము అబ్బీపేట, మాచవరం పోస్టాఫీసుల అవసరాల కొరకు పంపబడుతుండగా ఈ దొంగతనం జరిగింది.

దొంగలు ఆఫీసు ఆవరణలో ఎలాప్రవేశించారో, దొంగతనం ఎలా చేయగలిగారో అన్నవిషయం అందరికీ ఆశ్చర్యంగా వుంది.

ఈ చోరీ గురించి తంతి తపాలా డిపార్టుమెంటువారు పోలీసుకు ఫిర్యాదు చేశారు. దొంగలనుపట్టుకొనడానికై పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

హైదరాబాద్‌నుండి తంతి తపాలాశాఖ విజిలెన్సు ఆఫీసరు విజయవాడ వచ్చారు.

ఇది యిలావుండగా, విజయవాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంటు రు 6 వేలను అబ్బీపేట,మాచవరంతీసుకొనిపోవలసివున్న ఉద్యోగస్థులను బెదిరించి, ఆ పోయిన సొమ్మును తాము ఇచ్చినట్లుగా డిపార్టుమెంటుకు కడతామంటూ వ్రాతమూలకంగా స్టేట్‌మెంట్లు తీసుకొన్నట్లు తెలుస్తోంది.

అసలు దొంగతనం ఎలా జరిగిందన్న విషయమై పోలీసులు దర్యాప్తు జరుపుతుండగా, అందుకు తోడ్పడాల్సిందిపోయి, దర్యాప్తు ముగియకముందే ఉద్యోగస్థులను నేరస్థులుగా భావించి, వత్తిడిచేసి, బెదిరించి అల్లాంటి స్టేట్‌మెంట్లను తీసుకోవడం పట్ల విజయవాడ పట్టణంలోని తంతి తపాలా ఉద్యోగులు ఆగ్రహాన్ని వెలిబుచ్చుతున్నారు.

అగ్నిమాపక దళాలకు అగ్నిరక్షక దుస్తుల లేనిస్థితి

న్యూఢిల్లీ, జూన్ 20

అగ్నిమాపక దళాలకు కావలసిన అగ్నిరక్షక దుస్తులూ, శిరస్త్రాణాలు విమానాశ్రయం అధికారులు సరఫరా చేయటం లేదని మామూలు యూనిఫారంతోనే వెళ్ళి మంటలు నార్పవలసి వస్తోందని విమానాశ్రయం అసిస్టెంటు చీఫ్ ఆఫీసరు శ్రీ ఎస్ ఎ ఉమిగర్ నేడు వ్యాఖ్యానిస్తూ చెప్పారు. విమానాశ్రయంలోకి అగ్నిమాపక సౌకర్యాల పరిస్థితి చాలా అసంతృప్తికరంగా ఉందని ఆయన అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు సహాయం చేయడానికి సహాయక వాన్‌లు ప్రతి విమానాశ్రయంలోనూ ఉండి తీరాలి. అయినా పాలం విమానాశ్రయంలో ఇటువంటివాన్ లేమీ లేవు. వాటి కొరకు వాగన్ కు వాడవలసి వుటుందని ఉమిగర్ విలేకరులతో చెప్పారు.

ఆరు నెలలుగా వాటర్ టాంకర్లు పని చేయడంలేదని ఆయన చెప్పారు.

అవసరమైనప్పుడల్లా ఏవో వీటు పెంచడానికి ఈ టాంకర్లను కాస్త బాగు చెయ్యడం జరిగేదన్నారు.

క్రాష్ టెండర్లు మనదేశంలో తయారైనవి కాకపోవడంవల్ల, వీటి విడిభాగాలు దొరక్క ఒకటి రెండు క్రాష్ టెండర్లు బయట రోడ్డు మీద పారేసి వుంచవలసి వచ్చిందని శ్రీ ఉమిగర్ చెప్పారు.



అడ్వర్టయిజ్‌మెంట్, సర్క్యులేషన్ విభాగం

మృతవీరుల సంస్మృతి



శ్రీ నాగులపల్లి కోటేశ్వరరావు

ప్రజాశక్తి కాలంలో మేనేజరుగా పని చేసి 1948-50 నిర్బంధకాలంలో పోలీసు కాల్పుల్లో అమరులయ్యారు.

శ్రీ రాఘవులు

విశాలాంధ్ర సర్క్యులేషన్ శాఖలో పని చేస్తు, విశాలాంధ్ర సంస్థలో సాంస్కృతిక కార్యకలాపాలకు తోడ్పడుతూ అనారోగ్య కారణాలవల్ల అకాలంగా మరణించారు.



శ్రీ వాకాడ లక్ష్మయ్య

విశాలాంధ్ర డైలీ సెక్షన్ ఫోర్మన్‌గాను, అంతకుముందు ప్రజాశక్తి కాలంలోను పనిచేసి అనారోగ్య కారణాలవల్ల అకాలమృతి చెందారు.

[illegible] సుబ్బారావు

విశాలాంధ్ర ప్రెస్ మేనేజరుగాచాలాకాలం సమర్థవంతంగా పనిచేసి అనారోగ్య పరిణంగా అకాలమృతి చెందారు పార్టీ చీలిక అనంతరం వీరు మార్క్సిస్టుపార్టీలో చేరారు.



100 వ రోజు

విజయవాడ..శ్రీ విజయా టాకీస్
గుంటూరు.....శ్రీ విజయా టాకీస్
నెల్లూరు.......రంగమహల్
తెనాలి.........వీనస్ పిక్చర్ ప్యాలెస్
వైజాగ్........జోతీ థియేటర్
కాకినాడ.......క్రౌన్ టాకీస్
రాజమండ్రి..కృష్ణా పిక్చర్ ప్యాలెస్
తిరుపతి......శ్రీ వెంకటేశ్వర టాకీస్
కర్నూలు.......నవరంగ్ టాకీస్
ప్రొద్దుటూరు.బాలాజీ టాకీస్
కడప.........రహమతియా పిక్చర్ ప్యాలెస్
హైదరాబాద్...సుదర్శన్ టాకీస్

జగపతి ఆర్ట్ పిక్చర్స

బంగారు బాబు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత-దర్శకుడు: **వి.బి.రాజేంద్రప్రసాద్** B.Sc.,

మాటలు-పాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె.వి.మహదేవన్ ఫొటోగ్రఫీ: ఎస్.వెంకటరత్నం W.I.C.A., కళ: ఎస్.కృష్ణారావు

అన్నపూర్ణ ఫిలింస్ రిలీజ్

ANNAPURNA

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: ఏ. రామారావు, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004 R. No. 1138/57.

22 వ జన్మదినోత్సవ ప్రత్యేకసుబంధం

ఏరువాక

—సీరపాణి

పొద్దు పొడిచిందిలే ఓరన్నా
మొద్దు నిద్దుర వీడు రైతన్నా!
మొక్క పోయిన పాత ఉక్కు నాగళ్ళన్ని
పదును పెట్టే మంచి అదను వచ్చిందిరా!

కొండలన్నీ పిండి పిండయ్యి పోవాలి
కాడసి బీడులు గుండయ్యి పోవాలి
పుట్టలా గుట్టలా బూజు దులిపెయ్యాలి
మెట్టలూ మెరకలూ మాగాణులవ్వాలి ॥పొద్దు॥

రెక్కలన్నీ విరిచి రేయి పగలూ నిలిచి
కష్టించు పేదలకు కనరాదు నేల
భూమిమీదా కాలు మోపని బాబులకు
వందలూ వేలు ఎకరాలెందుకోయి? ॥పొద్దు॥

కోడి కూసే వేళ కాడేసు కెళ్ళుంటె
పుట్టలో నాగులు బుస్సుమని లేస్తాయి
బెదిరిపోయావంటె బెంబేలు పెడతాయి
ఎదిరి నిలిచావంటే చెదిరిపోతాయిరా ॥పొద్దు॥

తుమ్మచెట్లు నరికి తుప్పలన్నీ పెరికి
రంకె వేసే నదుల వంకరలు తీర్చేసి
ఆకాశగంగను అవనిమీదకు దింపి
బంగారు పంటలే పండించవోయి ॥పొద్దు॥

రైతులంటే 'పల్లె బైతుల'ను పోమరుల
కూతలన్నీ పాడు నూతిలో పడతాయి
అన్నదాతకు మిన్న అవనిలో లేదన్న
చెక్కు చెదరని కీర్తి దక్కు నీ ఒక్కడికే ॥పొద్దు॥

విశాలాంధ్రలో ప్రజా రాజ్య స్థాపన లక్ష్యంతో

21 సంవత్సరాలుగా విశాలాంధ్ర కృషి

శ్రీ పరకాల పట్టాభిరామారావు

విశాలాంధ్ర దినపత్రిక నేడు జరుపుకుంటున్నది కేవలం 22 వ జన్మదినోత్సవం మాత్రమేకాదు తెలుగుజాతి సమైక్యతా పరిరక్షణకు ఇటీవల జరిగిన పోరాటంలో అనేక అగ్నిపరీక్షలకు తట్టుకొని నిలబడిన విజయోత్సవంగా కూడా జరుపుకుంటూ౦ దనడం నిస్సందేహం.

విశాలాంధ్ర సంస్థకు ఏర్పడిన యీ మహా క్లిష్టసమయంలో సంపాదకుని మొదలు సామాన్య ప్రెస్ వర్కర్ వరకు, జనరల్ మేనేజరు మొదలు వాచ్ మెన్ వరకు అందరూ ఒక్కచోట తిని, ఒక్కచోట నివసించి, ఒకే మాటలో, ఒకే బాటలో నిలిచారు. విశాలాంధ్ర పత్రికను, కార్యాలయాన్ని తమ ప్రాణాలకంటే మిన్నగా ఎంచి తమపార్టీ వలంటీర్లతోకలసి అహోరాత్రులు సంరక్షించుకున్నారు, ఆత్మరక్షణ చేసుకున్నారు.

మరపురాని ఘట్టం

21 సంవత్సరాల విశాలాంధ్ర జీవితంలో అదొక అపూర్వ దృశ్యం, అదొక మరపురాని ఘట్టం: అక్షరాలా ఆ నాడు ఒక చేతిలో కలం, మరొక చేతిలో ఒక చిన్న కర్ర లేదా మరొక చిన్న ఆత్మ రక్షణ సాధనం కల్గిఉండి క్షణంలో కలం క్రింద పెట్టి కర్ర తీసుకోవలసి వచ్చిన అనేక ఉద్రిక్త ఘట్టాలు గడిచి, మనోనిబ్బరంతో ప్రతీ ఒక్కరూ నిలిచిన ఆ క్షణాలు విప్లవ పోరాటంలో పాల్గొన్న సైనికుల అనుభవాలను తలపింపజేశాయనడం అతిశయోక్తి కాదు. ఆనాటి రక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినోట నుండి నమ్రతతో వెలువడేమాట అది.

విశాలాంధ్రకు, విశాలాంధ్రలో పనిచేసే వారికి ఇంత మనోబలం, ఎక్కడ నుండి వచ్చాయి? విశాలాంధ్ర పత్రిక జన్మ స్వభావం నుండే వచ్చాయి.

1952 జూన్ 22 వ తేదీన విశాలాంధ్ర జన్మదినాన సుమారు ఎనిమిదిసంవత్సరంనుంచి తెలంగాణా డిటెన్యూలు - హైదరాబాద్ సెంట్రల్ జైలునుండి పంపిన ఈ విప్లవ సందేశం - విశాలాంధ్ర దినపత్రిక ఎంత విప్లవ తేజాన్ని పంచుకొని పుట్టిందో విదితం చేస్తున్నది.

(ఆ సందేశం మరోచోట యిస్తున్నాం.)

ఆనాటి తెలంగాణా డిటెన్యూల లేఖలో వారు విశాలాంధ్ర పత్రిక నుండి ఏమి ఆశించారో, ఏ లక్ష్యాన్ని ఆకాంక్షించారో - అట్టి లక్ష్య సాధనకు నేడు 21 సంవత్సరాల అనంతరం - త్రికరణ శుద్ధిగా విశాలాంధ్ర కృషిచేసిందని ఈ విజయోత్సవ శుభసమయంలో విశాలాంధ్ర సగర్వంగా అదే సమయంలో వినయంగా, చెప్పుకోగలుగుతుంది, తెలంగాణా వీరులు ముక్కోటి తెలుగుప్రజలు తనపై పెట్టిన బాధ్యతను నెరవేర్చడంలో ఎంతమాత్రం ఏమరుపాటు పడలేదని చెప్పుకోగలుగుతుంది.

విశాలాంధ్రలో ప్రజా రాజ్య ఆశయం

విశాలాంధ్రలో ప్రజా రాజ్యాన్ని స్థాపించాలన్న పవిత్ర ఆశయమే అట్టి విశిష్ట లక్ష్యమే విశాలాంధ్రకు రక్ష! విశాలాంధ్రకు మనోబలం. కల్గించాయి విశాలాంధ్రకు నాడు నేడు ఉత్తేజం కల్గించాయి కల్గించుతున్నాయి.

విశాలాంధ్రలో ప్రజా రాజ్యం 1953 ఆంధ్ర రాష్ట్ర అవతరణతోగాని 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణతో కాని రాలేదని, రాదని "విశాలాంధ్ర"కు తెలుసు అట్టి ప్రజారాజ్యం ఏర్పడినపుడుగాని తెలుగు జాతి సమైక్యత, సుస్థిరము, పటిష్టము కాబోవని కూడా విశాలాంధ్రకు తెలుసు

విశాలాంధ్రలో ప్రజారాజ్య స్థాపనకు మౌలిక ఆర్థిక, సామాజిక సంస్కరణలు జరగాలి. ఫ్యూడల్, జమీందారీవ్యవస్థ నేటికీ - భూస్వామ్య ఆర్థికవ్యవస్థను సమూలంగా మార్చాలి ప్రభుత్వయంత్రాంగాన్ని సంపూర్ణంగా సంస్కరించాలి. విప్లవాత్మక భూసంస్కరణలు అమలుజరపవలసియున్నా [illegible] భూమి సంపకం జరగాలి నూటికి80మందిగా ఉన్న గ్రామీణ పేదవర్గాల దారిద్ర్యం తొలగాలి. వారి జీవన ప్రమాణాలు పెరగాలి తెలుగు గడ్డ నలుమూలలా విస్తరించి ఉన్న ప్రకృతిసంపదనంతనూ ఖనిజసంపత్తినంతనూ వినియోగించి రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయాలి. కృష్ణా, గోదావరి మొ॥ నదీజలాలన్నింటిని వినియోగించి, ప్రాజెక్టులను నిర్మించి తెలుగు మాగాణాన్నంతను సస్యశ్యామలం చేయాలి. అప్పుడే అందరికి పాడి పంట, ఇలు వాకిలి ఉద్యోగం, విద్య, వైద్యం సమకూర్చడం సాధ్యమౌతుంది

గత 21 సంవత్సరాల కాలంగా విశాలాంధ్ర దినపత్రిక అట్టి మౌలిక, ఆర్థిక, సామాజిక సంస్కరణల సాధనకు ఎడతెగని పోరాటం సాగించింది. అందుకు కార్మిక, కర్షక మధ్యతరగతి ప్రజానీకాన్ని విద్యార్థులను, యువకులను, మహిళలను సమీకరించడంలో చైతన్యమొనరించడంలో సమరశీల ప్రజాపోరాటాలను ప్రతిబింబించడంలో, ప్రోత్సహించడంలో నిర్వహించడంలో తన శాయశక్తులా కృషి చేసింది. మార్గదర్శిగా పనిచేసింది.

ఆంధ్రప్రదేశ్ పురోగమనానికి విశాలాంధ్ర కృషి

భారతజాతీయోద్యమంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రసాధనకు జరిగిన దీర్ఘకాల పోరాటంలో తుది ఘట్టంగా 1952 లో పొట్టి శ్రీరాములు ఆత్మాహుతితో ఉవ్వెత్తున లేచిన ఆంధ్ర ప్రజా వెల్లువలో విశాలాంధ్ర పత్రిక సముచిత పాత్ర నిర్వహించింది. ఆంధ్ర, తెలంగాణాల విలీనీకరణ ద్వారా 1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరణకు ఎడతెగని కృషి చేసింది.

కృష్ణా-పెన్నార్ బదులు నాగార్జునసాగర్ నిర్మాణానికి అదేవిధంగా పోచంపాడు, శ్రీశైలం వంశధార మున్నగు ప్రాజెక్టుల సాధనకు ఎడతెగని కృషి చేసింది. విశాలాంధ్ర రాయలసీమ కరువు నివారణ శాశ్వత చర్యలకై తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణ పరిపూర్తికి ఆందోళన చేసింది.

ఆంధ్ర జాతీయ పునరుజ్జీవనకు కందుకూరి వీరేశలింగం, గురజాడ, గిడుగు, కొమర్రాజు లక్ష్మణరావు, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి మున్నగు మహనీయులు ప్రారంభించిన సాంఘిక, సాంస్కృతికోద్యమాలను కొనసాగించింది విశాలాంధ్ర.

ఆంధ్రప్రదేశ్ లో రైల్వే మార్గాల విస్తరణకు ప్రత్యేక రైల్వే మండలం నిర్మాణానికి కృషి చేసింది విశాలాంధ్ర.

ఒక్కమాటలో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అనుసరించవలసిన విశిష్ట కార్యక్రమాన్ని ప్రతిపాదించి, దాని అమలుకై ఎడతెగని ఆందోళన సాగించింది.

శతాబ్దాల తరబడి తెలుగుజాతి ఛిన్నాభిన్నమై ఉండి ఒక్కటిగా కలిసేటప్పుడు, అభివృద్ధిలో ముందువెనుకలుగా ఉన్నదృష్ట్యా ఏర్పడే ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అసమానతలను అధిగమించడానికి ప్రయత్నపూర్వకమైన ప్రత్యేక కృషి అవసరమని ముందుగానే హెచ్చరించింది విశాలాంధ్ర

16 సంవత్సరాల కాలంలో పాలకవర్గ వైఫల్యం

కాని ఇటు రాష్ట్రంలోను, అటు కేంద్రంలోను అవిచ్ఛిన్నంగా ఈ 16 సంవత్సరాలు పరిపాలన సాగించిన కాంగ్రెస్ పాలకులు ఈ హెచ్చరికను పెడచెవిని పెట్టారు.

బలమైన ప్రతిపక్షంగా కమ్యూనిస్టు పార్టీ, తదితర వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఉన్నంతకాలం, ఉన్నంతమేరకు ప్రజానుకూలమైన చర్యలు తీసుకోవడం, లేనప్పుడు శుష్కవాగ్దానాలతో కాలంగడిపి ఆచరణలో వాటిని వమ్ము చేస్తుండటం జరిగింది.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలుగు ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పాలకులు ఏవిధంగా విఫలమౌతున్నది ఎప్పటికప్పుడు విశాలాంధ్ర విశదంగా విమర్శించుతూ వచ్చింది. నిర్మాణాత్మకమైన సూచనలనూ వచ్చింది. [illegible] వల కమ్యూనిస్టుపార్టీ, తదితర వామపక్ష ప్రజాతంత్ర శక్తులు సమైక్యంగా చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు, ప్రజల ముందు ఉంచడంలో విశాలాంధ్ర తన బాధ్యతను నిర్వర్తించింది.

వ్యవసాయ విప్లవానికి జరిగిన ద్రోహం

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా అక్కడ సాధించిన రక్షిత కౌలుదారీ చట్టం, భూకమతాల పరిమితి చట్టం మున్నగు కొన్ని తీవ్ర వ్యవసాయ సంస్కరణ చట్టాలను, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తోడనే ఆంధ్ర ప్రాంతానికి వర్తింపచేయాలని, జమీందారీ జాగీర్దారీ, ఫ్యూడల్ వ్యవస్థ రద్దుతోపాటు భూస్వామ్యవ్యవస్థను కూడా రద్దుచేసి భూకమతాల పరిమితి ఏర్పరచి, మిగులు భూమిని పంచాలని విశాలాంధ్ర ఎడతెగని ఆందోళన సాగించింది. లక్షలాది ఎకరాల ప్రభుత్వ బంజర్లను భూమిలేని గ్రామీణ పేద ప్రజలకు, వ్యవసాయ కార్మికులకు పంచి తద్వారా భూమిని, ఇండ్ల స్థలాలను వసతిని కల్పించాలని విశాలాంధ్ర నిరంతరం పోరింది,

కాని ప్రణాళికా సంఘం చెప్పిన మేరకైనా, కాంగ్రెస్ ప్రకటిత విధానాల మేర

[మిగతా 11వ పేజీలో]

విశాలాంధ్ర అవతరణ గురించి కొన్ని జ్ఞాపకాలు; అనుభవాలు

నవశక్తి, ప్రజాశక్తి, విశాలాంధ్ర మున్నగు పత్రికలకు సంపాదకులుగా ఆంధ్రప్రదేశ్ లో కమ్యూనిస్టు జర్నలిజానికి పితామహులు ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరు అయిన శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారు విశాలాంధ్ర అవతరణ నాటి కొన్ని జ్ఞాపకాలను అనుభవాలను ఈ వ్యాసంలో తెలియజేస్తున్నారు.

శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు

తెలంగాణా గ్రామాలైన అకునూరు, మాచిరెడ్డిపల్లి హరిజనులపై నిజాం పోలీసులు జరిపిన కిరాతక చర్యలు తెలుగు దేశమంతటిని కల్లోల పరిచాయి, భర్తలను చెట్లకు కట్టివేసి, వారి యెదుటనే భార్యలను అవమానించారు ఈ అమానుష చర్యలను నిరసించుతూ అసమ్మతి సభలూ, ప్రదర్శనలు జరుపవలసిందని తెలంగాణా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రశాఖ పిలుపిచ్చాయి.

నిరసనసభలు, అసమ్మతి ప్రదర్శనలు తెలుగునాడు నలుమూలలా జరిగాయి. తెలంగాణాలో మరీ ఉద్వేగంగా జరిగాయి. అంతే కాదు- నిజాం పోలీసుల దౌర్జన్యాలను, రజాకార్ల హింసాకాండను తెలంగాణా ప్రజలు ఎదిరించి నిలిచారు. పోలీసు కాల్పుల్లో కామ్రేడ్ కొమరయ్య అమరుడయ్యాడు. లాఠీదెబ్బలను, కాల్పులను ప్రతిఘటించి మరెందరో గాయపడ్డారు.

అసమ్మతిప్రదర్శనలుగా ప్రారంభమైన తెలంగాణా ప్రజాందోళన ప్రతిఘటనోద్యమంగా రూపొందింది. శతాబ్దాల [illegible] నిజాంనవాబు నిరంకుశత్వాన్ని దేశముఖ్ జాగీర్దారుల దౌర్జన్యాలను అనుభవించిన తెలంగాణా ప్రజ ఇకముందు నిరంకుశత్వాన్ని సహించలేమని నిరూపించారు.

రెండవ ప్రపంచయుద్ధం ముగిసిన రోజులవి. నాజీమూకలను ఎర్ర సైన్యం ఓడించగా విముక్తి చెందిన తూర్పు యూరపు దేశాలలో భూ సంస్కరణలు, కీలక పరిశ్రమల జాతీయకరణ జరుగుతున్నది. ఆ ప్రభావం తెలుగుదేశంపై కూడా వ్యాపించింది. 1946 జనవరి ఎన్నికల్లో "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే కీలక నినాదంపై ఆధారపడి, ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికను రూపొందించుకున్నది.

లోగడ చరిత్ర

స్వదేశీ సంస్థానాలను రద్దుచేసి, ఆయా ప్రాంతాలను భాషాప్రయుక్త రాష్ట్రాలలో విలీనం చేసుకోవాల్సివుంటుందని భారత స్వాతంత్ర్యోద్యమం 1931 కరాచీ కాంగ్రెసు ప్రధాన హక్కుల తీర్మానంలో ప్రకటించింది. జమీందారీ, జాగీర్దారీ విధానాలన్నీ రద్దు కావాలని దున్నేవాడికే భూమిపై హక్కుండాలని పేర్కొన్నది. అందుచేతనే కరాచీ ప్రధానహక్కుల తీర్మానాన్ని జాతీయోద్యమంలో ఒక మైలురాయిగా దేశభక్తి ప్రేరితులైన యువకులంతా పరిగణించేవారు.

అంతకు ముందటి సంవత్సరంలో జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షతను లాహోరు కాంగ్రెసులో జాతీయోద్యమం సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని ఆమోదించింది. తదనంతరం జరిగిన ఉప్పు సత్యాగ్రహోద్యమంలో ఆంధ్ర యువకులు అనేక వేలమంది పాల్గొన్నారు దండి ఉప్పు సత్యాగ్రహ యాత్రకు బయలుదేరునపుడు "స్వాతంత్ర్యమో, అరేబియా సముద్రంలో తన శవం తేలియాడటమో" అన్న గాంధీజీ శపథంతో ఉత్తేజితమైన నాటి యువకులంతా: బ్రిటిష్ కోర్టులలో శిక్షింపబడి రాజమండ్రి జైలులో కొన్నాళ్ళున్న రోజుల్లో బద్దం ఎల్లారెడ్డి గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగార్లతో నాకు పరిచయమయింది.

రాజవేలు వీడిలో కూర్చుని సంస్థానాలలో సత్యాగ్రహం జరుపవలెనన్న గాంధీజీ విధానాన్ని గురించి తర్జనభర్జనలు జరిపాము. నిజాం సంస్థానం పరిస్థితులను గురించి ఎల్లారెడ్డిగారు చెప్పారు. అప్పట్లో శాసనోల్లంఘనం నిషేధింపబడినందువల్లనే, బ్రిటిష్ ఆంధ్ర ఉద్యమంలో పాల్గొని ఎల్లారెడ్డిగారు రాజమండ్రి జైల్లో శిక్ష అనుభవించారు. యువకులమైన మాకు స్వదేశీసంస్థానాధీశులు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బొమ్మలుగానే కన్పించారు. జైల్లో వున్న అనంతరం కొన్ని నెలలకే కరాచీ కాంగ్రెసులో సంస్థానాల రద్దు తీర్మానం ఆమోదింపబడింది.

గాంధీ - ఇర్విన్ సంధి ప్రకారం రాజకీయ ఖైదీల్లో హెచ్చుమంది విడుదలయ్యారు. అప్పుడే బ్రిటిష్ కోర్టులు భగత్ సింగ్, [illegible] ఉరిశిక్ష విధించాయి శిక్షలను రద్దుచేయాలని దేశమంతా ఆందోళన చేశారు. గాంధీజీ జోక్యం కలిగించుకున్నా శిక్ష రద్దు చేయడానికి వైస్రాయి నిరాకరించాడు. హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలైన భగత్ సింగ్, దత్తులను బ్రిటిష్ కర్కశులు ఉరితీయడంతో భారత యువలోకం ఉడికి పోయింది. కరాచీ కాంగ్రెసు మహాసభకు వెడుతున్న గాంధీజీకి నల్ల గులాబీలను అందించి, యువకులు అసమ్మతి తెలిపారు.

భారత యువకుల్లో వ్యక్తమవుతున్న ఉద్రిక్తతను, సామాజిక మార్పుల యెడల వారి ఆసక్తిని జాతీయ నాయకత్వం గుర్తించింది. ప్రధాన హక్కుల తీర్మానంలో సంస్థానాల రద్దును, దున్నేవాడికే భూమి హక్కును ఆమోదించడానికి యువజనోద్యమ ప్రభావమే కారణం అనవచ్చు.

స్వాతంత్ర్య సమరం కొనసాగేరోజుల్లో జాతీయ నాయకత్వం ఏ విధంగా అగ్రగాములుగా వుండే యువజనుల నుండి నూతన వాదాను స్వీకరించగలిగేదో కరాచీ తీర్మానం ద్యోతకపరుస్తుంది

తెలంగాణా జైత్రయాత్ర

రజాకార్ల దుండగాలు హెచ్చుకొంది. తెలంగాణా ప్రజాపోరాటం ప్రతిఘటనోద్యమం సాయుధ పోరాట రూపం ధరించింది. తెలంగాణా నాయకులు శ్రీయుతులు రావినారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్ గార్లు ఆంధ్ర జిల్లాలలో పర్యటనచేసి [illegible] తెలంగాణా పోరాటానికి [illegible] ఆ పర్యటన ఆంధ్ర-తెలంగాణాల ఐక్యతాభావం వెల్లివిరిసింది.

కాని అదే సమయంలో ఢిల్లీలో కాంగ్రెసు ప్రభుత్వాధికారంలోకి వచ్చినకాంగ్రెసునాయకత్వం యథాతథ ఒడంబడిక చేసుకుంది ఇదేసమయంలో తెలంగాణా సాయుధపోరాటాన్ని సాగించారు. వేలకొలది గ్రామాలను విముక్తి చేశారు, దేశముఖ్ లు ఆక్రమించుకొన్న భూములను [illegible] పంచారు. [illegible] ప్రాంతాలకు మాత్రమే నైజాం పరిపాలన పరిమితమైంది. కొన్ని ప్రాంతాలలో ఎట్లు రజాకార్ల మూకలు సాగితే [illegible] అధికారం చెలామణి అయ్యేది.

ఆంధ్రమహాసభ నాయకత్వాన సాగిన ప్రజా పోరాటానికి అండదండలుగా కమ్యూనిస్టుపార్టీ నిలబడింది. వేలకొలది వీరులు సర్వస్వం ధారబోసి పోరాడారు. వందలాది ఆహుతయ్యారు. నైజాం నవాబు [illegible] సంబంధించిపోయింది

1948 ఏప్రిల్లో కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక "ప్రజాశక్తి" భారత ప్రభుత్వం మూసివేయించి, సర్దార్ పటేల్ హోం మంత్రిగా "షూట్ టు కిల్" ఉత్తర్వు జారీచేశారు. ఉనికిలోనున్న కమ్యూనిస్టు నాయకులందరినీ అరెస్టుచేశారు. రహస్యంగా వెళ్ళిన ఆంధ్ర మహాసభ నాయకులు, కమ్యూనిస్టు నాయకులు ఉద్యమ నిర్వహణను [illegible] "నవశక్తి" [illegible] పత్రికగా [illegible] ప్రారంభించారు అందుచేత ఆంధ్ర-తెలంగాణా ప్రజల జాతీయైక్యతా చిహ్నంగానే విశాలాంధ్ర పత్రిక పుష్పించిందనవచ్చు.



విశాలాంధ్ర పబ్లిషింగ్ సమితి జనరల్ మేనేజరు

చీకటి రోజులు

శాంతి భద్రతల రక్షణ పేరుతో 1948 అక్టోబరులో భారత ప్రభుత్వ సైన్యాలు నిజాం సంస్థానంలో ప్రవేశించాయి. ప్రజా ఉద్యమంపై కిరాతక చర్యలు జరపడంలో మొనగాళ్ళుగా వున్న రజాకార్లు, నిజాం సేనలు నాలుగు రోజుల్లోనే పలాయనం చిత్తగించాయి. నైజాం నవాబు లొంగిపోయాడు, భారత యూనియన్ లో చేరడానికి అంగీకరించాడు. నిజాం నవాబ్ పరిపాలనకు, దేశముఖ్ జాగీర్దార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణా ప్రజాపోరాటం [illegible] సిద్ధాంతను ఎదుర్కోవలసివచ్చింది. పేదలకు పంచిన భూములను రక్షించాలనే బాధ్యత ఒకవైపు, భారత సైన్యాలను ఎదిరించి గెరిల్లా దళాల ప్రజా విజయాలను కాపాడగలమా అనే సమస్య మరొకవైపు నాయకత్వాన్ని ఎదుర్కొన్నది. ఫ్యూడలిజం నుండి విముక్తికొరకు ప్రారంభమైన ప్రజాపోరాటాన్ని భారతదేశ సమైక్యతకు కృషిచేస్తున్న నెహ్రూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగించడం సబబా? అన్న ప్రశ్నకూడ పుట్టుకొచ్చింది.

డాక్టర్ జయసూర్యలాంటి మిత్రులు ప్రధాని నెహ్రూ వద్దకు రాయబారం వెళ్ళి, నిజాం సంస్థాన భవిష్యత్తును, నిర్ణయించ దానికి తెలంగాణా, మరాట్వాడా, కర్నాటక ప్రజాప్రతినిధులతో రాజ్యాంగ సభను పిలవాలని నివేదించారు. భారత సేనల ఆక్రమణ సమయంలో రేడియో ప్రసంగంలో పై సూచనలను సార్వత్రికంగా నెహ్రూ అంగీకరించారు. కాని ఆక్రమణ అనంతరం భారత ప్రభుత్వం వాటిని అమలు చేయలేదు.

మరొక వైపు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో మెజారిటీ పరిస్థితులలో వచ్చిన గుణాత్మకమైన మార్పును గుర్తించలేకపోయింది. "ఎత్తిన కత్తి దించకోయ్" అనే [illegible] విధానాన్ని అనుసరించింది. ఫలితంగా 1951 వరకు తెలంగాణాలో సాయుధ పోరాటం కొనసాగింది. ప్రథమ దశలో [illegible] ఆహుతి కాగా రెండో దశలో అనవసరమైన పోరాటాన్ని కొనసాగించవలసి వచ్చినందున వేలమంది [illegible] ప్రాణాలర్పించారు

అందుచేత తెలంగాణా ప్రజాపోరాటం [illegible] ప్రజల వీరోచిత త్యాగాలను ద్యోతకం చేసినట్లుగానే, నాయకత్వం అపరిపక్వతను కూడా సూచించుకుంది. ఆరోజుల్లో ఒంటరిగా [illegible] భాగస్వామి నైనందున యీ మార్పు ఆత్మవిమర్శనను [illegible] అనుకుంటాను.

1952 ఎన్నికలు

అదను యుద్ధంలో తెలంగాణా గెరిల్లా దళాలు మైదాన ప్రాంతాలనుండి పర్వత ప్రాంతాలకు తిరోగమించవలసి వచ్చింది, చివరకు 1951 లో సాయుధ పోరాటాన్ని విరమించవలసి వచ్చింది

ఇవన్నటికీ తెలంగాణాలోనూ, ఆంధ్ర ప్రాంతంలోనూ కూడా కమ్యూనిస్టుపార్టీ మొత్తం పేదప్రజానీకంలో అభిమానం పెరిగింది అందుచేతనే మొదటి ఓటింగుతో 1952 లో జరిగిన ప్రథమ జనరల్ ఎన్నికల్లో ఉభయ ప్రాంతాల్లోనూ కాంగ్రెసు పార్టీ దెబ్బతిన్నది. ఐక్యసంఘటన అభ్యర్థులుగా తెలంగాణాలోనూ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులుగా ఆంధ్ర జిల్లాల్లోనూ, హెచ్చుమంది విజయం పొందారు.

మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసుకు మెజారిటీ లేనప్పటికీ కృషికార్ లోక్ పార్టీ ఇండిపెండెంటుల తోడ్పాటుతో రాజగోపాలాచారి మంత్రివర్గం ఏర్పడింది. నిజాం సంస్థానంలో మరాట్వాడా, కర్నాటకల్లో సాధించిన మెజారిటీతో బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గం అధికారం చేపట్టింది.

1952 లోనే ప్రత్యేకాంధ్రరాష్ట్రంకొరకు పొట్టి శ్రీరాములు ఆమరణ ఉపదీక్షబూని ఆహుతయ్యారు. తెలుగుదేశమంతటా ప్రజా [illegible] విస్ఫోటించి, ప్రభుత్వాన్ని స్తంభింపచేసింది. ప్రధాని నెహ్రూజీ దిగివచ్చి, మద్రాసు రాష్ట్రంలోని 10 ఆంధ్రజిల్లాలతో ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి అంగీకరించుతూ ప్రకటన చేశారు

అంతేకాదు. స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలలో ఒకటైన భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని పరిశీలించేందుకు కమిషన్ నియమింపబడింది. దాని ఫలితంగా 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. 1956 లో తెలంగాణా జిల్లాలను ఆంధ్రలో విలీనం చేసి, తెలుగు జాతీయ సమైక్యతకు చిహ్నంగా ఆంధ్రప్రదేశ్ రూపొందింది.

1948 నిర్బంధకాలంలోనే కమ్యూనిస్టు పార్టీ ప్రత్యామ్నాయంగా "విశాలాంధ్ర" పత్రికను ప్రారంభించిందని లోగడ పేర్కొన్నాను 1952 ఎన్నికల్లో విజయానంతరం జూన్ 22 తేదీనుంచి దినపత్రికగా విశాలాంధ్ర వెలువడింది నాటినుంచి నేటివరకు 21 సంవత్సరాలుగా "విశాలాంధ్ర" పత్రిక తెలుగు ప్రజలకు సేవచేస్తోంది. కార్మికులు, రైతులు, వ్యవసాయకూలీల దీన, మధ్యతరగతి ప్రజలందరి హక్కులకొరకు పోరాడుతూ వచ్చింది.

విచ్ఛిన్న పోకడలు

తెలంగాణా, ఆంధ్ర ప్రజల సమైక్య కృషి, త్యాగాల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. విచిత్రమేమంటే నిజాం సంస్థానం మనుగడను కాపాడాలని లోగడ తాపత్రయపడిన శ్రీ మర్రి చెన్నారెడ్డి 1969 లో ప్రత్యేక తెలంగాణా నినాదంతో ఉభయ ప్రాంతాల ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారు. రాష్ట్ర విచ్ఛిత్తి జరిగి తీరాలిందేనని పట్టుబట్టారు. తెలంగాణా విద్యార్థులెందరో ఆహుతయ్యారు.

మరల 1972 లో ఆంధ్ర ప్రాంతంలో అసమ్మతి కాంగ్రెస్ ముఠాలు విద్వేష ప్రచారాన్ని రెచ్చగొట్టాయి సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనలపై యిచ్చిన తీర్పును సాకుగా చేసుకుని, ఆంధ్ర జిల్లాలలో విధ్వంసకాండను ప్రోత్సహించింది, జిల్లా కలెక్టర్లు, సూపరింటెండెంట్లు వగైరా ఉన్నత పదవుల్లోవున్న భూస్వామ్య ప్రతినిధులు విచ్ఛిత్తి ఉద్యమానికి అండదండలు చేకూర్చారు. బస్సు యజమానులు, వ్యాపారులు, పెట్టుబడిదార్లు వంత పాడారు. కాంగ్రెసుపార్టీ, మంత్రివర్గం విచ్ఛిన్నమైపోయింది.

ఇన్నటికీ కమ్యూనిస్టుపార్టీ, విశాలాంధ్ర పత్రిక సమైక్య రాష్ట్ర రక్షణకొరకు అవిరళంగా నిలబడాయి. జన సంఘం, స్వతంత్రపార్టీ కుటుంబాలను, కాంగ్రెసు నాయకుల [illegible] పీడిత ప్రజానీకం తోడ్పాటుతో రాష్ట్ర సమైక్యతను కాపాడటంలో ప్రముఖ పాత్రను నిర్వహించాయి.

ప్రభుత్వం భూ సంస్కరణలవంటి ఆర్థిక, సామాజిక మార్పులను తలపెట్టినప్పుడు అన్నిపార్టీలలోని ప్రతీఘాతకులు ఎలా ఏకమౌతాయో గత ఎనిమిది నెలల చరిత్ర నిరూపించింది ఆర్థిక- సామాజిక మార్పులను కోరుకున్నవారందరూ ఏకం కావాలన్న ఆవశ్యకతను తీవ్రవాద పార్టీలు మాత్రం గుర్తించలేకపోవడం విచారకరం. పాక్షికంగా ప్రజలు సాధించిన విజయాలను వమ్ము చేయడానికే, ప్రతీఘాతకులు వేర్పాటు ఉద్యమాన్ని రెచ్చగొట్టారని ఏకమైన విప్లవకారులంతా గుర్తించగలరని అభ్యుదయశక్తుల ఐక్యతకొరకు ఇకనైనా కృషిచేయగలరని ఆశిందాం.

విశాలాంధ్రకు శుభాకాంక్షలు

"విశాలాంధ్ర" తన 22వ జన్మదినోత్సవం చేసుకుంటున్న సందర్భంగా, విశాలాంధ్రను, దానిలో పని చేస్తున్న కామ్రేడ్సందరినీ అభినందించడానికి మిక్కిలి సంతోషిస్తున్నాను. విశాలాంధ్ర తెలుగు ప్రజలకు, వారి పోరాటాలకు సదా అగ్రశ్రేణిలో వుంటూ, వారి హక్కులను కాపాడుతూ, ప్రజల పని పరిస్థితులను, జీవిత పరిస్థితులను మెరుగొనర్చడానికి పోరాడుతూ వచ్చింది.

రాబోయే కాలంలో "విశాలాంధ్ర" తన విధులను మరింత పటిష్టంగా నిర్వహిస్తుందనీ, మరిన్ని విజయాలను సాధిస్తుందనీ ఆశిస్తున్నాను.

భూపేష్ గుప్తా
"న్యూఏజ్" సంపాదకుడు

* * *

'విశాలాంధ్ర' తన 22వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నందుకు మిక్కిలి సంతోషం.

21 ఏళ్ళ క్రితం అవతరణ దినం నుండి నేటిదాకా విశాలాంధ్ర చరిత్ర ఉత్తేజకరమైనది. చెల్లా చెదరై వున్న తెలుగు ప్రజలను భాషా ప్రయుక్త రాష్ట్రంలో సమైక్యం చెయ్యడం, భారత ప్రజలు తను చిరకాల వాంఛితమైన ఏకభాషా ప్రయుక్త రాష్ట్రాల స్థాపనకోసమేతే పోరాటం జరుపుతున్నారో అటువంటి భాషా ప్రయుక్త రాష్ట్రాల స్థాపనలో 'విశాలాంధ్ర' మహత్తరమైన పాత్ర వహించింది. ఆంధ్ర రాష్ట్రోద్యమం, యితర భాషా ప్రాంతాల ప్రజలను ఉత్తేజపరచి, వారు తమ తమ- ప్రజాస్వామ్య బద్ధమైన భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి సాధించుకోవడానికి తోడ్పడింది.

అభివృద్ధి నిరోధకులు అటువంటి భాషా ప్రయుక్త రాష్ట్రాలకు వ్యతిరేకంగా, ప్రాంతీయ అసమానతలను సాకుచూపి, ప్రాంతీయ ద్వేషాలను రెచ్చగొట్టినప్పుడు సైతం, యీ విచ్ఛిన్నకర ప్రయత్నానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడినది మళ్ళీ మీ 'విశాలాంధ్రే'. విచ్ఛిన్నకర శక్తులను వెనక్కు త్రిప్పికొట్టడంలో విశాలాంధ్ర సాధించిన విజయం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాతంత్ర శక్తులనే కాకుండా, దేశమంతటా గల వామపక్ష ప్రజాతంత్ర శక్తులను ఉత్తేజితం చేసింది.

దేశ విచ్ఛిన్నానికై కృషి చేస్తున్న వేర్పాటు శక్తులను తిప్పికొట్టి, ఆంధ్ర ప్రదేశ్ సమగ్రతను నిలబెట్టడంద్వారా, మనదేశంలో ప్రజాస్వామ్య శక్తుల సమైక్యతా పరిరక్షకురాలుగా పరిగణించబడుతూంది.

ఆంధ్రప్రదేశ్‌లోని కష్టజీవులు సాంఘిక పీడనకు, వెనుకబాటుతనానికి, ప్రాంతీయ అసమానతలకు, ప్రజల ఐక్యతకు గొడ్డలి పెట్టయిన రకరకాల సంకుచిత మనస్తత్వాలకు వ్యతిరేకంగా చేసే పోరాటాలపట్ల 'విశాలాంధ్ర' తాదాత్మ్యం ఫలితంగానే, తెలుగుజాతి జీవితంలో అదొక బలీయమైన ప్రజాతంత్ర శక్తిగా రూపొందింది.

బీహారు రాష్ట్రంలోని కమ్యూనిస్టులు, తదితర ప్రగతిశీలురందరూ "విశాలాంధ్ర" నుండి ఉత్తేజం పొందుతున్నారు. విశాలాంధ్ర దినపత్రికకు మరింత ఉజ్వలమైన భవిష్యత్తుంటుందని మేము ప్రగాఢంగా విశ్వసిస్తున్నాం.

విప్లవాభివందనాలతో మీ,
జగన్నాథ్ సర్కార్
(కార్యదర్శి, బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి, పాట్నా)

* * *

'విశాలాంధ్ర' 22వ జన్మదినోత్సవ సందర్భంగా అభినందనలు పంపే అవకాశం కలిగినందుకు సంతోషం. కోట్లాదిశ్రమజీవుల వాణిగా, ప్రతినిధిగా విశాలాంధ్రను మేము పరిగణిస్తూంటాం. మీకు పొరుగునగల మా రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రజల భావాలను తీర్చి దిద్దడంలో వారిని కార్యాచరణకు సమాయత్తం చేయడంలో మీ పత్రిక ప్రభావం ఎంతైనా వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో యిటీవల మితవాద అభివృద్ధి నిరోధకుల నాయకత్వాన వికృత విలయనాట్యంచేసిన వేర్పాటు ఉద్యమానికి వ్యతిరేకంగా విశాలాంధ్ర జరిపిన మహత్తర పోరాటం, అందులో అదిసాధించినబ్రహ్మాండమైన విజయం, ఒరిస్సా ప్రజల కృతజ్ఞతను చూరగొన్నాయి. విశాలాంధ్ర విజయం ఒరిస్సాలోని మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు "ప్రగతిదళ్" చుట్టూ సమీకృతమై తలపెట్టిన అటువంటి విచ్ఛిన్న, విద్రోహకర ఉద్యమం బారి పడకుండా ఒరిస్సాప్రజలనుకాపాడింది.

తెలుగుభాష మాట్లాడే ఆంధ్రులూ, ఒరియాభాష మాట్లాడే ఒరియాలూ ఒకే రకమైన శత్రువును ఎదుర్కొంటున్నారు.

ఒరిస్సాలో కమ్యూనిస్టుపార్టీ, దాని నాయకత్వానగల వివిధ ప్రజాసంఘాలు సంఖ్యలో యిటీవల బాగా పెరిగాయి. తమ తమ సభ్యుల రాజకీయ, సైద్ధాంతిక స్థాయిని పెంచి, రాగలకాలంలో చారిత్రక బాధ్యతల నిర్వహణకు వారిని సంసిద్ధులను చేస్తున్నాయి. నోటిఫైడ్ ఏరియా కమిటీలు (పంచాయితీల వంటివి) మునిసిపాలిటీలూ, తమకు బలమైన కోటలని ప్రగతిదళ్ భ్రమపడుతూ వుండేది, వాటిక ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రగతిదళ్ భ్రమలు పటాపంచలయాయి. ఆ సంస్థలకు పలువురు కాంగ్రెస్‌వాదులు, కమ్యూనిస్టులు తదితర ప్రజాస్వామ్య వాదులూ ఎన్నికయ్యారు. అనేకచోట్ల వారికి మెజారిటీ లభించింది.

మేము జరుపుతున్న యీ పోరాటాల్లో 'విశాలాంధ్ర' ప్రముఖ పాత్ర వహించి, తన వీరోచిత సంప్రదాయాలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తాను.

విప్లవాభివందనాలతో,
సదానంద మహంతి,
కార్యదర్శి,
ఉత్కళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి.

"విశాలాంధ్ర" తన 22వ జన్మదినోత్సవం జరుపుకుంటున్నందుకు మేము మిక్కిలి సంతోషిస్తున్నాం.

ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని శ్రమజీవుల లక్ష్య సాధన కోసం మొత్తం తెలుగు ప్రజల సర్వతోముఖ ప్రయోజనాల సాధన కోసం. అచంచల దీక్షతో నిస్వార్థ కృషి చేస్తున్న "విశాలాంధ్ర" కోట్లాది ప్రజల హృదయాల్లో అనితర సాధ్యమైన స్థానాన్ని ఏర్పరచుకుంది. ఈ విషయాన్ని తలచుకొని మా హృదయాలు సంతోష తరంగితాలవుతున్నాయి. మీ సోదరులుగా మేము మీ విజయాలపట్ల ఎంతో గర్విస్తున్నాము.

ఎడిటోరియల్ సెక్షన్

మీ దిన పత్రిక, గతంలో నెలకొల్పిన ఉజ్వల సంప్రదాయాలమాట అటుంచి, యిటీవలి కాలంలో, అభివృద్ధి నిరోధక, స్వార్థపరశక్తులు, విచ్ఛిన్నశక్తులు రెచ్చగొట్టిన వేర్పాటు ఉన్మాదాన్ని ఎదుర్కోవడంలో, ఆదుష్ట శక్తుల కుట్రలనూ, కుహకాలనూ బట్టబయలు చెయ్యడంలో, తద్వారా ఆంధ్రప్రదేశ్ సమైక్యతా సమగ్రతలను బలపరచి, ప్రజాతంత్ర శక్తులను ఏకం చెయ్యడంలో మహత్తరమైన కృషి చేసింది. మహత్తరమైన యీ బాధ్యతానిర్వహణలో కృతనిశ్చయంతో అచంచలంగా, విజయవంతంగా కృషి చేసిన మన కామ్రేడ్సందరికీ హార్దికమైన మా రెడ్ శాల్యూట్స్ అందజేస్తున్నాం.

విశాలాంధ్ర ఏ లక్ష్యాల సాధనకైతే కట్టుబడివుందో, రాగల కాలంలో వాటిని నెరవేర్చడంలో కూడా అది విజయవంతమవుతుందనడంలో మాకు ఎటువంటి సందేహం లేదు.

మన సోదర రాష్ట్రపార్టీ సమితులన్నింటికీ 'విశాలాంధ్ర' ఉత్తేజకరమైన ఉదాహరణగా వెలుగొందుతోంది, ముఖ్యంగా కర్నాటకలోని మేము, మీ నుండి నేర్చుకోవలసిన గుణపాఠాలనేకం వున్నాయి.

'విశాలాంధ్రకు' హార్దికమయిన మా శుభాకాంక్షలు.

అభివందనాలతో,
మీ
ఎమ్.ఎస్. కృష్ణన్,
కార్యదర్శి,
కర్నాటకరాష్ట్ర కమ్యూనిస్టు సమితి
బెంగుళూరు.

"విశాలాంధ్ర" దిన పత్రిక, 1973 జూన్ 22వ తేదీన తన 22వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నదని తెలుసుకొని సంతోషిస్తున్నాను.

గత 21 సంవత్సరాలుగా విశాలాంధ్ర శ్రమజీవుల హక్కుల రక్షణకై ఎనలేని కృషి చేసింది. ఇటీవలి వేర్పాటు ఉద్యమ సందర్భంగా ఒళ్ళు జలదరించే ఘటనల మధ్య కూడా విశాలాంధ్ర తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది, ప్రజాస్వామ్య శక్తుల సమీకరణగా, ప్రజలకు బోధకుడుగా, మార్గదర్శిగా విశాలాంధ్ర కొనసాగుతుందని ఆశిస్తాను. సంపాదకవర్గంలోను, ప్రెస్సులోను పనిచేసే కామ్రేడ్సందరికీ హృదయపూర్వకమైన నా అభినందన లందజెయ్యండి.

విశాలాంధ్ర పాఠకులకు శుభాకాంక్షలతో,
సి. అచ్యుతమీనన్
కేరళ ముఖ్యమంత్రి.
తిరువనంతపురం

'విశాలాంధ్ర' 22వ వార్షికోత్సవం సందర్భంగా విశాలాంధ్ర సిబ్బందికీ పాఠకులకూ మీ పత్రిక మిత్రులకూ హృదయపూర్వక అభినందనలు.

పేరుకు తగ్గట్టుగా సమైక్య ఆంధ్ర లక్ష్యాన్ని విశాలాంధ్ర చేరుకుంది. మళ్ళీ ఈ నాడు కూడా రాష్ట్ర సమైక్యతను రక్షించడం కోసం వీరోచితంగా పోరాడుతోంది. జాతీయరంగం గతంలో ఎప్పుడూలేనంత స్పష్టంగా ఉందిప్పుడు. అందుకే సమైక్యతకోసం మీరు సాగించిన పోరాటంలో సాధించిన విజయం, దేశ సమగ్రతకోసం పోరాడడంలో మాకందరికీ తోడ్పడుతుంది.

విశాలాంధ్ర, ప్రింటింగ్ ప్రెస్ జర్నలిస్టులు, సిబ్బంది సల్పిన సాహసోపేతమైన యుద్ధాన్నిగురించి పశ్చిమ బెంగాల్ పత్రికల్లో పనిచేసే మేమంతా ఎన్నోసార్లు చర్చించాం.

ఈ నాడు "కాలాంతర్" లోని మా కామ్రేడ్సుకు మీరందరూ అంటే ఎంతో గౌరవం ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నా. మీతో అర్థవంతమైన సంబంధాలేర్పరచుకోవడానికి మేమంతా ఆనందిస్తాం.

అభినందనలతో
జ్యోతిదాస్ గుహ
సంపాదకులు "కాలాంతర్"

* * *

30 ఏండ్లనాటిమాట!

విశాలాంధ్ర ప్రసక్తి రాగానే, గతం కనుపిస్తుంది. నిన్న మొన్నటిది కాదు, ముప్పైఏండ్ల నాటి మాట.

ఆనాడే, విశాలాంధ్రను కాంక్షిస్తూ కీర్తిస్తూ, కవులు కలం పట్టారు. గేయాలు వ్రాశారు. పదాలు పాడారు.

యువజీవం పదునెక్కింది, ఉడుకు రక్తం పొంగి ఎగజిమ్మింది. వేలాది యువకులు కత్తి పట్టారు. రణరంగాని కురికి రజాకార్లపై తలపడ్డారు.

వీరాభిమన్యుడు పోరాడు తోంటే, విభీషణాదులు పారిపోయారు, అయినా యువకుల ధైర్యం చెక్కు చెదర లేదు, పద్మవ్యూహాన్ని ఛిద్రులు చేయగలిగారు,

ఆ పోరాటంలో- ఒకరు కాదు, ఇద్దరు కాదు- నాలుగువేలమంది, వీరులు నేలకొరిగారు. అయినా నైజాం నవాబులు గద్దెదిగక తప్పలేదు.

విజయం సిద్ధించగానే పారిపోయిన విభీషణాదులు భాగ్యనగరంలో ప్రవేశించారు. అందలాలెక్కారు.

అందులో కొందరు, విశాలాంధ్రను వ్యతిరేకించారు. ముఠాలు కట్టారు, కుట్రలు పన్నారు. కాని ప్రజా బలం ముందు తలొంచక తప్పలేదు.

ఆంధ్రప్రదేశ్ అవతరించింది; ముక్కోటి ఆంధ్రులు ఒక్కటైనారు. అమరవీరుల ఆత్మ శాంతించింది. వారి త్యాగం ఫలించింది.

ఇంక కావలసింది ప్రజారాజ్యం. అందుకే ప్రజలు ముందడుగు వేస్తున్నారు. ధనికవర్గాల ఎత్తుగడలను చిత్తు చేస్తున్నారు. స్వార్థపరులకు గంగ వెర్రు లెత్తుతున్నాయి.

విశాలాంధ్రను చించి, రాష్ట్రాన్ని విభజించి, ప్రజా ఉద్యమాన్ని దెబ్బ గొట్టేందుకై పాచికలు విసిరారు— వివిధ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించారు. కొందరిని మభ్యపెట్టగలిగారు. మరికొందరిని రెచ్చగొట్టగలిగారు. విచ్చల విడిగా విధ్వంసకాండను సాగించగలిగారు.

కాని, విశాలాంధ్ర బెదరిపోలేదు. ఆగిపోలేదు. ఆంధ్రప్రదేశ్ ఐక్యతను కాపాడడానికై కంకణం కట్టుకొని, అజేయంగా నిలబడింది.

స్వార్థపరులెంత గింజుకున్నా ఆంధ్రప్రదేశ్‌ను విభజించలేరు. ప్రగతిశీలుర నోడించలేరు. సమభావాన్ని చంపడం ఎవరి తరమూకాదు.

దినదిన ప్రవర్ధమానంగా, వృద్ధి పొందుతున్న విశాలాంధ్ర, ముందుకే చున్నుందుకే సాగిపోగలదనుటలో సందేహంలేదు.

ముత్యాల నాగభూషణం,
సంపాదకులు : "ఆంధ్రవాణి"
విజయవాడ.

* * *

వర్కింగ్ జర్నలిస్టు ఉద్యమంలో పని చేస్తున్న మనం, భారతదేశంలోని పత్రికలను సంస్కరించాలని, రెండు దశాబ్దాలకుపైగా ప్రయత్నిస్తూవచ్చాం. వార్తాపత్రికలు ప్రజల ఆశలను, ఆకాంక్షలను ప్రతిబింబించాలన్నది మన కోరిక. పెద్ద పత్రికలు పారిశ్రామిక సంస్థల చేతుల్లో ఉన్నంత కాలం విషయాలను, విశేషాలను తెలుసుకోవాలన్న ప్రజల తృష్ణ తీరదని మన విశ్వాసం, అటువంటి పరిస్థితిలో శ్రామిక జన లక్ష్యాల సాధనకోసం పనిచేసే విశాలాంధ్ర వంటి పత్రికలకు పత్రికా ప్రపంచంలో ప్రత్యేక స్థానముంది. ఆంధ్రప్రాంతం నుండి వెలువడిన తొలి తెలుగు జాతీయ దినపత్రిక యిదే. తెలుగు ప్రజల్లో అత్యధిక సంఖ్యాకులకు ఇంగ్లీషు భాష రాదు. అటువంటి వారిపట్ల మీకు గల శ్రద్ధాసక్తులు దీన్నిబట్టే తెలుస్తున్నాయి. దేశానికిస్వాతంత్ర్యం వచ్చాక భారతీయ భాషల్లో వెలువడే పత్రికల పాత్ర, ప్రాధాన్యత మరింతగా పెరిగాయి.

ప్రూఫ్ రీడర్స్

విశాలాంధ్రలోని కామ్రేడ్సుకు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్సులో పని చేస్తున్న మేము మా అభినందనాలను అందజేస్తున్నాం. సామాన్య కార్మికప్రజల లక్ష్యాలకోసం మీరు చేస్తున్న కృషిలో, భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నాం.

బి.ఆర్. వత్స్
సెక్రటరీ జనరల్,
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, న్యూ ఢిల్లీ.

* * *



క్రాస్ సెక్షన్

తీవ్రవాద జర్నలిజానికి ప్రగతిశీల, సిద్ధాంతానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని మలచడానికి విశాలాంధ్ర ఎనలేని కృషి చేసింది; తెలుగులో ప్రగతిశీల సాహిత్య ప్రచురణకుసైతం అది అనల్పమైన సేవచేసింది. ఈ పత్రికాభివృద్ధికి కృషి చేసిన వారు తీవ్రవాద భావాలకు దాన్నొక పటిష్ఠమైన వేదికగా రూపొందించిన వారూ, తమ విజయంపట్ల నిస్సంకోచంగా గర్వించవచ్చు. రాబోయే సంవత్సరాల్లో విశాలాంధ్ర మరింత శక్తినీ, ప్రజామోదాన్నీ సంతరించుకొంటుందనడంలో నాకెటువంటి సందేహమూ లేదు.

(ప్రొఫెసర్) **జి. పార్థసారథి**
హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్
ఆఫ్ కో - ఆపరేషన్ అండ్
అప్లైడ్ ఎకనామిక్స్
ఆంధ్ర యూనివర్శిటీ,
వాల్తేరు.

* * *

విశాలాంధ్ర దినపత్రిక 21 ఏళ్ళు నిండి 22లో ప్రవేశిస్తున్నదన్న వార్త ఆ పత్రికతో జన్మక్షణంనుంచి సన్నిహిత సంబంధంవున్న నాకు అపరిమిత సంతోషం కలిగిస్తూంది.

బతికివుంటే వయస్సు అదే వస్తుంది.అది గొప్పకాదు. బతికివున్నా అర్హతను సంపాదించుకోడం గొప్ప. విశాలాంధ్ర ఆ అర్హతను సంపాదించుకొంది.

అభ్యుదయ నిరోధక శక్తులు అమాయక ప్రజల అనభిజ్ఞతను అడ్డం పెట్టుకొని, ఆంధ్రదేశంలో ఫాసిజం చిన్నెల్ని సంక్షిప్త రూపంలో ప్రదర్శించినప్పుడు ప్రజాక్షేమం,భవిష్యత్తూ కోసం పత్రికా రంగంలో ఏకాకిగా మడమ తిప్పకుండా నిలబడింది విశాలాంధ్ర. తన సమైక్యతను, పటిమను ప్రకటించుకొంది. అంతకన్న దానికి గౌరవమూ, దాని మిత్రులకు గర్వ కారణమూ వేరేముంది?

అదే తీరులో విశాలాంధ్ర భవిష్యత్తులో కూడ తెలుగు ప్రజకు వెలుగుబాట వేస్తుంది. నాకా నమ్మకం వుంది.

మహీధర రామమోహనరావు.
మద్రాసు

* * *

డబ్బుకు తప్ప మరిదేనికీ విలువ కట్టలేని సమాజం ఇది. మనిషికీ, మంచికీ నిర్ణయించే కేవలం కొంత గల వ్యవస్థ ఇది. ఇలాంటి సమాజంలో ఈ వ్యవస్థలో శ్రమజీవుల పక్షం వహించడం మాటలుకాదు-ఆటలుకావు. "విశాలాంధ్ర" ఆ పని చేసింది. చేస్తున్నది. 21 సంవత్సరాలుగా శ్రమజీవుల ఆశలకు, ఆక్రందనలకు దర్పణం అయింది.

శ్రమజీవులు మేల్కొంటున్నారు- మేల్కొన్నారు. వారు తమ హక్కుల్ని గుర్తిస్తున్నారు. తమ బలాన్నీ సంఘటిత శక్తినీ అర్థం చేసుకుంటున్నారు. పోరాటాలు సాగిస్తున్నారు. ఈ పోరాటాలకు సంకేతంగా-అరుణకేతనంగా "విశాలాంధ్ర" రూపొందింది.

శ్రమజీవుల పోరాటాలు ఇక ఆగవు-వాటిని ఏ శక్తీ ఆపలేదు. అడ్డలేదు. సమ సమాజం స్థాపించేదాకా ఈ వెల్లువ నిలువదు. సమ సమాజ నిర్మాణానికి "విశాలాంధ్ర" ప్రతికగా- పతాకగా-నిలవాలని ఆశించే వాళ్ళలో నేనూ ఒకణ్ణి.

దాశరధి రంగాచార్య
హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘాధ్యక్షుడు, హైదరాబాద్.

* * *

మీ సువిఖ్యాత దిన పత్రిక 22వ జన్మదినోత్సవం సందర్భంగా నా హార్దిక అభినందనలు. ఈ 22 ఏళ్ళల్లోనూ ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో మీ పత్రిక గొప్ప స్థానాన్ని సంపాదించుకొంది.

సోషలిజం కోసం, శాంతి కోసం సమృద్ధి కోసం జరిగిన పోరాటాలన్నింట్లోనూ, మీ పత్రిక ముందు నిలబడింది. భారత-సోవియట్ మైత్రి కోసం చేసే కృషిని కూడా మీ పత్రిక కొనసాగిస్తుందని విశ్వసిస్తున్నాను.

ఎ. ఎ. ఫిలిపెంకో.
వైస్ కాన్సల్, సమాచారశాఖాధిపతి,
యు. యస్. యస్. ఆర్. కాన్సలేట్,
మద్రాసు.

* * *

'విశాలాంధ్ర' గడచిన 21 సంవత్సరాల కాలంలో అనేక ఒడిదుడుకులను తట్టుకుంది. ముఖ్యంగా శ్రామిక వాణి అయిన విశాలాంధ్ర గొంతు నులమచూచిన అభివృద్ధి నిరోధకుల దాడి నుండి శ్రామిక జనావళిచే కాపాడబడింది. ఏ శ్రామిక జనావళి కోసం ఈ పత్రిక అవిర్భవించిందో ఆ శ్రామిక జనానికి ఈ పత్రికను ఎలా కాపాడుకోవాలో తెలుసు. ఇటీవల ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో యిది మరింత స్పష్టమయింది ;

శ్రామిక ప్రజల ఆశయాలే 'పెట్టుబడి'గా వారి అభివృద్ధే 'లాభాలు'గా వారి ప్రయోజనాల, ఉద్యమాల ప్రచారకుడుగా అగ్రగామి కార్యకర్తగా వ్యవహరిస్తున్నది.

ప్రజల ప్రయోజనాలకై, అనేక రాజకీయ, ఆర్థిక, సాంఘిక మౌలిక మార్పుల కోసం, ప్రక్క దోవలు పట్టించే పెట్టుబడిదారీ పత్రికలతో ఏకాకిగా పోరాడుతూ ఎదురు నిలచింది. సమస్యల స్వభావాన్ని విశ్లేషించి శాశ్వత ప్రయోజనాలకు, తాత్కాలిక పరిష్కారాలకు బాట చూపింది. వారి వాదనలను, కోర్కెలను, కార్యక్రమాన్ని ప్రచారంచేసి పెట్టింది. సాధనకు చేయూత నిచ్చింది. అభ్యుదయ శక్తుల ఐక్య వేదికగా రూపుదిద్దుకుంది. ముఖ్యంగా యిటీవల రాజభరణాల రద్దు, రాజ్యాంగంలో అభ్యుదయకర సవరణలు, బ్యాంకుల జాతీయం, భూ సంస్కరణలు, తెలుగుజాతి సమైక్యతా సాధన-రక్షణ, ఆహార టోకు వ్యాపార జాతీయకరణ మొదలైన సమస్యలపై బేషరతుగా, తడబాయింపులు లేకుండా నిలబడ్డది విశాలాంధ్ర ఒక్కటే.

అలాగే నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మికులు, చిన్న ఉద్యోగుల నిజవేతనాల తగుదల మొదలగు సమస్యలపై సాగిన పోరాటాలలో ఆయా వర్గాలను సమన్వయ పరచి తగిన ప్రచారం చేసింది. అంతవంతలను చేకూర్చింది.

సమాజంలో సగభాగంగానున్న మహిళా లోకపు ఆర్థిక, సాంఘిక, రాజకీయ హక్కుల సాధనకు వారికి వెలుగు బాట చూపే కరదీపికలా, అశేష ప్రజానీకపు అభివృద్ధిలోనే తమ ప్రయోజనాలుకూడా యిమిడి వున్నాయని తెలియచెప్తూ అందుకవసరమయిన చైతన్యాన్ని కలుగచేసింది. మహిళలను ఆకర్షించగల ఉబుసుపోక కుపయోగపడే అనేక దిన,వార పత్రికలుండవచ్చుగాక. వాటివల్ల కలిగే సాంఘిక ప్రయోజనం నామమాత్రం మహిళలఅభ్యున్నతికై నిజమయినకృషి ప్రబోధ రూపంలో కావచ్చు, ప్రచార రూపంలో కావచ్చు- కందుకూరి ఆశయాల వెలుగులో మహిళలను ముందుకు నడిపించటంలో విశాలాంధ్ర ముందు నిలిచింది.

22వ జన్మదిన సమయాన 'విశాలాంధ్ర' మిత్రులందరికీ నా శుభాకాంక్షలు,

గుజ్జుల సరళాదేవి
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య,
హైదరాబాదు.

* * *

గరీబీ హటావో నినాదంతో పాలకవర్గం చేస్తున్న బూటకాన్ని బట్టబయలు చేస్తూ, దారిద్ర్య సమస్యా పరిష్కారానికి విశాలాంధ్ర పత్రిక మౌలికమైన పరిష్కార మార్గాలను చూపుతోంది. అనేక వాస్తవ అంశాలను ప్రచురించడం ద్వారా అసెంబ్లీ లోను పార్లమెంటులోను వున్న ప్రజా ప్రతినిధులకు విలువైన సమాచారాన్ని అందజేస్తూ, ప్రజా ప్రతినిధులకూ, ప్రజలకూమధ్య వారధిగా పనిచేస్తోంది.

దారిద్ర్య నిర్మూలనకు ప్రధాన సాధనాలైన భూసంస్కరణలు, బంజర్ల పంపకం, నిరుద్యోగ నిర్మూలన, ఆహార పదార్థాల టోకు వ్యాపారం జాతీయం, డిపోల ద్వారా నిత్యజీవి కావసర వస్తువుల పంపిణీ మొదలైన మౌలిక అంశాలపై ప్రజల దృష్టి, ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతమయేలా ఎడతెగని ఆందోళన చేస్తోంది. విశాలాంధ్ర పత్రిక.

ఇంగ్లీషు జాబ్ సెక్షన్

హరిజనులు, గిరిజనులు, తదితర బలహీన వర్గాలపై ధనాఢ్య వర్గాలు జరిపే పైశాచిక చర్యలను ఎప్పటికప్పుడు బట్టబయలు చేస్తూ, ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ద్వారా, వారికి సహాయ సహకారాలు అందేలా చూడటంలో విశాలాంధ్ర పత్రికకు సాటి వచ్చే పత్రిక మరొకటి లేదు,

అమెరికా, తదితర సామ్రాజ్యవాద దేశాల కుట్రలను, వాటికి తోడ్పడే దేశీయ మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల విచ్ఛిన్నకర చర్యలను ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తూ, మితవాద, అతివాద దుందుడుకు రాజకీయాల దివాళాకోరు తనాన్ని బట్టబయలు చేస్తూ విద్యావంతులకే కాకుండా, సామాన్య జనానికి కూడా సరైన రాజకీయ అవగాహనను కల్పించడంలో విశాలాంధ్ర విశిష్టమైన కృషి చేస్తోంది.

ఆంధ్ర ప్రదేశ్‌లోవున్న వనరులను ఉపయోగించుకొని, కరువు కాటకాలను పరిష్కరించడం సమైక్యాంధ్ర రాష్ట్రంలోనే ఎలా సాధ్యమో విశాలాంధ్ర పత్రిక అట్టడుగు ప్రజలతో సహా అందరినీ మేల్కొలిపి గుర్తింప చేసిన నిన్నకాక మొన్నటి విషయం అందరికీ తెలిసినదే.

కష్టజీవుల పత్రిక అయిన విశాలాంధ్ర ఇక దినాభివృద్ధి చెందాలి, వ్యవసాయ కార్మికుల తరఫున ఆశిస్తున్నాను.

కొండ్రు సుబ్బారావు
అధ్యక్షుడు, ఆం. ప్ర.
వ్యవసాయ కార్మిక సంఘం, ఏలూరు.

* * *

విశాలాంధ్ర తన 22వ జన్మ దినోత్సవం జరుపుకొంటున్నందుకు ఆనందంగా ఉంది. అంతకుమించి గర్వంగా ఉంది.

విశాలాంధ్ర వయస్సు చూడగానే "విశాలాంధ్ర"తోపాటు జన్మించిన లక్షలాది నేటి యువత సంగతి జ్ఞాపకమొచ్చింది. వారంతా అయోమయంలో ఉన్నారు. గందరగోళపడుతున్నారు. అనేక కావేషాలకు లోనవుతున్నారు.అందులో వెనకాముందులాలోచించక తప్పుదారి త్రొక్కుతున్నారు.

మార్గం తెలియక, గమనం తోచక సతమతమవుతూన్న యువతను తప్పుదారి పట్టించేందుకు అభివృద్ధి నిరోధకులు కుల, మత, ప్రాంతీయ దురభిప్రాయాన్ని రెచ్చగొడుతూ వాతావరణాన్ని మరింత కలుషితం చేస్తున్నారు. ఆ కోవకు జాతికి చెందిన పత్రికలన్నీ వార్తల పేరుతో విషం కక్కుతున్నాయి.

కాని విశాలాంధ్ర తన 22 సం॥ చరిత్రలో సమస్యలు వాటికి పరిష్కార మార్గాలు తెల్పి చెప్తూ అభివృద్ధి నిరోధకుల కపటనాటకాలను ఎప్పటికప్పుడు బహిర్గతంచేస్తూ కార్మిక కర్షక శ్రమజీవుల వాణిగా నిలిచింది. యువతకు సందేశమిచ్చింది. శ్రామిక విప్లవాలను చాటిచెప్పింది. మార్గాన్ని చూపించింది. నిజం నిష్ఠూరంగా మారిన ఈ రోజుల్లో నిజాన్ని వెలిబుచ్చినందుకు కష్టాలు కొని తెచ్చుకొంది. అయినా గట్టిగా నిలద్రొక్కుకొన్నది.

కె. ప్రతాపరెడ్డి,
ప్రదేశ్ యువజన సమాఖ్య.

* * *

ముక్కోటి నుండి అయిదు కోట్లుగా ప్రవర్ధిల్లిన తెలుగు ప్రజలు విభిన్న పరిపాలనల క్రింద విచ్ఛిన్నమై తలకొకరుగా తిరిగి తిరిగి కొన్ని శతాబ్దాల తరువాత విశాలాంధ్రగా ఏర్పడి రాజకీయంగా, ఆర్థికంగా,సాంస్కృతికంగా వైజ్ఞానికంగా అరమరలులేని ఆంధ్ర జాతిగా మనగలుగు ప్రయత్నంలో విశాలాంధ్ర పత్రిక విశాలాంధ్రకు వైతాళికులుగా సాగినడిచింది. ఏది ఏమైనా విశాలాంధ్ర ప్రదేశ్ విచ్ఛిన్నం కారాదు. ఆంధ్రులందరు సమాన గౌరవమర్యాదలతో భారత దేశానికి ఆదర్శంగా ముందునడవవలసివుంది,

వివిధ రంగాలలోనూ మీ పత్రిక చేస్తున్న కృషికి అభినందనలు. ఆంధ్రప్రదేశ్ ప్రజల నిజదర్పణంగా అనేక దినాలు వత్సరాలు ఘనాలెనని ఆశిస్తా విశాలాంధ్రకు నా జేజేలు.

వావిలాల గోపాలకృష్ణయ్య
సత్తెనపల్లి.

* * *

మన పత్రిక 22వ వార్షికోత్సవం జరుగుతున్నదని తెలిసి ఎంతో సంతోషించాం.

నా తరపున, మా అన్నయ్య (టి. రవి) తరపున మన పత్రికకు ఈ చిన్నపాటి విరాళం 5 రూపాయలు అందజేస్తున్నాను, దయతో స్వీకరించండి.

మీ
శ్రీ కవిత.
మద్రాసు.

పి. బి. యక్స్ టెలిఫోన్ ఆపరేటర్

22 సంవత్సరాలలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ

1931 లో ఉద్భవించిన తెలుగు పరిశ్రమ పౌరాణికాలతో ప్రారంభించబడి జానపదాలను పెంపొందించింది. 1943 లో రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వచ్చిన ముడి ఫిల్మ్ కంట్రోలు ప్రభావంతో 1949 వరకు దాని కొన్ని చిత్రాలను నిర్మించింది. అంటే సంవత్సరానికి 6 లేక 8 చిత్రాలను మించి నిర్మించలేకపోయింది. తరువాత ఒక్కసారి ముందుకు దూకింది. 1950లో 21 చిత్రాలు, 1951 లో 4 చిత్రాలు నిర్మించింది. 1952 లో 28 చిత్రాలు విడుదలచేసిన పరిశ్రమ 1973 లో 70 చిత్రాలను విడుదల చేయబోతూంది.

1947 నుండి 52 వరకు ఆంధ్రదేశపు పరిస్థితి

1947 లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా ఆంధ్రదేశపు సాంఘిక రాజకీయ జీవితం 1952 వరకు స్థిమితంగా లేదు. వామపక్షంపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడి తీవ్రంచేసింది. అభ్యుదయాన్ని గురించి, ప్రగతిని గురించి, కార్మికవర్గాన్ని గురించి మాట్లాడిన ప్రతివారు నిర్బంధ కారాగారాలు గూడా వేటాడబడ్డారు. ప్రాణాలను గుప్పిటలో పెట్టుకొని ప్రజా నాట్యమండలి కళాకారులు అందరు చెదురుమదురయ్యారు.

చివరకు రచయిత తండ్రి శ్రీ కొల్లగడ్డ మధుసూదనరావుగారు కూడా 1948 లో అరెస్టు చేయబడ్డారు. అప్పట్లో ప్రజాశక్తి దినపత్రిక వారి యింటి పరిసరాల్లో వున్నదన్న నెపంమీద. ఒకప్రక్క అభ్యుదయ భావాలపై 1949లో దాడి జరిగినా, ఇంకొకప్రక్క అభ్యుదయ భావాలు సమాజంలో బలాన్ని చేకూర్చుకో సాగాయి.

వివరాలు

ముడిఫిల్మ్ కొరత 1947 లో 15 లక్షలతో 6 చిత్రాలు నిర్మించితే 1952 లో పెట్టుబడి సేకరించుకొని 76 లక్షలతో 28 చిత్రాలు నిర్మించే స్తోమతకు ఫిలిం పరిశ్రమ పెరిగింది. 1952-53 లలో కోటి పెట్టుబడితో పంపిణీ వ్యాపారం జరిగితే 1973 లో 8 కోట్ల పెట్టుబడితో జరుగుతోంది.

పంచవర్ష ప్రణాళికల ప్రభావం

1952 లో 5 కోట్ల విలువకలిగిన 300 ప్రదర్శనశాలలుంటే, 1973లో 30 కోట్ల రూపాయల విలువకలిగిన థియేటర్ల సంఖ్య 1000 కి పెరిగింది.

భారతదేశంలో మొదటి పంచవర్ష ప్రణాళికలో 1951-56 లో రు. 34 కోట్లు రెండవ ప్లానులో 1956-61 వరకు రు. 180 కోట్లు మూడవ ప్లానులో 1961నుండి 1966 వరకు రు. 350 కోట్లు చివరకు 1966 నుండి 1968 వరకు మూడుప్లాను హాలిడే కాలంలో కూడా కాంట్రాక్టులు ప్రభుత్వరంగంలో పనులులేక పోయినా పరిశ్రమలోనికి కొత్త పెట్టుబడులు ప్రవేశించాయి. ప్లాను ఎంత వచ్చాయి అన్నది అభివృద్ధిక్రమము వివరిస్తుంది.

ప్రేక్షకుల వినోదం కోసం చలనచిత్రాలపై ఆధారపడే పరిస్థితి మూలంగానే ఫిలిం పరిశ్రమ అభివృద్ధి చెందింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందకపోయినా ఆంధ్ర దేశంలో వ్యవసాయాభివృద్ధి మూలంగా వచ్చిన ఆర్థికాభివృద్ధివలన తెలుగు పరిశ్రమకు విపరీతంగా పెట్టుబడులను సంపాదించింది.

తెలంగాణా స్వాతంత్ర్య పోరాటం లోను రాజకీయ పోరాటంలోను ప్రజా నాట్యమండలి పెంపొందించిన సాంప్రదాయంనుండి అనేకమందిని ఫిలిం పరిశ్రమ ఆకర్షించగలిగింది. అందువలనే నేలవిడిచిత్ర సంస్థలను ఎన్నికలలో ఆ రోజులలో కొన్ని సత్ సాంప్రదాయాల్ని పోషించగలిగింది.

పరిశ్రమ ఎదుర్కొన్న సంక్షోభము

1943 లో ముడి ఫిల్మ్ కొరత.

1954 ఆర్థిక దుస్థితి ప్రభావం.

1957 తిరిగి ముడి ఫిల్మ్ కంట్రోలు.

1968-69 లలో గల పరిస్థితులు (తెలంగాణా ఉద్యమం కారణంగా) ప్రేక్షకుల సంఖ్య విపరీతంగా పెరగడంతో పరిశ్రమ తేలికగా బయటపడగలిగింది.

1972-73 లలో కలిగిన ఆంధ్రోద్యమము పరిశ్రమను ఎంతో కలవరపరిచింది.

1950-52 లలో విజయవాడ ఫిలిం పరిశ్రమకు పెట్టుబడులను ప్రవహింపజేసే ఒక డామ్‌లాగా తయారయ్యింది. అందువలననే ఎంతో మందిని ఆకర్షించింది. రచయితలు కూడా ఆ రోజులలోనే పరిశ్రమలోనికి ప్రవేశించటం జరిగింది.

విజయవాడలో సర్వీసు పరిశ్రమలు, పత్రికలు, బ్యాంకులు, హోటల్సు అన్నీ అభివృద్ధి అయ్యేదానికి పునాది ఏర్పడింది. విశాలాంధ్ర నినాదం పెరిగి పెంపొందుతున్న రోజులు. 1952 లో విశాలాంధ్ర దినపత్రిక విజయవాడలో ప్రారంభింపబడింది. 1953లో ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. తరువాత క్రమ క్రమంగా ఆంధ్ర జ్యోతి, ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్ర పత్రిక విజయవాడనుండి ప్రచురణ ప్రారంభించబడినాయి.

పంపిణీ కేంద్రంగా, సర్వీసింగ్, మెయింటెనెన్సు కేంద్రంగా, వార్తాపత్రికా కేంద్రంగా తయారైన విజయవాడ పారిశ్రామికంగా ఉత్పత్తిని పెంపొందించే కేంద్రంగా ప్రాముఖ్యత పొందలేకపోయింది.

ఇతర ప్రాంతాలలో తయారైన సరుకు అమ్మే కేంద్రంగా విజయవాడ తయారయింది.

ఇంజనీరింగ్, విద్యావసర వస్తువుల పంపిణీ చేయగలిగిన సమర్థులు అదే సరుకును ఉత్పత్తి చేయుటంలో ముందుకు రాలేని పరిస్థితి విజయవాడలో అగుపడుతుంది. విజయవాడలో భారీ పరిశ్రమలు లేక అనుబంధ పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో పెరగని కారణం కావచ్చు. అభివృద్ధి చెందని "ఎంట్రప్రెనూర్స్", పారిశ్రామిక ధోరణి పెంపొందించుకొని పెట్టుబడి పెట్టగలిగిన ఉత్సాహవంతులు మొదలైనవి మార్కెటింగ్ పద్ధతులను ఎదుర్కోలేదు.

శ్రీ కొల్లగడ్డ వర్సయ్య

ఇది పరిస్థితి చలనచిత్ర పరిశ్రమకుకూడా జరిగింది. పంపిణీ రంగంలో విశేషులుగా మున్నవారు నిర్మాణ రంగంపై కేంద్రీకరించలేక పోతున్నారు. అందువలననే అన్ని హంగులూ విజయవాడలో వున్నా స్టూడియో నిర్మాణానికి, చిత్ర నిర్మాణానికి, పరిస్థితులు పరిపక్వతకు రాలేదేమోనని పిస్తుంది. హైదరాబాదులో 1956లో స్థాపింపబడి 1958 లో ప్రారంభించబడిన సారథీ స్టూడియో 1961 లో వచ్చిన సదరన్ మూవీటోన్‌లకు మనుగడే సమస్యగా ఉంది. బ్రహ్మానంద చిత్రపురి పునాదిరాయి దశలోనే ఉంది

పరిశ్రమ అభివృద్ధి

1931 నుండి 48 వరకు పౌరాణిక చిత్రాలకు, స్టేజి నాటకాలకు ప్రాధాన్యత ఉండేది. 1949 లో విడుదలైన సినిమాలు జానపద చిత్రాలే. 1950 నుండి ముడిఫిల్మ్ కొరత సమస్యలనుండి బయటపడిన పరిశ్రమ ఒక్క గంతువేసి 19 చిత్రాలు విడుదల చేసింది. జానపద చిత్రాలే అధికంగా ఉన్నాయి. కాని 1952లో విడుదలైన 28 చిత్రాలలో 18 చిత్రాలు సాంఘిక చిత్రాలు. 1950 సంవత్సరంలో సంసారం విజయవంతం కావటంతో నిర్మాతలంతా సాంఘికాలవైపు మొగ్గారు.

కథావస్తువును నిర్ణయించుకోవటంలో నిర్మాతల [illegible] అధికమయ్యింది. ముఖ్యంగా నిర్మాణపు ఖర్చులు పెరగటం ప్రజాసమస్యలకంటే పలాయనవాదసిద్ధాంతాలకు ఫార్ములాలకు ప్రాముఖ్యత పెరిగినా, [illegible] చిత్రాలను హృదయానికి హత్తుకొనేలాగు చిత్రించే ధోరణివలన అనేక తెలుగు చిత్రాలు యితర భాషా చిత్రాలకు మాతృకలయ్యాయి.

కాని 1956 తరువాత పెట్టుబడులు విపరీతంగా పెరగటంతోను, ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరగటం వలన మార్కెటు పెరిగి తమిళ చిత్రాల కథలు, బెంగాలీ చిత్రాల కథలు, డబ్బింగు చిత్రాల సంఖ్య పెరిగింది.

ప్రజా పోరాటాలు చిత్రించిన చిత్రాలు 'నెగిటివ్‌సెట్టు' 1954 వరకు వచ్చాయి. సమకాలీన సమాజాన్ని నగ్నంగా చూపినా అన్నివర్గాల ఆదరణ పొందలేక పోయాయి. కాని "రోజులుమారాయి" లాంటి పాజిటివ్ సెట్టున్న చిత్రాలు విజయవంతమైనాయి.

1956 తరువాత కథల చిత్రాల్లో ఆడంబరానికి ప్రాముఖ్యత పెరిగింది. ప్రతిదీ పెద్ద స్థాయిలో తీయాలన్న కోర్కె పెరిగింది చిత్రాలు సాంఘికాలు కాపీయండి జానపదాలు కాపీయండి పౌరాణికాలు కాపీయండి అన్నింటికీ ముఖ్యసూత్రం టెక్నిక్‌లు అభివృద్ధి దాయకం.

పెట్టుబడులు దొరికే అవకాశాలు బాగుకొంటూ ఆడంబరంగా తీయటం ప్రజలకు భూతల స్వర్గం చూపటం. అయితే కథలను చెప్పే పద్ధతిలో నవత్యంకి ప్రాధాన్యత వచ్చింది. చిత్రాలు పాఠ్యాలా ప్రచారం అన్ని రసాలతో నిడివాటకంలాగా ఉన్నా చెప్పే విధానం హృద్యంగా ఉండే పద్ధతి పెరిగింది. అభ్యుదయ పథంలో పరిశ్రమ పయనించటం జరుగుతూనే ఉంది.

గంగకు ఇవతలిగట్టున ప్రఖ్యాతమైన పట్టణం కాశీ (బెనారస్) ఉన్నా, అన్నపూర్ణ శాపం మూలంగా ఆవలిగట్టున వ్యాసకాశీ వ్యాసమహాముని ఉంచాల్సి వచ్చింది. అలాగే ఈనాటి ఫిలింపరిశ్రమ అభివృద్ధిపై ఉపేక్షాభావంతోచూచి విమర్శించేవారుకూడ పరిశ్రమలో కొన్ని చిత్రాలు ఉత్తమ సాంప్రదాయాలను సమకాలీన సమస్యలపై చిత్రాలు పెంపొందించుకొనే ఉన్నారని ఈ దిగువ వివరాలు పరిశీలిస్తే తెలుస్తుంది.

రైతుబిడ్డ - 1939 రైతు సమస్యలు.

సుమంగళి - 1940 - స్త్రీ పునర్వివాహం

(ద్రోహి.1949 ధనిక పేదవర్గాల మధ్య విభేదాల సమస్యలు.

మనదేశం - 1949 స్వాతంత్ర్యంవచ్చిన క్రొత్తలో తీసిన చిత్రం.

తిరుగుబాటు - 1950 యజమాని దౌర్జన్యాలు.

ప్రజాసేవ.1952 కార్మికుల తిరుగుబాటు.

పెళ్ళిచేసి చూడు - 1952 వరకట్నం సమస్య.

శాంతి - 1952 విప్లవ భావాలు.

బ్రతుకు తెరువు - 1953 నిరుద్యోగ సమస్య.

పెద్దమనుషులు. అంతాపెద్దవాళ్ళే.1954 అధికార వర్గాలలో [illegible] పెరుగుతున్న తరుణంలో వచ్చిన చిత్రాలు.

రోజులు మారాయి - 1955 బంజరు సమస్యలు.

మనుషులు మారాలి - 1969 పేదరికం. కార్మిక సమస్యలు.

కథానాయకుడు.1969 అవినీతితో కూడిన వ్యవస్థను ఎదుర్కోవడం.

దేశోద్ధారకులు.1973 అవినీతితో కూడిన వ్యవస్థను ఎదుర్కోవటం.

ఈ ఉదాహరణలతో సాంఘికాలకంటే జాతిని కదిలించే రాజకీయ, సాంఘిక సమస్యలకు ప్రాముఖ్యతలు ఉన్న చిత్రాల ఉదాహరణగా యివ్వబడ్డాయి

ఒక చిత్రం విజయవంతం అయితే, అదే మాదిరి చిత్రాలు పది - ఆరు చిత్రాలు ఇమిటేషను లాగా వచ్చినా మంచి చిత్రాలు వస్తూనే ఉంటాయి.

అయితే, ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. సాంఘిక చిత్రాల నిర్మాణంలో తెలుగు పరిశ్రమ చాల ముందుకుపోయింది. అందువలననే 1970 సం॥ నుండి తెలుగు నవలల ప్రాముఖ్యత పెరిగింది. 1956 వరకు తెలుగు చిత్రాల కథలకు భారతదేశంలో ఒక స్థానం ఉండేది. ఇతర భాషలలో నిర్మింపబడేవి కొంతకాలం ఇతర భాషా చిత్రాలను ఆధారం చేసుకొని తెలుగులో విపరీతంగా నిర్మించారు. కాని తెలుగునవలలు విజయవంతం కావటంతో తెలుగు చిత్రాలు ఇతర భాషా చిత్రాల నిర్మాతల దృష్టిలోనికి వెళ్ళాయి.

గత 5 సంవత్సరాలలో తెలుగుప్రేక్షకుల సంఖ్య ఎంతో పెరిగింది. స్త్రీ, పురుష ప్రేక్షకుల దామాషాలో మార్పు వచ్చింది. స్త్రీ ప్రేక్షకులసంఖ్య పెరిగింది. అందువలన సాంఘికజీవితంలో ఆత్మగౌరవంతో పోరాడే స్త్రీ పాత్రలు ఉన్నటువంటి చిత్రాలకు ఆదరణ పెరిగింది. హీరోయిన్ల పాత్రలకు ప్రాముఖ్యత ఉన్న చిత్రాలు, హద్దులలో నటించిన హీరో పాత్రలు (Restraintతో కూడిన పాత్రలు) ఉన్న చిత్రాలు విజయవంతమవటం చూడవచ్చు.

ఈ నవలా చిత్ర యుగంలో వామపక్ష భావాలు కలిగిన నవలలు ఎన్ని వస్తున్నాయి? అవి పరిశీలించటం ఎంతైనా అవసరం. ముఖ్యంగా విశాలాంధ్రలాంటి సంస్థలు, మొనాపలి పెట్టుబడిదారీ వ్యవస్థ కోరలకి లోనవుతున్న ప్రజల జీవితాన్ని ప్రతిబింబించే నవలలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వామపక్ష భావాలు గల్గిన చిత్రాలు నిర్మించాలంటే సమాజ స్థాయిలో పరిశోధన జరగాలి. జీవితాన్ని ప్రతిబింబించే నవలలు, హృదయాన్ని కదిలించే శైలి, శిల్పంతో వచ్చినపుడు తిరిగి అభ్యుదయ భావాలకు ప్రాముఖ్యం ఏర్పడుతుంది. 1970 నుండి 72 వరకు విడుదలైన, వామపక్ష భావాలు గలిగి, దోపిడీని చిత్రించిన చిత్రాలయిన "ప్రజానాయకుడు" "మంచి రోజులువచ్చాయి" విజయవంతమయ్యాయని చెప్పలేం. అందువలన వామపక్ష భావాలుగలిగిన సాహిత్యం రావాల్సిన ఆవశ్యకత వలన చిత్రాల దృష్ట్యావేకాదు సంఘ దృష్ట్యా కావాలి.

ప్రజలను చైతన్య వంతులుగాజేసి, పోరాటానికి సన్నద్ధులుగా చేసే సాహిత్యం 1905 నుండి 1917 వరకు రష్యాలో లాగ గోర్కీ ప్రభావంతో వచ్చిన విధంగా, ఈనాడు వాతావరణం విశాలాంధ్రలాంటి పత్రికలు సృష్టించాల్సి ఉంటుంది.

మధ్య తరగతి వారు రోజు రోజుకీ ఒక విచిత్రమైన పద్ధతిలో వారి వారి ఆర్థిక స్తోమత ప్రకారం నిర్ణయించుకొన్న ప్రోగ్రాం ప్రకారం బిజీగా జీవిస్తున్నారు. జీవిత వేగం వలన వెద్దుకొనే ప్రతిదీ అనుకరణవలననే అయిపోతుంది. సామాన్యుడు ఆకర్షించబడేది స్టేటస్ సింబల్స్, వాటి ఆకర్షణవలననే, నీతులు చెప్పే వాళ్ళ మధ్య జీవిస్తూ, బలహీనతలకు లోనవుతారు. ఒకరు మంచిగా భావించేదానిని ఇతర వర్గాలు చెడుగా భావించవచ్చు. నాగరికత పోకళ్ళు, జీవన విధానం, ఫాషను, ఆడంబరాలు, పెళ్ళి జీవనం, కుటుంబాలలో స్వాతంత్ర్య జీవనం (ఎవరికి వారే అన్నటులుగా) వలన జీవితాన్ని నిర్లిప్తతతో పరిశీలించే అవకాశం దొరకకుండా పోయింది.

యువతరం 'కీ' ఇవ్వబడిన స్ప్రింగు లాగా పనిచేస్తూ, వారి వారి శాఖలలో అభివృద్ధి సాధిస్తారు. కాని వారు కూడా దైనందిన జీవితంలోని ఆకర్షణలు, జిగేలు మనిపించే ఆర్భాటాలను చూచి, చిత్తయిపోతారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆధునిక నాగరికతలోని ఆకర్షణలకు ప్రజలు వేలం వెర్రిగా లొంగిపోవటం, లేక ఆ వేగానికి పద్దుకు పోవటంలోనే మామూలు వ్యక్తుల కాలం వృధా అయిపోతుంది.

ఇలాంటి ఆకర్షణలను పెంపొందించటంలో బలమైన వ్యాపారశక్తి పనిచేస్తుంది. ప్రకటనలు ఎంతో ఆకర్షిస్తాయి. ఈ లాంటి పరిస్థితిని సామాన్యులు అర్థం చేసుకునేలాగు చేయాలంటే శ్రామిక వర్గం, అభ్యుదయ సాహిత్యం ఎంత బలమైన శిల్పం కావాలో వేరేవివరించ నక్కరలేదు, అంతేకాదు. ఈనాటి వ్యవస్థ సృష్టించే ఆకర్షణల మధ్య నివసించుచూ పెద్ద స్థాయి హోటళ్ళలో కాలంగడిపేవారు (మధ్య తరగతి వారు కాదియుండి) భారత దేశంలోనూటికి 30మంది రోజుకు0.75పైసలలో జీవిస్తున్న వారి జీవితాన్ని వూహించేటట్లు, వారి దుర్భరమైన బ్రతుకులతో [illegible] మానవతాదృష్టి కలుగజేసేటట్లు చేయటంకోసం ఎంత కృషిచేయాలో వేరే వివరించ నక్కరలేదు.

ఫిలిం పరిశ్రమలో పనివారలు

విజయవాడలో సినీ ఎంప్లాయిస్ యూనియన్ 1952 లో పనివారు పరిస్థితి గురించి మెమోరాండాలు ఇచ్చినారు.

1961 లో సినీ ఎంప్లాయీస్ జీవన పరిస్థితులపై శ్రీమతి పి. విజయలక్ష్మి పరిశోధన కావించారు. 1962 లో ప్రదర్శన శాలలో పనివారలకు మినిమమ్ వేజెస్ నిర్ణయించారు.

1971 లో తిరిగి రివిజు చేశారు.

1972 లో తిరిగి పనివారల స్థితిగతులపై శ్రీ శేషగిరిరావు పరిశోధన గావించారు.

1973 లో పంపిణీ సంస్థలలో మినిమమ్ వేజెస్ కమిటీ దర్యాప్తు చేసింది ఇండియన్ లేబర్‌స్టాయిని మించి జీవన వేతనం నిర్ణయించవలసిందిగా పనివారలు మెమోరాండం సమర్పించారు. అంతేకాదు. దినసరి జీతాలతోను ప్రదర్శనలిచ్చే బేటాలతోను కాంట్రాక్టు పనివారలలాగా పనిపెట్టుకొనుచున్న పంపిణీ సంస్థలలోని రిప్రజెంటేటివ్‌లకు సెక్యూరిటీ కావాలని, నెలసరి జీతాలు, గ్రాట్యుయిటీలు, ప్రావిడెంటుఫండు వంటి సౌకర్యాలతో వీలు కలిగించాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు. వారికి నెలసరి జీతాలు ఏర్పాటుచేసే వీలుకడ కలిగించాలని అందరూ మూలంగా అంగీకరించారుకాని, ఫిలింపరిశ్రమ ప్రారంభమైనది 42 సం॥గా వారి [illegible] ప్రదర్శనలిచ్చే బేటాలతో జీవించవస్సట్లుగా బేటాలను పెంచటం తప్ప నెలసరి జీతాలుఇచ్చి అభివృద్ధి పర్చటంలనుండి లేక మెరుగుపర్చటం అనేదిజరగలేదని యాజమాన్యం గుర్తించవలసి తెలుస్తోంది.

విశాలాంధ్ర తొలి దిన పత్రిక

విజయవాడలో ప్రప్రథమంగా 1952 లో ప్రారంభించి తొలి దిన పత్రిక అనే చెప్పాలి. అంతకుముందు ఒకటి రెండు దినపత్రికలు వెల్లి విలిసించినా అవి కొద్దికాలం మాత్రమే మనగలిగాయి.



బుక్ సెక్షన్

---

21 సంవత్సరాలుగా విశాలాంధ్ర కృషి

(1 వ పేజీ తరువాయి)

కైనా ఈ వ్యవసాయ సంస్కరణలను తీసుకొనిరావడంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పాలకులు విఫలమయ్యారు. ఎన్ని మంత్రివర్గాలు మారినా, ఎందరు ముఖ్యమంత్రులు వచ్చినా ఆంధ్రప్రదేశ్ లో విప్లవాత్మకమైన భూ సంస్కరణలు అమలు జరుగ లేదు. ఫలితంగా తెలుగు ప్రజలలో అత్యధిక సంఖ్యాకులైన గ్రామీణ పేదప్రజలు, పేద రైతులు, వ్యవసాయ కార్మికులు కనీస జీవన ప్రమాణాలకంటే కనాకష్టమైన అంధకార బంధురమైన, దుర్భర జీవిత పరిస్థితులలో ఉండిపోయారు. తెలుగు ప్రజా జీవితంలో తెలుగు జాతి సమైక్యమైన ఫలితంగా రావలసిన [illegible] తొంగి చూడలేదు.

కాంగ్రెస్ పాలకులుతెచ్చిన సస్యవిప్లవం గ్రామీణ ధనాఢ్యవర్గాల పట్టును ఆర్థిక ప్రాబల్యాన్ని పెంచింది, ఆర్థిక అసమానత్వాలను పెంచింది. నడమంత్రపుసిరి వర్గాన్ని సృష్టించింది. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా ఈ వర్గానికి రాజకీయాధికారం పంచి, గ్రామీణ ప్రజా జీవితంలో మరింత నిరంకుశ పెత్తనాన్ని, దౌర్జన్య కాండను, పీడనను పెంచింది. బలహీన వర్గాలపై మరింత దారుణ కృత్యాలు ప్రబలిపోయాయి. కందికర్లలో హరిజన బాలుని సజీవ దహనం లాంటి ఘటనలు పెచ్చు పెరిగాయి.

ఈ వైఫల్యాల దారుణ ఫలితాలను విశాలాంధ్ర ఎన్నటికప్పుడు బహిర్గతం చేస్తూ వచ్చింది.

పారిశ్రామికీకరణలో వైఫల్యం

వ్యవసాయ సంబంధాలలో ఉత్తేజకరమైన సమూలమైన సంస్కరణలు రాని దుష్ఫలితం రాష్ట్ర పారిశ్రామికీకరణ పైకూడా పడింది. ఆహార ధాన్యాల పారిశ్రామిక ముడిసరుకుల ఉత్పత్తి పెరిగి అందలి అదనపు సంపద పారిశ్రామిక పెట్టుబడిగా రూపొందక పోవడంవలన, పరిశ్రమల స్థాపనకు రాష్ట్రంలో అవసరమైన విద్యుచ్ఛక్తి, రవాణా, నీటిసరఫరా మొదలగు ప్రాతిపదిక (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) వ్యవస్థలను సంసిద్ధపరచక పోవడంవల్ల పరిశ్రమల స్థాపనకు అవసరమైన పరిపాలనా సంబంధమైన సౌకర్యాలు. సహాయాలు ఇవ్వడంలో క్షమించరాని తాత్సారం అలక్ష్యం పాలకులు ప్రదర్శించడంవలన ప్రభుత్వరంగంలో భారీ, కీలక పరిశ్రమలను నెలకొల్పేటట్లు కేంద్రంపై ఒత్తిడి చేయలేకపోవడంవల్ల రాష్ట్ర పారిశ్రామికీకరణలో 16 సంవత్సరాల కాంగ్రెసుపాలన విఫలమైంది.

ప్రభుత్వరంగంలో ఉన్న కొద్ది పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహించక దివాళా తీయించి చివరకు బిర్లాలు, సోమానీలు మొదలైన గుత్తపెట్టుబడిదారీవర్గాలకు ధారాదత్తం చేయడంద్వారా రాష్ట్రపారిశ్రామికీకరణకు కాంగ్రెస్ పాలకవర్గం మరింత ద్రోహం చేసింది.

రాష్ట్ర పారిశ్రామికీకరణకు అవసరమైన ఖనిజ సంపత్తి ఆధారంగా ఉన్నప్పటికి అన్నీఉన్నా అల్లుడి నోట్లో శని అన్నసామెతగా తయారైంది.

అన్ని రంగాలలోను ప్రతిష్టంభన

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో రావలసిన అభివృద్ధికర పరిణామాలు ఎప్పుడైతే రాలేదో, రాష్ట్రంలో నిరుద్యోగం పెచ్చు పెరిగిపోయింది. పట్టణ విద్యాధికుల్లో, గ్రామీణ యువకులలో లక్షల కొలది నిరుద్యోగులు తయారయ్యారు. విద్య, విజ్ఞాన సాంస్కృతిక రంగాలలో వైద్యం, ఆరోగ్యం రవాణా [illegible] రంగాలలో అభివృద్ధి ఆగిపోయింది. అదనపు అవకాశాలులేవు. అభివృద్ధి ప్రణాళికలకు ఆర్థిక కేటాయింపులు ఆ ఏటి కాయేటు మందగించి పోయాయి. ఈ అన్ని రంగాలలో అభివృద్ధి స్తంభించిపోయింది. [illegible], అధికధరలు, ఆహార కొరతలు అతివృష్టి అనావృష్టి దుష్ఫలితాలు మాత్రం పెరిగిపోయాయి.

ప్రాంతీయ విభేదాలకు మూలం

రాష్ట్ర పురోభివృద్ధిలో వచ్చిన ఈతీవ్ర ప్రతిష్టంభన తత్ఫలితమైన తీవ్ర నిరుద్యోగం మరొక విపత్కర పరిణామానికి దారితీసింది. రాష్ట్రంలో అదివరకే అభివృద్ధిలో అసమానతలు కొనసాగుతున్నాయి. రాయలసీమ నిరంతరం కరువుకాటకాలతో యమయాతనలు పడుతూంది తెలంగాణాలో తలపెట్టిన పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం వెనుకబడింది. దీనికితోడు కొత్తగా రూపొందిన మధ్యతరగతి విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఏర్పడడంతో తెలంగాణా ప్రాంతంలో తీవ్ర అసంతృప్తి వ్యాపించింది. ఈ అసంతృప్తికర పరిస్థితులు చివరకు రాష్ట్రంలో ప్రాంతీయ తత్వాలు తలయెత్తడానికి కారణమైంది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు జరిగిన ఒప్పందాలు, హామీలు సక్రమంగా అమలు జరుపని కారణాలతోడై ఆంధ్రా తెలంగాణా విభేదాలు తలెత్తాయి. ఈ పరిస్థితులను స్వార్థపరులు, రాజకీయ నాయకులు వినియోగించుకొని ప్రజలను తప్పుదోవల్లోకి యీడ్చి 1969 లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని లేవదీశారు. ముల్కీ నిబంధనల సమస్యపై 1972-73 లో ప్రత్యేకాంధ్ర ఉద్యమం తలెత్తింది.

పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా దుష్ఫలితం

ఆంధ్రప్రదేశ్ పురోగమనం స్తంభించి [illegible]వికి, ప్రాంతీయ విభేదాలు ఏర్పడటానికి దారితీసిన పరిణామాలు మొత్తంగా భారత దేశంలో జరుగుతున్న పరిణామాల భిన్నమైనవికావు అందులో అంతర్భాగమే.

ఆ విధంగా వెనుకబడిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశమొత్తంలో జరిగిన పారిశ్రామికోత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ వాటా 1961 లో 2.63 శాతం. కాగా 1969-70 లో ఆ వాటా 4.54 కు మాత్రమే పెరిగింది.

పెట్టుబడిదారీ అభివృద్ధిపంథా దుర్లక్షణాలవలన దేశంలో ప్రాంతీయ అసమానతలు, తీవ్రనిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, ఆహార కొరత, ఒకవైపున ఏర్పడ్డాయి. కొద్దిమంది చేతుల్లో అంతులేని సంపద భోగభాగ్యాలు, కోట్లాది గుత్తధనం మరొక వైపున కేంద్రీకృతమయ్యాయి.

పెట్టుబడిదారీ పంథాకు వ్యతిరేకంగా ప్రజావెల్లువ

కాంగ్రెస్ పాలకవర్గం అనుసరించిన ఈ పెట్టుబడిదారీ పంథానుండి పెట్టుబడిదారీయేతర పంథాకు దేశాన్ని మళ్ళించడానికి మితవాద రాజకీయ పంథానుండి వామపక్ష దిశగా మొగ్గు సాధించడానికి కమ్యూనిస్టుపార్టీ, తదితర వామపక్ష ప్రజాతంత్ర శక్తులు దేశ వ్యాపితంగా అనేక సమరశీల ప్రజా పోరాటాలు జరిపాయి, ఈ పోరాటాలన్నింటిని ఉత్తేజితం చేయడానికి విశాలాంధ్ర పత్రిక కృషిచేసింది.

దేశ రాజకీయ రంగంలో మౌలికమైన మార్పు తెచ్చిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఎన్నిక సమయంలో మితవాద శక్తులకు వ్యతిరేకంగా విశాలాంధ్ర సాగించిన పోరాటాన్ని తెలిపే పత్రికా ఫైలును హైదరాబాద్‌లో శ్రీ గిరికి బహూకరిస్తున్న వ్యాసరచయిత

1963లో ఢిల్లీకి మహా విజ్ఞాపన యాత్ర, 1964లో మహా ప్రదర్శనలు దేశంలో తీసుకురావలసిన మౌలిక ఆర్థిక సామాజిక మార్పులను పార్లమెంటుదృష్టికి దేశప్రజల దృష్టికి తెచ్చాయి 1965-67 మధ్య భారత కార్మికవర్గం మధ్యతరగతి ఉద్యోగులు పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడీకి అధిక ధరలకు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన బంద్ ఉద్యమాలు, సమ్మె పోరాటాలు జరిపారు, భారత విద్యార్థి యువజన లోకంలో అసంతృప్తిసమ్మెరూపంలో కట్టలు తెగిప్రవహించింది.

ఈప్రజాపోరాటవెల్లువ ఫలితంగా 1967 ఎన్నికలలో కాంగ్రెస్ రాజకీయ గుత్తాధిపత్యాన్ని బద్దలుకొట్టి అత్యధిక సంఖ్యాక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు వామపక్ష ఐక్యసంఘటన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి.

పెట్టుబడిదారీ పంథాకు వ్యతిరేకంగా వచ్చినప్రజావెల్లువ కాంగ్రెస్‌పాలకవర్గంలో రాజకీయ విభజనకు దారితీసింది. 1969 లో కాంగ్రెస్ చీలిపోయింది. మురార్జీ పతనం. బాంకుల జాతీయకరణ, రాష్ట్రపతి గిరి ఎన్నికలో ప్రతిపక్ష దుష్టకూటమి ఓటమితో దేశాన్ని మితవాదంవైపు మళ్ళించాలన్న అభివృద్ధి నిరోధకశక్తుల కుట్రవిఫలమైంది.

దేశరాజకీయ జీవితంలో శ్రీగిరిఎన్నిక ఒక మూలమలుపు తెచ్చింది. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు రాజ్యాంగంలో అభివృద్ధికర మార్పులు, 1971 లో పార్లమెంటు మధ్యంతర ఎన్నికలలో మౌలిక ఆర్థిక సామాజిక మార్పులకై ప్రజలతీర్పు ఈ పరిణామాలన్నీ దేశాన్ని వామపక్షదిశగా మళ్ళించడానికి దోహదం చేశాయి.

సమరశీల ప్రజా పోరాటాలు

ఈ ప్రజాతంత్ర వెల్లువను మరింత సమరశీల ప్రజాపోరాటాలద్వారా ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెసులోని అభివృద్ధికర శక్తులతోసహా దేశంలోని వామపక్ష ప్రజాతంత్ర వాదులందరూ సమైక్యంగావాలని కమ్యూనిస్టుపార్టీ పిలుపు యిచ్చింది.

విశాలాంధ్ర దినపత్రిక దేశంలో జరిగిన యీ మహత్తర రాజకీయ పరిణామాలను బలపరిచి వామపక్షదిశగా దేశాన్ని ముందుకు తీసుకొనిపోవడంలో ఎంతగానో కృషి చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ఉద్యమాలు

1963 లో యావదాంధ్రదేశాన్ని ఉత్తేజపరచిన వ్యవసాయ విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన చారిత్రాత్మకమైన కూలిదండు యాత్ర జరిగింది. 10 వేలమంది వ్యవసాయ కార్మికులు, భూమిలేని, గ్రామీణ పేదప్రజలు రాజధాని హైదరాబాద్‌లో జరిపిన కూలి దండు ప్రదర్శన ఆంధ్ర ప్రజాతంత్ర విప్లవోద్యమంలో ఒక మహత్తర ఘట్టమని చెప్పవచ్చు.

1955 ఎన్నికల ఓటమి తరువాత, 1964లో చీలికతరువాతకమ్యూనిస్టుఉద్యమం బలహీనమైన స్థితిలో తిరిగి రాష్ట్రంలో పీడిత ప్రజలకు ఆశాజ్యోతిగా వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు మహోత్తేజకరంగా యీ కూలి దండు యాత్ర జరిగింది.

1965 సెప్టెంబరులో ఆహార సమస్యపై ఆంధ్రరాష్ట్ర వ్యాపిత ఆందోళన, సత్యాగ్రహం, అఖిలపక్ష సభలు జరిగాయి.

1967-68 లో 50 వేలమంది రైతాంగం పాల్గొన్న అధిక శిస్తు వ్యతిరేకోద్యమం ఆంధ్ర రైతాంగాన్ని తిరిగి పెద్ద యెత్తున సమీకరించింది.

1969 లో 15 జిల్లాల్లో లక్ష ఎకరాల బంజరు భూముల ఆక్రమణ పోరాటం తెలుగు దేశం నలు మూలలా గ్రామీణ పేద ప్రజలను వ్యవసాయ కార్మికులను బ్రహ్మాండంగా కదిలించింది. భూము లాక్రమించి, పంటలు పండించిన బంజరు భూములకు పట్టాలివ్వాలని 65 కేంద్రాలలో 62 వేలమంది సామూహిక పికెటింగ్ జరిపారు.

1970 లో మూడు నెలల పాటు యావద్దేశాన్ని కదిలించిన భూ ఆక్రమణోద్యమ పోరాటంలో భాగంగా, మన రాష్ట్రంలో ప్రభుత్వ బంజర్లను, భూస్వాముల అధీనంలో ఉన్న బంజర్లను ఆక్రమించే మహత్తర పోరాటం జరిగింది. 1 లక్ష 15 వేల ఎకరాల ఆక్రమణ జరిగింది.

బ్యాంకు ద్రవ్యాన్ని వ్యవసాయ రంగానికి మళ్ళించాలని, రైతాంగానికి ఇతోధిక రుణ సౌకర్యం కల్గించాలని 1970 లో రాష్ట్ర వ్యాపితంగా బ్యాంకుల ఘెరావో ఉద్యమం సాగింది.

1972 జూలైలో రాష్ట్రంలో తీవ్ర భూ సంస్కరణలు కోరుతూ కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్‌పార్టీల సంయుక్తఆధ్వర్యాన రాజధాని హైదరాబాదులో లక్షమంది వ్యవసాయ కార్మికులు,పేద రైతులు, జైత్రయాత్ర జరిగింది.

నిరుద్యోగానికి, అధిక ధరలకు వ్యతిరేకంగా

1966 అక్టోబరు, నవంబరు మాసాలలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకై సాగిన మహోద్యమంలో ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల విద్యార్థులు, యువకులు, యావన్మందిప్రజలు పాల్గొన్నారు, 30 మందికి పైగా ప్రాణార్పించారు. కమ్యూనిస్టు శాసన సభ్యులు ఈ పోరాట సందర్భంలో రాజీనామా లిచ్చారు. నవంబరు రెండవ తేదీన ఆంధ్రప్రదేశ్ బంద్ జరిగింది,

1966 లోనే వేతనాల పెంపుదల, రిట్రెంచిమెంటు, అధికధరల సమస్యంపై ఆర్. టి. సి. కార్మికుల పోరాటాలు. ఎన్. జి. వోలు, సింగరేణి బొగ్గుగని కార్మికులు, రాజమండ్రి పేపర్‌మిల్లు కార్మికులు, ఆల్విన్, నిర్మల్, తిరుపతి కాటన్‌మిల్లు కార్మికులు, శ్రీశైలం ప్రాజెక్టు పనివారు బ్రహ్మాండమైన పోరాటాలు జరిపారు.

1969 లో నిరుద్యోగానికి వ్యతిరేకంగా విద్యార్థులు, నిరుద్యోగ యువజనులు రాష్ట్ర వ్యాపితంగాఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలఎదుట, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పెద్దయెత్తున పికెటింగ్ జరిపారు.

1971 లో 56 రోజులు రాష్ట్రప్రభుత్వోద్యోగులు సాగించిన పోరాటం రాష్ట్రంలో మధ్య తరగతి ఉద్యోగులకు - కార్మిక వర్గానికి మధ్య సంఘీభావాన్ని పెంపొందించింది

ట్రేడ్‌యూనియన్ హక్కులను హరించడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకొని వచ్చిన పారిశ్రామిక సంబంధాల బ్లాక్ బిల్లును వెనక్కుకొట్టటంలో ఆంధ్ర కార్మికవర్గం విజయోపేతమైన పోరాటాన్ని నడిపింది.

ప్రజోద్యమాల ఫలితంగా ప్రగతిశీల చర్యలు

మౌలిక ఆర్థిక, సామాజిక మార్పుల కోసం 1971 పార్లమెంటు మధ్యంతర ఎన్నికలలోను, 1972 శాసనసభ ఎన్నికల్లోను ప్రజలుయిచ్చినతీర్పు, దేశవ్యాపితంగాజరిగిన సమరశీల ప్రజాపోరాటాల ఫలితంగాకాంగ్రెస్ పాలకవర్గం. భూగరిష్ఠ పరిమితి తగ్గింపు పట్టణ ఆస్తుల పరిమితి విధింపు, బొగ్గు గనుల జాతీయకరణ, ఆహార ధాన్యాల టోకు వ్యాపారం జాతీయకరణ తదితర అభివృద్ధికర చర్యలను తీసుకోక తప్పలేదు. ఈ చర్యల అమలుకు కాంగ్రెస్‌లో తిరిగి రాజకీయ సంఘర్షణ కొనసాగింది.

ఈ పోరాటాల ఫలితంగానే ఆంధ్రలో భూ గరిష్ట పరిమితి తగ్గింపు బిల్లు ఆమోదింప బడింది. వందలాది భూస్వాములు తమ భూములు రక్షించుకోడానికి కోర్టులకు వెళ్ళి నిషేధ ఆజ్ఞలు పొందారు. దత్తతులు చేశారు. పట్టణ ఆస్తుల అన్యాక్రాంతం నిషేధ ఆర్డినెన్సుకూడా ప్రజాందోళన ఫలితంగానే జారీ చేయబడింది. కాంగ్రెస్‌వాదులు కూడా కమ్యూనిస్టుపార్టీతో కలిసి భూ సంస్కరణలకై ప్రదర్శనలు జరుపడానికి ముందుకు వచ్చారు.

కాంగ్రెస్ లోపల వెలుపలగల వామపక్ష ప్రజాతంత్ర శక్తుల మధ్య ఐక్యతకు ఇది చిహ్నం.

దేశ అంతర్గత పరిస్థితిలో ఈ అభివృద్ధికర పరిణామాలతోబాటు బంగ్లాదేశ్ విముక్తి పోరాటం, భారత సైన్యం పాత్ర, భారత- సోవియట్ స్నేహ సహకార ఒప్పందం, అమెరికా సప్తమ నౌకా దళానికి సవాలుగా సోవియట్ నౌకాదళం రాక- చివరకు బంగ్లాదేశ్ అవతరణ, భారత ఉపఖండంలో సామ్రాజ్య వ్యతిరేక ప్రజాతంత్ర వెల్లువను తీసుకొనివచ్చాయి. అమెరికా నయా వలస వాద ఎత్తుగడ భగ్నమయ్యాయి.

అమెరికా సామ్రాజ్యవాదులకు, చైనా పిడివాదులకు వంతపలికే మితవాద ప్రతీప శక్తులకు, అతివాద దుందుడుకు శక్తులకు వారి విధానాలకు ఓటమి సంభవించింది.

ఈ అభివృద్ధికర పరిణామాలన్నింటిని విశాలాంధ్ర ప్రతిబింబించింది.

ప్రతీపశక్తుల విప్లవ ప్రతీఘాతదాడి

దేశంలో విజృంభించుచున్న ప్రజాతంత్ర వెల్లువను, వామపక్ష దిశగా సాగుచున్న రాజకీయ పరిణామాలను భారత ఉపఖండంలో పరిణామాలను చూసిన సామ్రాజ్యవాద అనుకూల, గుత్తపెట్టుబడిదారీ, భూస్వామ్యవర్గాలు, వారి రాజకీయ ప్రతినిధులైన మితవాద, మతవాద ప్రతీప శక్తులు స్వతంత్ర, సిండికేట్, జనసంఘాలు ఈ ప్రజాతంత్ర వెల్లువను అడ్డంకొట్టడానికి - తిరోగమింప చేయడానికి విప్లవ ప్రతీఘాత దాడిని ప్రారంభించాయి.

ఆహారకొరత, నిరుద్యోగం, అధికధరలు మున్నగు సమస్యలపై ప్రజల అసంతృప్తిని ప్రక్క దోవలకు మళ్ళించడానికి సమైక్య ప్రజా పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి, కుల, మత, భాషా వివాదాలను ప్రాంతీయ తత్వాలను, రెచ్చగొట్టడానికి ఈ ప్రతీపశక్తులు కుట్రపన్నాయి.

అస్సాంలో భాషా సమస్య, దానితో బెంగాలీ - అస్సాం జాతి విద్వేషాలను, ఒరిస్సాలో బెంగాల్ - ఒరియా ద్వేషాలను అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్ర - తెలంగాణా విద్వేషాలను రెచ్చగొట్టడం మొదలు పెట్టారు. జనసంఘ్ రాష్ట్రాల పునర్విభజనకు బాహాటంగాపిలుపు యిచ్చింది. 1969 లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమంవలెనే ముల్కీ సమస్యపై ఆంధ్ర-తెలంగాణా విద్వేషాలను రెచ్చగొట్టి జనసంఘ్, స్వతంత్ర, సిండికేటు, కాంగ్రెస్‌లోని ముఠా రాజకీయ నాయకులు కుమ్మక్కైచివరకు యావదాంధ్ర ప్రదేశ్‌ను అల్లకల్లోలంలో ముంచిన వేర్పాటుఉద్యమాన్ని లేవదీశారు. ఆరు నెలలుసాగినఅంతులేని విధ్వంసకాండ,దహనకాండలతో తెలుగు జాతి సమైక్యత నాశనం చేయడానికి తల పడారు. విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు కూడా యీ ప్రాంతీయతత్వాల వలలో పడి పోయారు.

దేశంలోను, రాష్ట్రంలోను మౌలిక ఆర్థిక సంస్కరణలకు, ప్రజాతంత్ర పురోగమనానికి వ్యతిరేకంగా ప్రతీపశక్తుల విప్లవ ప్రతీఘాత దాడిగా దీనిని బహిర్గతం చేసినందుకుయీదుష్టశక్తులుకమ్యూనిస్టుపార్టీపైన,విశాలాంధ్రపైనతమవిషాన్నికక్కాయి. పార్టీని, పత్రికను నాశనం చేయడానికి రీచ్‌స్టాగ్ దహనకాండను పోలిన ఫాసిస్టు ఎత్తుగడలను సాగించాయి.

కాని ఆంధ్రప్రదేశ్‌లోని పీడిత ప్రజానీకం, కార్మికులు, కర్షకులు, కాంగ్రెస్ లోపల వెలుపలగల వామపక్ష, అభివృద్ధికరవాదులు, సమైక్యవాదులు, ఈసమైక్యతా శక్తుల ఏకైక వాణిగా విశాలాంధ్ర పత్రిక ఈ వేర్పాటు ఉద్యమ ఫాసిస్టు దాడిని తట్టుకొని నిలబడినవి. రాష్ట్రంలో సమైక్యతా శక్తులు తిరిగి పేరు పుంజుకున్నాయి.

ఆంధ్రా-తెలంగాణా ప్రజలను వేరు చేయడానికి, రాష్ట్రాన్ని రెండు మూడు ముక్కలు చేయడానికి జరిగిన విపత్కరమైనకుట్ర విఫలమైంది.

తిరిగి పీడిత ప్రజా ఉద్యమాలను ప్రారంభించడానికి, మౌలిక ఆర్థిక సామాజిక మార్పులకై ప్రజాతంత్ర ఉద్యమాన్ని సాగించడానికి, విశాలాంధ్ర తన లక్ష్యంగా పెట్టుకొన్న ప్రజా రాజ్యం సాధన దిశగా పురోగమించడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఈ అనుకూల పరిస్థితులను వినియోగించుకొని తన ఆశయ సాధనకు ఈ 22వ జన్మదినోత్సవ సంవత్సరంలో విశాలాంధ్ర పునరంకితం మవుతూంది.



యిద్దరు కలసిన ఆ ఒడ్డికలో
ఇంద్రధనస్సే విరిసింది.....
ఏడురంగుల ముగ్గులు వేసి
నింగీ నేలను కలిపింది......

సురేష్ మూవీస్

జీవనతరంగాలు

నిర్మాత: డి.రామానాయుడు



నేడే విడుదల!
ఉదయం ఆటతో...

అశోక్‌కుమార్
అనుపమ
విశాల్ ఆనంద్
ఫరియాల్
జయశ్రీ.T. &
హెలెన్ in

విజయవాడ: ఊర్వశి 70MM A.C.
వైజాగ్: చిత్రాలయ మ్యాట్నీతో

టాక్సీ డ్రైవర్
ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: మహ్మద్ హుస్సేన్
సంగీతం: O.P. నయ్యర్
శ్రీ బాలాజీ రిలీజ్

అతిత్వరలో!
రాకెట్ కంటే
వేగంగా నడిచే
క్రయింథ్రిల్లర్!

జయభాదురి
అమితాబ్‌బచన్
పెళ్ళికానుక!

ప్రకాష్ మెహ్రాస్...

జంజీర్
ఈస్ట్‌మన్ కలర్

దర్శక-నిర్మాత: ప్రకాష్ మెహ్రా
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
శ్రీ విజయలక్ష్మి రిలీజ్



హేమమాలిని..రేఖా..
రాజేంద్రకుమార్....
ప్రేమ్‌నాథ్ &
రాజేంద్రకుమార్

జూన్ 29 విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!

స్మిత సమర్పించు శంకర్ మూవీస్

గోరా ఔర్ కాలా
ఈస్ట్‌మన్ కలర్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: నరేష్‌కుమార్

రాజశ్రీ పిక్చర్స్
ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్



నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!

శ్రీ ప్రేమ్‌జిత్
కారవాన్ నిర్మాతల
మ్యూజికల్ హిట్
చిత్రం!

విజయవాడ శేష్‌మహల్ A/c
గుంటూరు రంగమహల్
రాజమండ్రి అప్సర

సంజీవకుమార్
జయబాధురి
హెలెన్
in **Anamika**
(GIRL WITHOUT A NAME)

T.V. ఫిలింస్ సమర్పించు

అనామిక
ఈస్ట్‌మన్ కలర్

జయబాధురి ఈ చిత్రంలో ఉన్నంత అందంగా
మరియే చిత్రంలోనూ లేదు.......
సంజీవకుమార్ ప్రత్యేక నటన
సెక్స్‌డాన్సర్ హెలెన్ మైమరపించే నృత్యాలు

నిర్మాత: తాహిర్ హుస్సేన్
సంగీతం: R.D. బర్మన్

ఆంధ్ర: రామకృష్ణా ఫిలింస్
సీడెడ్: శ్రీ వాలాజీ పిక్చర్స్



అల్లు రామలింగయ్య అల్లాడాక అల్లిబిల్లి
పాలలాంటి మల్లెలాంటి కాంచనభీతిల్లి
దేవుడులాంటి కృష్ణ నెన్నో శూలనాడింది
వివరాలకు మళ్ళీ మళ్ళీ మీరు చూడండి

గిరి శంకర్ పిక్చర్స్
తల్లీ కొడుకులు

ఆంధ్ర: తారకరామా



గృహమే గుడిగా- భర్తే దైవంగా భావించాను!
నా ఇల్లు నరకమయింది- నా భర్త నన్ను
మోసం చేశాడు!

జ్యోతి

తప్పక చూడవలసిన
చిత్రం!
శ్రీధర్ ప్రొడక్షన్స్
కానుక!

నిర్మాతలు: సూర్యచంద్రరావు, గిరిబాబు
దర్శకత్వం: కె.యస్. ప్రకాశరావు

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

విశాలాంధ్ర
22 వ జన్మదినోత్సవ సందర్భంగా
పాఠకులకు
ఏజెంట్లకు
ప్రకటనకర్తలకు
హార్దికాభినందన లందజేస్తున్నాం

విశాలాంధ్ర విజ్ఞాన సమితి

రజతోత్సవం నుంచి - వజ్రోత్సవం వరకూ
నిరాఘాటంగా అభ్యుదయ పథాన పురోగమించా
లని, విశాలాంధ్ర సువిశాలం కావాలని
శుభాకాంక్షలు తెలుపుతూ

**ఇండియా
బ్లాక్ మేకర్స్**
గాంధీనగర్
విజయవాడ-3

ఫోన్
7
2
2
9
5



శుభాకాంక్షలు!

పీడిత ప్రజల వాణిగా, ఎన్నో క్లిష్ట సమయాలలో తెలుగు జాతికి నమ్మదగ్గ మిత్రుడుగా ప్రసిద్ధికెక్కిన "విశాలాంధ్ర" దినపత్రిక 22 వ వార్షికోత్సవం సందర్భంగా మా హృదయ పూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నాం! ఈ మహోన్నత బాధ్యతను కలకాలం నిర్వహించేందుకు యింకా ఎన్నో యిలాంటి వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం!

ఇట్లు
ఉషశ్రీ ప్రొడక్షన్స్
పుష్పాంజలి ప్రొడక్షన్స్
సాంధ్యశ్రీ ప్రొడక్షన్స్

నిర్మాణంలోవున్న చిత్రం
సాంధ్యశ్రీ ప్రొడక్షన్స్ వారి
మనువు-మనసు
నిర్మాత: పి.త్రినాధరావు. దర్శకత్వం: పి.చిన్నపరెడ్డి M.Sc.,

మద్రాసు
20-6-73



14
వ.వారం

మీ ఆదరణతో
శతదినోత్సవానికి
ముందుకొస్తున్నారు!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

తాత-మనవడు

నిర్మాత
కె. రాఘవ

కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
దాసరి నారాయణరావు

సంగీతం: రమేష్‌నాయుడు

పంపిణీ: ఆంధ్ర: తారకరామా నైజాం: నవభారత్ సీడెడ్: శ్రీ తారకరామా

మైసూరు విఠల్ మూవీస్

THARAKARAMA

దినపత్రికలో యిరవయ్యేళ్లు

ప్రజల మనోభావాలను ప్రతిబింబించడం తీర్చిదిద్దడం దినపత్రికల ప్రాథమిక కామీ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నామనే సంతృప్తి పాత్రికేయులు అందరకూ ఎంతో కొంత ఉంటుంది.

ఎంతో కొంత అనటానికి కారణమేమంటే ఇతర దినపత్రికలలో పత్రికాధిపతులకు పాత్రికేయులకు మధ్య అగడ్త ఒకటుంది. పత్రిక పాలసీ నిర్ణయించేవారొకరు, అను నిత్యము దానిని అమలుజరిపేవారు మరొకరు. వారికి పత్రిక పాలసీతో ఐక్యం ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

విశాలాంధ్ర దినపత్రిక విషయంలో పరిస్థితులు ఇందుకు పూర్తిగా భిన్నం. ఇందులోని పాత్రికేయులు, ఆరంభంనుండి ఈనాటివరకు, ఇక ముందు కూడా పత్రికా రచన కేవలం వృత్తిగా చేపట్టినవారు కాదు, విశాలాంధ్ర పత్రికా నిర్వహణ బాధ్యత, ప్రజా సేవలో ఒక భాగంగా, ప్రజా విప్లవోద్యమములో చేసే కర్తవ్యంగా భావించేవారు.

కనుకనే విశాలాంధ్రలో పత్రికాధిపతులు పాత్రికేయులు ఉభయులూ ఏక లక్ష్య దీక్షితులే.

ఇంత చేసినా, ప్రజా హృదయాన్ని, పసిగట్టడం, అంచనా వేయడం అంత తేలిక విషయం కాదని గత ఇరవయేళ్ళ అనుభవంలో అనేక ఘట్టాలలో వ్యక్తమౌతూ వచ్చింది. ఈ గ్రహింపులో ఒక తృప్తి ఉంది, ఆత్మ విమర్శ ఉంది, భవిష్యత్తుపై ఆశవుంది. పత్రికా రచన ద్వారా ప్రజా హృదయాన్ని అర్థం చేసుకునే ఈ యత్నం, ఒకవిధంగా యాత్ర. ఒక అనంత జిజ్ఞాస.

కొన్ని ఘట్టాలను మాత్రమే ప్రస్తావిస్తాను.

ఉత్సాహం

1952 జూన్ 22 న విశాలాంధ్ర దినపత్రిక ఆవిర్భవించింది. అంతకుముందే అది నెలసరిపాటు ప్రజాశక్తి ద్వారా పత్రిక నడిచింది. 1945-47 లో నడచిన ప్రజాశక్తి వారసత్వం యిది.

1952 జనవరి - ఫిబ్రవరిలలో సాధారణ ఎన్నికలు జరిగాయి. కమ్యూనిస్టు నాయకులు అందరూ అప్పుడప్పుడే జైళ్ళనుండి, రహస్య స్థావరాలనుండి బైటికి వచ్చారు. ఎన్నికలకు పరియైన సన్నాహాలు చేసుకునే అవకాశం కూడా లేదు. 48-51 సంవత్సరాలలో ఒంటెత్తు విధానం అవలంబించి ఉన్నాము కదా, ఎన్నికలలో ప్రజలు ఎలా ఆదరిస్తారో అనే సంకోచం ఒకప్పుడు ఉండేది.

తీరా ఫలితాలు చూస్తే అత్యంత ఆశావాదుల అంచనాలను కూడా మించిపోయాయి. మద్రాసు శాసనసభలో [illegible] కి పైగా స్థానాలు. హైదరాబాదు శాసనసభలో 60 కి పైగా స్థానాలు లభించాయి. అదొక అపూర్వ ప్రజా ఆశీర్వాదం. ఈ ఫలితాలకు కారణాలు అనేకం. అందులోకి వెళ్ళను.

ఆ ఊపు, మూడేండ్లపాటు విశాలాంధ్ర దినపత్రికా సిబ్బంది, పాత్రికేయులు, సంపాదకులు అత్యుత్సాహంతో పని నిర్వహణలో పాల్గొనేందుకు తోడ్పడిందని చెప్పటం ప్రస్తుతాంశం.

పనిగంటల ప్రస్తావన వుండేదికాదు. వేతనాలెంతఅనిఆలోచనలేదు రోజులుగడిస్తే చాలు. ఒక మహోద్యమంలో మనం అందరం భాగస్వాములమనే చైతన్యమే అంతటా ఉండేది.

భాషా ప్రాతిపదికపై ఆంధ్రరాష్ట్ర నిర్మాణ ఆందోళన, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉద్యమం, రాయలసీమ కరువు నివారణ కృషి, నైజాం నేటిని విచ్ఛిన్నం చేసి విశాలాంధ్ర స్థాపన మహోద్యమం, రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, తదితర సేవ ప్రజానీకం సాగించే ఉద్యమాలు అన్నిటినిమించి అటు మద్రాసులోనూ ఇటు హైదరాబాద్‌లోనూ శాసనసభ వేదికలపై కమ్యూనిస్టు శాసన సభ్యులు, నాయకులు ప్రజావాణిని నిత్యమూ ప్రతిధ్వనించడం వీటితో ఆ మూడేండ్లు గడిచాయి. పైఉద్యమాలన్నీ విజయవంతంగా ముగిసాయి. అపజయాల మాటలేదు.

రెండో ఘట్టం 1955 ఫిబ్రవరి మధ్యంతర ఎన్నికలు. ఆంధ్రలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని ప్రత్యర్థులు సైతం విశ్వసించిన రోజులవి. ఫలితాలు పూర్తి విరుద్ధంగా వచ్చాయి.

1952 జనవరిలో అందిన దానికంటే ఎక్కువ ఆదరణ చూపిన ఓటర్లే, 1955 ఫిబ్రవరిలో అలకగా విడిచిపోయారు. బండ్లు ఓడలై, ఓడలు బండ్లైనై.

జిజ్ఞాస

తర్వాత ఎనిమిదేండ్లపాటు జిజ్ఞాసాకాలం, అనుమానాలు, శంకలు, సంశయాలు - విచికిత్సాయుగం అది. కానా ఆ కాలంలో కూడా



ఏటుకూరు బలరామమూర్తి

విశాలాంధ్ర తన నిర్దిష్ట ధర్మాన్ని కృతనిశ్చయంతో నిర్వహిస్తూనే ఉన్నది.

పాత్రికేయుల వృత్తికో ప్రత్యేకత ఉంది. అవకాశాలను గురించి తీరికగా విచారిస్తూ కూచోటానికి, విజయాలను గురించి ఆదేపనిగా నెమరువేసుకోవటానికి ఈ వృత్తిలో అంతగా తీరుబాటు ఉండదు. కాలపురుషులైన సూర్యచంద్రాదులవలె ఉదయాస్తమానాలు చక్రనేమిక్రమంలో జరుగవలసిందే. సాయంత్రం 5 గంటలకు పత్రిక బైటికి రావలసిందే. రైలువేళ కనుగుణంగా ఉదయంనుంచి సాయంత్రం వరకు పాత్రికేయుల దినచర్య నిర్ణయింపబడుతుంది. “కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన” అను గీతావాక్యం ఇక్కడ వర్తిస్తుంది.

1956 నవంబరు 1 న విశాలాంధ్ర ఏర్పడింది. విశాలాంధ్ర ప్రధాన ఆశయాలలో ఒకటి నెరవేరింది. ఇది యావదాంధ్రజాతి పురోగతిలో నూతన ఘట్టం.

తెలంగాణాతో కూడా కలిపిన 22 జిల్లాల ఆంధ్రప్రదేశ్ అను అవగాహన. ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ఉగ్గుపాలతోనే వంటబట్టిన సహజలక్షణం. విశాలాంధ్ర దినపత్రిక అందుకు ప్రతిబింబం. అన్ని ప్రాంతాలకు చెందిన పాత్రికేయులను చేర్చి, [illegible] ప్రోదిచేయటం, ప్రజాశక్తి నాటినుండి వస్తున్న సాంప్రదాయం నేటికి అదే కొనసాగుతున్నది. [illegible] ఏకమైన ఈ సమైక్యతా తత్వం విశాలాంధ్ర ప్రాణతుల్యం. ఇటీవలి కాలాల్లో వీచిన వేర్పాటు ఉద్యమాల విషగాడ్పులను తట్టుకునే శక్తి నిచ్చిందదే.

సంక్షోభం

62-65 సంవత్సరాలు విశాలాంధ్రకు గడ్డు కాలం. కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన చీలిక విశాలాంధ్రనిర్వహణపై ప్రత్యక్ష ప్రభావం కలిగించింది. పాత మిత్రులు, కొందరు సంపాదక, యాజమాన్య, ప్రెస్ విభాగాలనుండి నిష్క్రమించారు. కొత్తవారు వచ్చారు. ఈ పోకడ, రాకడ సహజంగానే అంత సామరస్యంగా జరగలేదు. దానికితోడు ఆర్థిక యిబ్బందులు, అయినా ఈ గడ్డుకాలాన్ని విశాలాంధ్ర అధిగమించింది.

65 నుండి 69 వరకు పరిస్థితులు తిరిగి పుంజుకోసాగాయి. ప్రజాతంత్ర ఉద్యమాలు దేశవ్యాప్తంగా ముందుకు సాగాయి. మహాజ్ఞాపన, మహాయాత్ర, బంజరు పోరాటాలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకై ఆందోళన. ఇలా ఎన్నో ఉద్యమాలు, ఆందోళనలు, ఇవే విశాలాంధ్రకు ఊపిరి.

ఆంధ్రదేశం నడిబొడ్డున విజయవాడలో ప్రారంభమైన మొదటి దినపత్రిక “ప్రజాశక్తి” విశాలాంధ్ర దానికి వారసురాలు. 1956 తర్వాత, అంతవరకూ మద్రాసులో ఉన్న తెలుగు దినపత్రికలు విజయవాడ రాసాగాయి. కొత్త పత్రికలు ఏర్పడ్డాయి. విజయవాడ పత్రికలకు కేంద్రం అయింది. ఈ పరిణామం సహజంగా విశాలాంధ్రకు గర్వకారణం.

ప్రజా హృదయాన్ని ఆకట్టుకునేందుకు వివిధ దిన పత్రికల మధ్య సహజంగా పోటీ ఉంటుంది.

ఈకాలంలో ఈ పోటీమరింతతీవ్రమైంది. ఇందుకు కారణం: రాజకీయంగా తీవ్రమౌతున్న ఘర్షణలు.

ఒక నిర్దిష్ట రాజకీయ విధానానికి కట్టుబడిన పత్రిక విశాలాంధ్ర. నిజానికి అన్ని పత్రికలు అలాంటివే. కొందరు స్పష్టంగా చెప్తుంటారు. కొందరు గుంభనగా దాచుకుంటారు. సంక్షోభ సమయాలలో ఈ అవగుంఠనం కాస్తా జారిపోతుంది.

1955 మధ్యంతర ఎన్నికలలో అటువంటి సందర్భం మొదటగా వచ్చింది. మిగతా అన్ని దినపత్రికలు ఒకపక్షం. విశాలాంధ్ర ఒక్కటే ఒకపక్షం. రాష్ట్ర ప్రజల భవిష్యత్తులో గుణాత్మకమైన మార్పుకొరకై రెండు పరస్పర వ్యతిరేకశక్తులు తీవ్రంగా ఘర్షణ పడిన సమయమది. అన్ని వాదనలు, అన్ని ఆయుధాలూ ప్రయోగింపబడినవి. అన్నటికదే అంతిమ పోరాటం.

కారణం ఏమైతేనేమి, ప్రతీప శక్తులు తాత్కాలికంగా విజయం సాధించాయి.

పదిహేనేండ్లు గడిచాయి. 1969లో దేశ రాజకీయాలలో తీవ్ర ఘర్షణ ఏర్పడింది. రాష్ట్రపతి పదవికి పోటీ, కాంగ్రెసులో చీలిక. 1970 లో పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలలో మితవాదకూటమి ప్రథమఓటమి.

దేశ రాజకీయాలలో కొత్త మలుపుకిది మొదలు.

ముందడుగు

భారత ఉపఖండంలోనె కొత్త పరిస్థితి ఏర్పడింది. బంగ్లాదేశ్ ఎన్నికలలో అవామీలీగ్ ఏకైక పార్టీగా ఎన్నికైంది. అది సహించని యాహ్యాఖాన్ నెత్తురుటేరులు ప్రవహింపజేశాడు. భారతదేశానికి అది సవాలైంది. బంగ్లాదేశ్ విమోచనకు భారత్ సైన్యాలను నడిపింది.

1972 లో రాష్ట్ర శాసనసభలకు సాధారణ ఎన్నికలు జరిగాయి.

1970 లో ఓడిపోయిన మితవాదకూటమి తన పట్టు నిలబెట్టుకొనేందుకు తీవ్ర యత్నం చేసింది. 1972 ఎన్నికలు, ఒక విధంగా 1955 మధ్యంతర ఎన్నికలను తలపించాయి. విశాలాంధ్ర ఒక్కటే ఒకపక్షం. మిగతా పత్రికలన్నీ ప్రతిపక్షం. అతిశయోక్తులు, అపవ్యాఖ్యలు, ఆరోపణలు, అభాండాలు - ఒకటేమిటి, మితవాద కూటమి కిది జీవన్మరణ పోరాటం.

ఫలితం వారికి పూర్తిగా ఎదురుతిరిగింది. ప్రజలు నూతన వర్గ శక్తులతో, ప్రతీపశక్తులపై విజయం తెచ్చుకున్నారు. 1955 ఓటమికిది తిరుగు సమాధానం.

1972నవంబరులో తిరిగి మితవాదశక్తులు, కాంగ్రెసు లోపల, బైట వున్నవారు వేర్పాటు ఉద్యమాన్ని ప్రారంభించారు. నాలుగు నెలలపాటు మహాప్రభంజనం వీచింది. విశాలాంధ్ర పడవ సముద్రంలో ఒంటరిగా నిలిచింది నెగ్గింది. ప్రత్యర్థుల ప్రశంసలను సైతం పొందుతున్నది.

ఇంతటితో కథ పూర్తికాలేదు.-కాబోదు మితవాద, మతవాద శక్తులకు ప్రజాతంత్ర శక్తులకు మధ్య దీర్ఘకాల పోరాటమిప్పుడు ఈ పోరాటంలో ప్రజాతంత్ర శక్తుల [illegible] విశాలాంధ్ర. లోగడ, ఇప్పుడు, ఇక ముందూ కూడా.

అదే దాని ప్రత్యేకత, ప్రతిష్ఠ

ఈ ఇరవయ్యేండ్లలో ఎందరో సహచరులు, విశాలాంధ్ర పాత్రికేయుల సిబ్బంది నుండి నిష్క్రమించి ఇతర రంగాలకు వెళ్ళారు. వయోభారంవల్ల కొందరు, ఇతర వృత్తులకు, ఇతర బాధ్యతలకు మారిన మరికొందరు. రాజకీయ విభేదాలతో మరి కొందరు. ఇలా మూడారు. ఇటువారు 11 మందికి పైగా ఉంటారు. వీరందరూ, రాజకీయ విభేదాలతో నిష్క్రమించిన వారితోసహా, విశాలాంధ్రతో తమకుగల సాహచర్యాన్ని, తమజీవితంలో ఒకఅమూల్యమైన కాలంగా భావిస్తూనే ఉంటారని చెప్పవచ్చు

విశాలాంధ్ర విప్లవించు

జయమని చాటర సోదర, ది
గ్విజయమ్మని పల్కాలిర
పేద ప్రజలు నీ పేరినబడితే
ఎదలుపొంగి ఎగురొచ్చి
నిలుచురా!
శ్రామిక వీరుల శ్రమను దోచి
తమపొట్ట పెంచుకున్నట్టిదొంగల
గుట్టు రట్టు చేస్తావటంచు అ
ట్టుడికినట్టు లుడికెత్తిపోవురా!
స్వార్థం, ద్రోహం, మోసంతోటి
అనర్థాలను సృష్టించే వారికి
గుండెలోపల గాలమ్ముగుచూ
కంటికి నిద్దర రానియ్యవురా!
వెలుగుచూడని పల్లెపట్టునూ
కలుగులోన కప్పెట్టేవారల
కల్లాకపటం వెల్లడింతువని
కలవరపడి కలగుందు పడేరా!
విశాలాంధ్ర నీ పేరంటేనే
దేశద్రోహులదలెత్తిపోవురా
పాలకవర్గపు కంటబడితివా
కలలో సైతం కలత చెందురా!
పచ్చని తెలుగుల పండుటింటిపై
చిచ్చుపెట్టి విచ్ఛిన్నకారులకు
పక్కలో బల్లెమ్మై నిలుస్తూ
విశాలాంధ్ర ఐక్యతకు పోరితివి
కూలీ నాలీ చేసుకు బతికే
చదువూసాములూచూసుకు పెరిగే
కొలువూకొండ్రా దొరకక తిరిగే
వారికున్న పదునైన శస్త్రమురా!
కలాలు, సుత్తీ కొడవలి గళాలు
తెల చొక్కాల పోరాటాలను
సమైక్యపర్చే సాధనమీవై
విశాలాంధ్రలో విప్లవించరా!
లోకంలో శ్రమజీవులందరను
ఏకంచేసే ఎదలుకల్పి, సా
మ్రాజ్యవాద చీకట్లుదోల సో
షలిజం దివిటీ ఎత్తినాడవురా!

—ఏటుకూరు ప్రసాద్

నేను

—తుమ్మల

ఏమిటి
ఇవాళ నా జన్మదినోత్సవమా?
అప్పుడే ఇరవయ్యేళ్ళు వసంతాలు కుసుమించాయా?
నేను ఇరవది రెండేండ్ల ముగ్ధనా?
బాల పత్రికకు ప్రాయమేమిటి?
బాల కౌమార యౌవనాలేమిటి?
నేను అనుదినం ప్రత్యూషాలకు నొసలు దిద్దుకొని జన్మిస్తున్నానే.
“భవతీ వారాం దేహీ” అనే వారాల విద్యార్థి పాఠకలోకానికి కప్పు కాఫీతోపాటు
[illegible] సమాచారాలందిస్తున్నానే.
దినదిన నిర్వహణానంతరం [illegible]
గృహోన్ముఖులైన మీకు, [illegible]
[illegible] అనునయించుచున్నానే.
దూరతీరాలు మారుమూలలకు పల్లెమూలలకు త్వరత్వరగా చేరాలనే కదా
అర్ధరాత్రి [illegible] ప్రాదుర్భవించుచున్నానే.
రోజుకు నాలుసార్లు మీ దర్శనం చేసుకునే
నిత్య శిశువును నాకా ఇరవై రెండు వత్సరాలు.

* * *

అవునుగాని
పూర్వాశ్రమం గురించి నన్నుగురించి నా పూర్వుల్ని గురించి [illegible]
రాల గురించి మీకు తెలుసా?
స్వాతంత్ర్య సముపార్జనకై సామ్రాజ్యవాదంతో రాజీ లేని, బేరసారాలు లేని
సంగ్రామం సాగించాలని, స్వాతంత్ర్యంతోపాటు సమసమాజ ధ్యేయం
కావాలని ఆనాడు పోరాడిన యువ సమాజవాద లోకానికి నవశక్తి
సమకూర్చినది నేను.
యుద్ధకాలంలో నిర్బంధ కాండకు గురియై అజ్ఞాతవాసం చేస్తూ, పరప్రభుత్వాధి
కారులకు పక్కలో బల్లెమై స్వాతంత్ర్య శంఖారావంతో ప్రజలను జాగృతం చేసిన
స్వతంత్ర భారత్ ను నేను.
ఫాసిస్టు కరాళ దంష్ట్రం నుండి ప్రపంచాన్ని
విముక్తి చేయడానికి అపార అశేష త్యాగా
లొనర్చిన సోవియట్ యూనియన్, అరుణ
మిత్ర యూరప్, వలస దేశాల
విమోచనోద్యమ వాహినిలో భాగమై, ప్రపంచ పీడిత జన
వాణినై, అనర్థ యుద్ధ దుష్పరిణామాలనె
కరువు రక్కసి వాతబడిన ప్రజల కాపడగా
విరిబి స్వాతంత్ర్యం, శాంతి, అభ్యుదయం అని
నినదించిన ప్రజాశక్తిని నేను.
ముష్కర నిజాం నిరంకుశపాలన నుండి తెలంగాణాను
విముక్తి చేయడానికి సాయుధులైన వీరతెలంగాణా ప్రజలకు అండదండలిచ్చి
ముక్కోటి ఆంధ్రప్రజల విశాలాంధ్రగా
రూపొందాలని నినదించినది నేను.
[illegible] విధానం, [illegible] - ఇవేవీ
ప్రజోద్యమాన్ని అణచలేదు ప్రజాశక్తిని తాత్కాలికంగా నోరు నొక్కినా
ప్రజావాణిని నిలిపించలేకపోయింది
స్వాతంత్ర్యం లభించింది
స్వరాజ్యం వచ్చింది
స్వరాష్ట్రం తెచ్చుకొన్నాం
విశాలాంధ్ర సాధించుకున్నాం.
ఈ మహత్తర కృషిలోనే ఇరవై రెండేళ్ళ క్రితం విశాలాంధ్రగా
జన్మించాను,

* * *

నేనీనాడు యువకుడ్నిగా నవ్యంగా పుష్టిగా విశాలాంధ్రగా ఉన్నా
నంటే నా తొలి రూపాలను ఎలా మరచిపోగలను? బాల్యావస్థలను, భయంకర
ఆపదలను దాటి సన్నింతటిదాన్ని చేసిన ప్రజల అకుంఠిత దీక్షను, మహత్తర
త్యాగాలను ఎలా మరువగలను?

* * *

శ్రామిక జన చైతన్య దాయిని నేను
కార్మిక కర్షక కాహళ వాద్యాన్ని నేను
నవత యువతల 'నవీన'ను నేను
జాగృత మహిళా శంఖారావాన్ని నేను
నేను మీ దానను
నేను మీ పుత్రికను
నేను మీ పత్రికను
నేను విశాలాంధ్రను





విశాలాంధ్ర కార్యాలయ భవనాలు

పత్రికలూ - పురోగామి భావాలు

భావ వ్యాప్తికి పత్రికలు ఒక ప్రధాన సాధనం రేడియో, ఉపన్యాస వేదికలూ మిగిలిన సాధనాలు. అక్షరాస్యత యెక్కువైన దేశాల్లో పత్రికలు నిర్వహించేటంత చెప్పుకోదగ్గ కృషిని అక్షరాస్యత తక్కువగా వున్న మనలాంటి దేశాల్లో పత్రికలు నిర్వహించలేకపోయినను రేడియో, ఉపన్యాసాలూ యిలాంటి చోట్ల యెక్కువగా గణనకు వస్తాయి. [illegible] పెరుగుతున్న అక్షరాస్యత తోటి పత్రికలకే ప్రాచుర్యం పెరుగుతోంది. [illegible] పత్రికలు, మాసపత్రికలు యెక్కువగానే వెలువడుతున్నాయి. విజ్ఞాన సాహిత్య ప్రజాసేవలకు అంకితమై కొత్తగా వ్యాపార దృష్టి లేకుండా పత్రికలు కొద్దిమినహా వ్యాపారదక్షతగల పత్రికలు బాగానే పోతున్నాయి. గొలుసుకట్టుగా వ్యవహరించి లాభాలు బాగానే గడిస్తున్నాయి. మధ్యతరగతివాళ్ళు యెక్కువ మంది యీ పత్రికా వ్యాపారానికి అంకితంగా వుంటున్నారు. [illegible] వారపత్రికలు అమ్ముడవుతాయి [illegible] అధిపతులకి జేబులు నింపుతున్నారు. దిన పత్రికలూ యిందులో తీసిపోలేదు. కొత్త కొత్త పత్రికలు వస్తున్నంతమాత్రాన పాతవాటికి మార్కెట్ తగిపోవటం లేదు. ఆ మాటకొస్తే కొత్త పత్రికలకి కూడా మార్కెట్ విస్తృతమౌతూనే వుంది.

అంటే యేమన్నమాట? చదివేవాళ్ళు పెరుగుతున్న ప్రమాణంలో పత్రికలూ పెరుగుతున్నాయి వాని మార్కెట్టూ పెరుగుతోంది అధిపతుల లాభాలూ పెరుగుతున్నాయి పత్రికా స్వాతంత్ర్యం అది ఒకటి దాగా యెదుగుతోంది, ఎలా యెదుగుతోంది అంటే యిదికూడా ఒక పరిశ్రమగా తయారయ్యేటట్టు యెదుగుతోంది. ఎలాంటి పరిశ్రమగా తయారయ్యేటట్టు? యెనలేని లాభాలు సంపాదించి ఒక ఆస్తి సమస్యగా, ఒక కొంత పాఠకలోకాన్ని ఆకట్టుకొని అధిపతుల అభిప్రాయాలకి, జీవిత దృక్పథానికి అనుగుణంగా వాళ్ళని తయారుచేసే ఒక సాంఘిక సమస్యగా తయారవుతోంది. ఒక పత్రిక నిర్వహణకు కొన్ని హద్దులూ, ఆంక్షలూ ప్రభుత్వం ప్రవేశపెట్టాలనుకుంటే అధిపతులకంటే యెక్కువగా యీ పాఠక లోకమే పత్రికా నిర్వహణలో స్వేచ్ఛ [illegible] అనుకుంటున్నారు. ఎక్కడో ఒక మార్పు జరిగిందనుకోండి వ్యక్తిగతంగా దానిమంచి చెడ్డలు ఆలోచించకుండా, ఆ పత్రికపక్కన ఆలోచించి హడావుడి చెయ్యడం యెక్కువ అవుతోంది. పత్రికా స్వాతంత్ర్యం ప్రజల [illegible] కాకుండా వాళ్ళ [illegible] చేస్తున్న యీ దోపిడీకి అడ్డుకట్ట వేయవలసిన సమయం ఆసన్నమైంది.

కాబట్టి పురోగామి భావాల ప్రచారం అవసరమైన కృషి చెయ్యాలి దానికి వున్న సాధన సంపత్తి అంతంతమాత్రమే కావచ్చు, కాని విడువలేని పట్టుదలతో కృషి చెయ్యాలి.

ఈనాటి సమాజంలో వేగవంతమౌతున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానాల ఫలితాలు మానవ జీవితం సుఖమయం కావడానికి యెంత దోహదకారి తెలియచెప్పి [illegible] యీ ఫలితాలు ఎవరిచేతుల్లో వున్నదీ వారు యెలా వాటిని దోపిడీకి వాడుకుంటున్నదీ ప్రచారం చెయ్యడం యింకో ముఖ్యమైనది. ఉదాహరణకి కుటుంబ నియంత్రణ విషయం వుంది. ఎవరో పెద్దమనిషి ఆపరేషన్ జేయించుకున్నాక ఆయన కున్న ఒక్క కొడుకూ పోయాడు, కాబట్టి గమనించండి ప్రజలారా అన్నట్టుగా ఒక [illegible] పత్రిక వాక్యం మరి ప్రకటించింది. అలాగే 'అపోలో 13' ప్రమాదానికి గురైతే మానవ విజ్ఞానం అభివృద్ధి చెందితేనేం [illegible] అంతా [illegible] విజయపతాకాన్ని [illegible] లేదు. [illegible] వాళ్ళు వచ్చాడానికి ఆ పత్రిక [illegible] చెప్పనేఅక్కర లేదు. ఇవికాకుండా సమాజంలో వచ్చే ప్రతి మార్పుని దుయ్యబట్టడం ఒకటి. జేబులు కొల్లగొట్టేంత లాభాలు వచ్చే పత్రికా స్వాముల్ని, అధిపతులు, వస్తున్న మార్పులని ఎందుకు ఆహ్వానించలేక పోతున్నారో విధేయులైన పాఠకులకి విప్పి చెప్పి [illegible] పురోగామి భావాల ప్రచారంకోసం వున్న పత్రికలు చెయ్యాలి మొత్తానా. ప్రజాస్వామ్యమూ - స్వేచ్ఛా వ్యక్తి-స్వేచ్ఛా లాంటి అందమైన పదమూర్తులతో పాఠకావళి హృదయాలని దోచుకున్న వాళ్ళ ఆలోచనల్ని వెనక్కి మళ్ళించే ఉద్యమం పత్రికా వ్యంగ్యనాదాలు చేస్తున్న కృషిని గట్టిగా ఎదిరించి సాంఘిక సమస్యలని, స్వంత లౌకిక పునాదిని ప్రచారం చెయ్యాలి. [illegible] యిలాంటి పత్రికలమీద [illegible] వుంది. [illegible] యెక్కువ [illegible] యింకా యీనాడు [illegible] పెద్ద రద్దుగా వుంది. [illegible] పెట్టిన ప్రతిని [illegible] తయారవుతుంది. కాబట్టి [illegible] పెద్దవేటు వ్యాపారమే [illegible] అక్షరిల్లు మెరుగు యీ రకంగా పత్రికలు [illegible] ఆభావాలే ప్రచారమైతే [illegible] కొన్ని 'కండిషన్స్' పాఠకుల్లో పెరుగుతాయి ఇలాంటి [illegible] ఎదిరించి ఒక సమిష్టి [illegible] మంచిచెడులు కూలంకషంగా, శాస్త్రీయంగా విప్పిచెప్పాలంటే చాలా సాధన సంపత్తి కావాలి. దానికి సాంఘికార్థికయానికి కట్టుబడ్డ పత్రికలు గట్టిగా నడుముకట్టి, ఎన్ని కష్టాలైనా యెదిరించి యిలాంటి కృషి జరపాల్సిన సమయం వచ్చింది

దైనందిన జీవిత సమస్యలకే, సాంఘిక రాజకీయ [illegible] మార్పులకే పైన చెప్పిన విషయాల్లాంటివి [illegible] సాంస్కృతిక జీవితానికి, నాగరికతకి మరో లాంటివి వస్తున్నాయి. రంగాలు వేరైనా లక్ష్యం రెంటికీ ఒకటే. అవి దానిని సాంఘికంగా, సాంస్కృతికంగా సాధ్యమైనంత వెనక్కి నెట్టటమే.

సాంస్కృతిక రంగంలో యీ విఘాతం కథల్లోనూ, కావ్యాల్లోనూ, సినిమాల్లోనూ వస్తోంది ఒక అశ్లీలకారి పుంటాడు. ([illegible] కొంచెం ఇంతే తక్కువ స్థాయిలో ఉంది మన సమాజంలో యీ అశ్లీలకారి సమస్య, జాతీయ సమస్యగా [illegible] కార్యక్రమాలు యున్న విధేయులైన పాఠకులు.)

ఆ అశ్లీలకారికి దేనికీ కొరత వుండదు. ఒక్క మనశ్శాంతికి తప్ప. అశాంతి వేటలో హషీష్ నుంచి ఉన్మాదమూడి దాకా అన్నీ వెదికి మొత్తంమీద ఒకచోటనెక్కడో [illegible] అవుతాడు తన ఆస్తిని [illegible] ఒకో ప్రత్యేకగా యేర్పాటుచేసే “నిర్వాణ ద్వీపం” వుంటాడు కూడా. మొత్తంమీద సందేశం యేమిటి? ఒక దిబ్బతో సుఖశాంతులు రావు అవి యీనాటి భౌతికసంపద పెరుగుదలతో కూడా రావు అవి యెక్కడో దూర తీరాల్లో, [illegible] ఒక ఆశ్రమంలో నిక్షిప్తమై వుంటాయి. దానిని అన్వేషించి ఎటుకోండి. స్వాతంత్ర్యం పేరుతోటి, స్వేచ్ఛ ముసుగు తోటి, సమానత్వం వంకతోటి యీనాటి పత్రికలు ప్రజల్ని పక్కదారి పట్టించేందుకు చేసే ప్రయత్నాలివి. వీటినికూడా విప్పి చెప్పాల్సిన బాధ్యత పురోగామి పత్రికల మీదవుంది.

మనదేశంలో పత్రికలు 'మంచి' వ్యాపారంగా వున్నాయి కాని మంచిభావాల ప్రచారం కోసం లేవు అని చెప్పాలంటే మంచి భావాల ప్రచారం కోసం వున్నవి, మంచి వ్యాపారంగా వుండలేవు యీ వైరుధ్యం పరిష్కరించబడాలి అంటే సమాజం పురోగమించాలి అంటేపురోగామిభావాలుప్రచారంకావాలి అంటే యీ నాటి వ్యాపార నాగరికతా పద దంష్ట్రలో ఎడి నలిగిపోకుండా మనగలగాలి. ఇలాంటి విషమ క్రమణంలో సాంఘికార్థికయానికి [illegible] భావాల ప్రచారానికి అంకితమైన పత్రిక [illegible] కోసం [illegible] యెంత గట్టిగా వుండాలి.

—ఆర్వియార్

విశాలాంధ్ర 22వ జన్మదినోత్సవ సందర్భంగా
మా హార్దికాభినందనలు అందజేస్తున్నాం.

శుభకార్యములలో స్త్రీల సౌందర్యాభివృద్ధికి!

అందమైనడిజైనులలో
ఇంపైన రంగులలో

కంచి, ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టు-చీరెలు

వేలకొలది లభించును
అందరిచేప్రశంసింపబడినవి.

లక్ష్మి జనరల్ స్టోర్సు

గ్రాము: శిల్పా
ఫోన్: 3467, 7052
గవర్నరుపేట : విజయవాడ-2.

తొలి సంపాదకీయం

విశాలాంధ్ర

మా ఆశయం

ఆంధ్ర దేశం లక్షా యిరువది వేల చదరపు మైళ్ళకు పైబడిన వైశాల్యం కలది. జనాభా 3 కోట్లకు మించి ఉంది. తెలుగు ప్రజలకు రెండు వేలేండ్ల చరిత్ర విశిష్ట సంస్కృతి వుంది. మన మాతృభాష తేట తెనుగు "దేశ భాషలందు తెలుగు లెస్స" అనిపించుకుంది. అమరావతి నాగార్జున క్షేత్రాలలో మన శిల్పాలు ప్రపంచ ఖ్యాతిని పొందాయి.

నైజాం నవాబులు దేశద్రోహంచేసి బ్రిటిషుసామ్రాజ్యవాదులకు తలవొగ్గారు. కోస్తా జిల్లాలను, దత్త మండలాలను బ్రిటిషువాళ్ళకు ధారాదత్తం చేశారు. ఈ విధంగా మాతృభూమిని బ్రద్దలుచేసి ముక్కోటి తెలుగు ప్రజలను బానిసలుగా చేశారు.

నైజాం నవాబులకు బాసటగావున్న సామ్రాజ్యవాదులు ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధిని అరికట్టి తెలుగుగడ్డను వెనుకబడిన వ్యవసాయక దేశంగా వుంచారు. మన దేశ సహజ సంపదను, మన రైతుల - కార్మికుల కష్టఫలితాన్ని దోచుకుపోయారు. చివరకు అమరావతి స్తూప శిలా ఖండాలను కూడా ఎత్తుకుపోయి లండన్ మ్యూజియంలో దాచుకున్నారు.

ఈ దోపిడి మూలంగా ఆంధ్రదేశం నిరుద్యోగానికి, దుర్భర దారిద్ర్యానికి ఆటపట్టయింది. ఆంధ్రపుత్రులు అనేక మంది పొట్టచేతబట్టుకొని బొంబాయి, షోలాపూర్, ఖర్గపూర్, కలకత్తా వగైరా యితర ప్రాంతాలకు, బర్మావగైరా ఇతర దేశాలకు వలసపోయారు. అచట వారు నికృష్టజీవితాన్ని గడపవలసిన గతిపడుతూంది.

సామ్రాజ్యవాదుల బానిస బంధనాలను బ్రద్దలు చేసికొని ఈ దుర్భర పరిస్థితి నుండి బయటపడటానికి ఆంధ్ర ప్రజానీకం అనేక పోరాటాలు సాగించింది. జమీందారీ - జాగీర్దారీ, భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసి, దున్నేవారికి భూమికొరకు పోరాడింది.

స్వతంత్ర భారత ఖండంలో ఆంధ్రదేశం ప్రత్యేక రాష్ట్రంగా వుండాలనేది ముక్కోటి తెలుగు ప్రజల జాతీయ వాంఛ. ప్రభుత్వ పరిపాలన, విద్యాబోధన అంతా మాతృభాషలోనే జరగాలనేది ఆంధ్ర ప్రజలందరి కోర్కె.

ఈ జన్మ హక్కులను సాధించడానికి మనం 40 యేళ్ళ నుంచీ ఆందోళనచేస్తున్నాము కాని సామ్రాజ్యవాదులీ కోర్కెలను నిరాకరించుతూ వచ్చారు. వారితో రాజీపడి అధికారానికి వచ్చిన కాంగ్రెసు పార్టీ గత ఐదేండ్లనుంచీ మన జాతీయవాంఛలను నిరాకరించుతూ వచ్చింది.

విశాలాంధ్ర రాష్ట్ర స్థాపన కొరకు, ఆంధ్ర జాతియైక్యతను సాధించేందుకు 'విశాలాంధ్ర' నిరంతరం కృషి చేస్తుంది. మన జాతీయ వాంఛలను నిరాకరించుతున్న అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా 'విశాలాంధ్ర' పోరాడుతుంది.

కాశ్మీర్ రాజ్యాంగసభ మహారాజును తొలగించాలని తీర్మానించినటులగానే, ఆంధ్రజాతి శత్రువైన నైజాం నవాబును పదవీభ్రష్టునిచేసే హక్కు మన తెలంగాణా సోదరులకుంది. హైదరాబాద్ సంస్థానాన్ని రద్దుచేసి తెలంగాణాను, ఆంధ్ర జిల్లాలను సమైక్యపరచి విశాలాంధ్రలో ప్రజారాజ్యం స్థాపించడమే 'విశాలాంధ్ర' లక్ష్యం.

ఆంధ్ర దేశం మధ్యగా ప్రవహించుతున్న కృష్ణా-గోదావరి జలాలు నాటికి 90 పాళ్ళు వృధాగా సముద్రంలోకి పోతున్నాయి. సిద్ధేశ్వరం, గండికోట, నందికొండ, రామపాదసాగర్ వగైరా ప్రాజెక్టులను, హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములను నిర్మించాలని తుంగభద్ర-మాచ్‌ఖండ్ స్కీములను సత్వరం పూర్తి చేయాలని 'విశాలాంధ్ర' నిరంతరాందోళన సాగించుతూంది.

ఇప్పటికే విదేశీ పెట్టుబడిదారుల చేతుల్లోవున్న జూట్ పరిశ్రమను, పొగాకు కంపెనీలను, గనులు తదితర సంస్థలను స్వాధీనం చేసుకొని వాటిని జాతీయ సంస్థలుగా నిర్వహించాలనే ప్రజాందోళనను విశాలాంధ్ర బలపరుస్తుంది. ఆంధ్ర దేశములోని పరిశ్రమలకు రక్షణ యిచ్చి వాటిని పరాయి గుత్తవ్యాపారుల పోటినుండి కాపాడాలని డిమాండు చేస్తుంది. తెలంగాణాలోని సిర్పూర్ కాగితాల మిల్లును తదితర పరిశ్రమలను పరాయివాళ్ళకు ధారాదత్తం చేసే కుట్రలను వ్యతిరేకించుతూంది.

ఆంధ్రదేశంలో విరివిగా పండుతున్న వేరుశనగ, ప్రత్తి, పొగాకు, పసుపు వగైరా ముడి సరుకులను తెలుగు గడ్డలో విశేషంగా దొరికే బొగ్గు, ఇనుము, మ్యాంగనీస్, అభ్రకం వగైరా ఖనిజాలను వినియోగించడానికి పరిశ్రమలను నిర్మించాలని తద్వారా నిరుద్యోగసమస్యను పరిష్కరించాలని 'విశాలాంధ్ర' ఆందోళన చేస్తుంది.

చెమటోడ్చి మన్ను పండించే రైతులకు వ్యవసాయ కూలిలకు తాము సాగుచేసే భూమిపై సర్వ హక్కులూ వుండేలాగా 'విశాలాంధ్ర' పాటుపడుతూంది.

కార్మికులకు, ఉద్యోగులకు, కష్టజీవులందరికీ శ్రమకు తగిన వేతనాల కొరకు, సుఖప్రదమైన జీవితావకాశాల కొరకు ఆందోళన చేస్తుంది.

ఆంధ్ర బాలబాలికలందరికీ ఉచితంగా మాతృభాషలో విద్యాబోధన కొరకు, బీద విద్యార్థులకు ప్రభుత్వ ఖర్చుతో వున్నత విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కాజేయడానికి హిందీ జాతీయ దురహంకారుల ప్రయత్నాలను భగ్నం చేయడానికి పాటుపడుతుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్ర దేశ సర్వతోముఖాభివృద్ధికి, ఆంధ్ర ప్రజల విద్యా విజ్ఞాన సంపదను పెంపొందించడానికి కృషి చేయడమే 'విశాలాంధ్ర' ఆశయం. ఆంధ్ర ప్రజలు పాడిపంటలతోనూ సుఖ సంపదలతోనూ తులతూగుటే 'విశాలాంధ్ర' ధ్యేయం.

'విశాలాంధ్ర' ఆంధ్రమహాజనులది; అందుచేత దాన్ని పోషించే బాధ్యత తెలుగు ప్రజలదే. దీని నిర్వహించేందుకు చేయూతనివ్వండి. నాలుగు కాలాలు వర్ధిల్లి సర్వాంగ సుందరంగా నడిపించుటకు పాటుపడండి.

'విశాలాంధ్ర' సంపాదకవర్గం వినయపూర్వకంగా చేసే అభ్యర్థన యిదే.

(22 జూన్ 1952)

ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు పత్రికల ఉజ్వల చరిత్ర

విశాలాంధ్ర దినపత్రిక తన 22వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న యీ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమాన్ని, వామపక్ష ప్రజాతంత్ర విప్లవ శక్తులను వివిధ దశల్లో పెంపొందించడానికి తోడ్పడిన పత్రికల చరిత్రను ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవడం అవసరం.

నవశక్తి

ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమం 1933-34 సంవత్సరాలలో ప్రారంభమైంది. 1937 డిసెంబరు 15 వ తేదీన రాజమండ్రి నుండి వెలువడిన 'నవశక్తి' రాజకీయ వారపత్రికతో ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ పత్రికల చరిత్ర ప్రారంభమైంది. అంతకు ముందు మార్క్సిస్టు భావాలు వ్యాప్తిచేయడానికి "ప్రజ" అనే పక్షపత్రిక తోడ్పడింది.



ఆ రోజులలో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ అంతర్భాగంగా ఉండేది. అందుచే "నవశక్తి" వారపత్రిక ఆ పార్టీ పేరుతోనే వెలువడింది. ఈ పత్రిక కొన్నాళ్లు రాజమండ్రిలో ఉన్నప్పటికీ 1939 లో రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ప్రభుత్వ నిర్బంధ విధానంవల్ల మూసివేయబడే వరకు విజయవాడ నుండే ప్రచురించబడింది.

నవశక్తి వారపత్రిక కాంగ్రెస్‌లోని వామపక్షం వారికి, సోషలిస్టులకు, కమ్యూనిస్టులకు వాణిగా, ఆంధ్ర ప్రదేశ్‌లో జాతీయ సోషలిస్టు భావాల వ్యాప్తికి ప్రధాన సాధనంగా ఆనాడు అద్వితీయ పాత్ర నిర్వహించింది. ఆంధ్రలో ఫ్యూడల్ వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించింది. సాంఘిక, సాహిత్యరంగాలలో నవశక్తి నూతన నవ భావాలను వ్యాప్తికి తెచ్చింది. విద్యార్థులలోను, యువకుల్లోను, కార్మికుల్లోను నవశక్తి పత్రిక నవచైతన్యం కలిగించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి దృఢమైన పునాదులను నిర్మించి అసంఖ్యాకమైన కార్యకర్తలను తయారుచేసింది. నవశక్తి జాతీయ, అంతర్జాతీయ సమీక్షలు ఆనాటి కాంగ్రెస్ దినపత్రికలకు కూడా వరవడిగా వుండేవి. నవశక్తి వెలువరించిన త్రిపుర సంచిక, రష్యా సంచిక భారత జాతీయోద్యమానికి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి కరదీపికలవలె పని చేశాయి.

స్వతంత్ర భారత్

నవశక్తిని నడుపుతున్న సంపాదక వర్గ సభ్యులపై యుద్ధారంభంలోనే వారెంటులు జారీ చేయబడటంతో నవశక్తి పత్రిక ప్రచురణను పార్టీయే ఆపివేసింది. 'స్వతంత్ర భారత్' పేరున రహస్య పత్రికను ప్రచురించడం ప్రారంభించింది. ఈ పత్రిక అచ్చువేసే సందర్భంలో అనేక కష్టాలను, సి. ఐ. డి. ల నిఘాను అనుక్షణం ఎదుర్కొనవలసి వచ్చేది. అనేక పోలీసు దాడులు జరిగాయి. ఒక సందర్భంలో నిర్వాహకులు, సంపాదకులు కూడా పట్టుబడి చిత్రహింసలకు గురి అయ్యారు. కాని ప్రెస్‌ను మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు.

ప్రజాశక్తి

ప్రజా యుద్ధం కాలంలో 1942 జూన్ 17 వ తేదీన విజయవాడనుండి ప్రజాశక్తి వారపత్రికను పార్టీ ప్రారంభించింది.

1942-45 వరకు పార్టీని, ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ప్రధాన పాత్ర నిర్వహించింది. పార్టీ వ్యతిరేకులు, అభివృద్ధి నిరోధకులు ఎడతెగకుండా కమ్యూనిస్టు పార్టీపైనా, పత్రికపైనా సాగించిన దాడులను త్రిప్పికొట్టడానికి ప్రజాశక్తి వారపత్రిక నిరంతరం పోరాడింది.

బూర్జువా దినపత్రికలు చేసే అబద్ధాలను ఏ రోజు కారోజు ఎదుర్కొని బట్టబయలు చేయాలంటే కమ్యూనిస్టు ఉద్యమానికి దినపత్రిక ఎంతో అవసరం. కాని, దినపత్రికకు డిక్లరేషన్ యివ్వడానికి ప్రభుత్వం అనేక ముప్పతిప్పలు పెట్టింది. దినపత్రిక నిర్వహించడానికి పెద్దమొత్తం అవసరం. అందుకు ఆనాడు కష్టజీవులు పార్టీ సభ్యులు, నాయకులు ఎనలేని త్యాగాలు చేసి, విరాళాలు యిచ్చి దినపత్రికను సాధ్యంచేశారు. 1945 డిసెంబరు 8వ తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది.

1946 నుండి 1948 ఏప్రిల్ వరకు భారత జాతీయోద్యమ వెల్లువను ప్రతిబింబించుతూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని వివిధ ప్రజా ఉద్యమాలను సంఘటితపరుచుటమేగాక నైజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా రైతాంగ విప్లవ పోరాటానికి ఎంతో చేయూత యిచ్చింది. చివరకు 1948 ఏప్రిల్‌లో ప్రజాశక్తి దినపత్రికను కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధించింది. అటు పిమ్మట ప్రభుత్వం అమలు జరిపిన ఘోర నిర్బంధ కాండలో ప్రజాశక్తి ప్రెస్, ప్రజాశక్తి లైబ్రరీ, ప్రజాశక్తి ప్రచురణలు సర్వనాశనం చేయబడినాయి.

జనత : సందేశం

1948-51 సంవత్సరాల మధ్య పార్టీ రహస్యంగా వున్నప్పుడు విజయవాడనుండి "జనత" పక్షపత్రిక మద్రాసు నుండి "సందేశం" వార పత్రికలను పార్టీ నడిపింది.

ఈ నిర్బంధ కాలంలోనే శ్రీ బొర్ర ముంత శివరామకృష్ణ తెనాలినుండి ప్రచురించిన పక్షపత్రిక నగారా, మద్రాసునుండి శ్రీ శఫీ ధర్మారావుగారి సంపాదకత్వాన "జనవాణి" వార పత్రిక శ్రీ పిట్ల ఈశ్వరరావుగారి సంపాదకత్వాన విశాలాంధ్ర పక్షపత్రిక ఆనాటి క్లిష్ట పరిస్థితులలో పార్టీకి ఎంతగానో తోడ్పడ్డాయి.

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ రహస్య కాలంలో విశాలాంధ్ర అన్న పేరున ఒక సైక్లోస్టయిల్ పత్రికను కూడా నడిపింది.

తిరిగి ప్రజాశక్తి

నిర్బంధ కాలం అనంతరం తిరిగి 1951 నవంబరు 21వ తేదీన ప్రజాశక్తి వార పత్రికగా వెలువడింది. కొన్నాళ్ళు ద్వైవార పత్రికగా కూడా ప్రచురించబడింది.

ప్రజా యుగం

1952 జూన్‌లో హైదరాబాద్ నుండి తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన "ప్రజాయుగం" అనే వారపత్రిక ప్రారంభమై కొంతకాలం నడిచింది.

విశాలాంధ్ర దినపత్రిక

1952 జూన్ 22వ తేదీన విశాలాంధ్ర దినపత్రిక ప్రారంభమైంది. ఆంధ్ర తెలంగాణా ప్రజలను ఏకంచేసి, విశాలాంధ్ర రాష్ట్ర ఆశయం నెరవేర్చడానికి విశాలాంధ్ర దినపత్రిక కృషిచేసింది. విజయవాడ నుండి వెలువడి. తొలి దినపత్రిక గాను, కమ్యూనిస్టు ఉద్యమంపై తీవ్ర నిర్బంధ విధానం అనంతరం తిరిగి పార్టీని, ప్రజా ఉద్యమాలను పునర్నిర్మించుకొనడానికి ప్రధాన సాధనంగాను, పార్లమెంటరీ రంగంలో పార్టీ సాగించుతున్న కృషిని ప్రతిబింబించేదిగాను, విశాలాంధ్ర దినపత్రిక ఈ దశలో తన పాత్రను నిర్వహించింది.

1964 లో కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన చీలికతో కమ్యూనిస్టు ఉద్యమమే గాక, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమానికి ఎంతో నష్టం వాటిల్లింది. పార్టీలో వచ్చిన యీ చీలికను తట్టుకొని విశాలాంధ్ర దినపత్రిక నిలబడి కమ్యూనిస్టు ఉద్యమాన్ని వామపక్ష ప్రజాతంత్ర శక్తులను సమైక్యం చేసే లక్ష్యసాధనకు నిరంతరం కృషిచేస్తూంది.

పి. ఆర్.


ప్రజాశక్తి

సంపుటి 8 | విజయవాడ : 23—4—52 : బుధవారం | సంచిక 43

ఈ సంచికలో

స్వతంత్రభారత్‌లో భాగంగానే ఆంధ్రరాష్ట్రం

ఆంధ్ర జాతుయైక్యతకు కమ్యూనిస్టుపార్టీ పిలుపు

కాంగ్రెసు నాయకుల అబద్ధాల ప్రచార ఖండన

సోవియట్ యూనియన్‌లో పత్రికలు

పి. సూర్యమోహన్

ఏ దేశానికైనా పత్రికలు జీవనాడివంటివి. ఈ కాలంలో పత్రికలులేకుండా ప్రపంచాన్ని ఊహించడం చాలా కష్టం. ప్రజల అభిప్రాయాల్ని మలచడంలో, ప్రజల అభిప్రాయాలకు అద్దం పట్టడంలో పత్రికలు నిర్వహిస్తున్నపాత్ర అమోఘం. కొన్ని దేశాల్లో పత్రికలు ప్రజల అభిప్రాయాల్ని మార్చడానికే ఉపయోగపడతాయి. మరికొన్ని దేశాల్లో పత్రికలు ప్రజల ప్రయోజనాలను, వారిఅభిప్రాయాలను ప్రతిబింబింపచేస్తాయి. ఇందులో ఏ అంశానికి ప్రాముఖ్యం యిస్తున్నది, అది సామాజిక వ్యవస్థ అన్నదానిపై ఆధారపడివుంటుంది. ఉదాహరణకు పెట్టుబడిదారీదేశాల్లో, పత్రికలన్ని ప్రజల అభిప్రాయాల్ని మలచడానికి పనిచేస్తాయి, కాని సోషలిస్టుదేశాల్లో ప్రజలఅభిప్రాయాల్ని మలచడంతో, అంతకన్నా ముఖ్యంగా, వారి అభిప్రాయాలకు దర్పణంలా పనిచేస్తాయి. ప్రజల వాణిగా పనిచేస్తాయి. ఇక్కడ ప్రజల అభిప్రాయాల్ని మలచడమంటే వారిని ఉత్తమ లక్ష్యంవైపు మళ్ళించడానికి వీలైన విధంగా వారిని ఎడ్యుకేట్ చేయడం.

సోవియట్ యూనియన్‌లో పత్రికల గురించి తెలుసుకోవలసిన ఆసక్తికరమైన అంశాలు ఎన్నో వున్నాయి. సోవియట్ యూనియన్‌లో పాఠకుల సంఖ్య చాలా హెచ్చు. ఇందుకు ముఖ్యకారణం అక్కడ నిరక్షరాస్యత పూర్తిగా నిర్మూలించబడటమే.

సోవియట్ సమాజంలో పత్రికలకు విశేషమైన స్థానం వుంది. ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు, ఆఫీసు ఉద్యోగులు దాదాపుగా ప్రతిరోజూ పత్రికల్లో, మేగజైన్లలో వ్యాసాలు రాస్తుంటారు. తమ వారు పనిచేస్తున్న ఫ్యాక్టరీలలోని పని పరిస్థితుల గురించి, వారి విజయాలు, సమస్యల గురించి రాస్తూ వుంటారు. ఇది ఎంతో ముఖ్యమైన విషయం. అంతే కాదు పెరుగుతున్న పట్టణాభివృద్ధి, పౌర, రవాణా సంస్థల నిర్వహణ, పారిశుధ్యం గురించి కూడా తమ అభిప్రాయాలు తెలియజేస్తూ వ్యాసాలు వ్రాస్తుంటారు. అలాగే విడుదలైన కొత్త సినిమా గురించి, ప్రదర్శింపబడిన నాటకం గురించి, వెలువడిన కొత్త పుస్తకం గురించికూడా తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. అంటే దీని ప్రకారం, సామాన్య కార్మికునికి, సామాన్య పాఠకునికి పత్రికలద్వారా తన అభిప్రాయాలు వెలిబుచ్చే అవకాశం సోవియట్ యూనియన్‌లో వుంది.

దీనిప్రకారం సోవియట్ పత్రికలయొక్క ప్రజాస్వామిక స్వభావాన్ని అర్థం చేసుకోవచ్చు. సోవియట్ యూనియన్‌లో పత్రికలు హింసను, జాత్యహంకారాన్ని, జాతీయ దురహంకారాన్ని, సామాజిక వ్యతిరేక శక్తుల్ని ప్రోత్సహించవు, ప్రేరేపించవు.

సోవియట్ పత్రికలు ప్రభుత్వాన్ని విమర్శిస్తాయా?

ప్రతి సోవియట్ పత్రికలో పాఠకుల లేఖలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఆ పాఠకుల లేఖల్లో తరుచూ, మంత్రులపై, ప్రభుత్వ అధికారులపై విమర్శలు కనిపిస్తాయి కాని ఇక్కడ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి సోవియట్ యూనియన్‌లో పత్రికలు ప్రభుత్వాన్ని అకారణంగా విమర్శించవు. పాఠకుల లేఖలే విమర్శకు మూలాధారం. ఈ లేఖలు ప్రభుత్వాన్ని విమర్శించడమేకాక, సూచనలు చేస్తాయి ఫిర్యాదులు కూడా చేస్తాయి. పత్రికా సంపాదక సిబ్బంది యీ లేఖలన్ని జాగ్రత్తగా చదివి, ముఖ్యమైన ఉత్తరాలన్నీ ప్రచురిస్తుంది. తమపై వచ్చిన విమర్శపై సమాధానాలు యివ్వవలసిందిగా మంత్రులను, ప్రభుత్వ అధికారులను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కొనసాగించడానికి ప్రతి పత్రికలో ఒక ప్రత్యేక శాఖ వుంటుంది. సోవియట్ యూనియన్‌లో క్రొకొడైల్ అనే వ్యంగ్య, హాస్య పత్రిక వుంది. దీనికి ఎంతో ప్రఖ్యాతి వుంది. ఈ పత్రిక విశేషమేమిటంటే ఇది కార్టూన్ల రూపంలోను, హాస్యం ద్వారాను ప్రభుత్వాధికారులను విమర్శిస్తూ వుంటుంది. దీని విమర్శల ప్రభావం కూడా చాలా వుంటుంది.

దీనినిబట్టి సోవియట్ యూనియన్‌లో పత్రికా స్వాతంత్ర్యం వుందో లేదో అర్థం చేసుకోవచ్చు.

పత్రికలకు సమాచారం ప్రభుత్వసంస్థ ద్వారా కాక, తమ స్వంత విలేకర్ల ద్వారా, న్యూస్ ఏజెన్సీల ద్వారా సమాచారం పంపిణీ అవుతుంది. ఉదాహరణకు ఇజ్వెస్తియా అన్న పత్రికకు ఢిల్లీతోసహా ప్రపంచంలో అనేక ప్రాంతాల్లో 40 మంది విలేకరులున్నారు. అలాగే సోవియట్ దేశమంతటా కూడా వున్నారు వీరే పత్రికలకు వార్తలు, వ్యాఖ్యలు పంపుతూ వుంటారు.

కనుక పెట్టుబడిదారీ దేశాల్లోవలె ఇక్కడ వార్తలు తొక్కిపెట్టబడవు లేదా అసంపూర్తిగా, అసమగ్రంగా యీ వుండవు. దేశంలో ఏమూల ఏమి జరుగుతున్నా, ప్రపంచంలో ఎక్కడ ఏమి జరుగుతున్నా పూర్తి సమాచారం సోవియట్ పాఠకుడు పత్రికల ద్వారా తెలుసుకోగలడు.

అంతర్జాతీయ వార్తల్లో భారతదేశంవంటి వర్ధమానదేశాలపట్ల సోవియట్ పత్రికలు ప్రాధాన్యత కనుపరుస్తాయి. సోవియట్ పాఠకుడికి రాజకీయాలపై [illegible] ఎక్కువ. ప్రస్తుత ప్రపంచ సమస్యలేమిటో ప్రతి సామాన్య సోవియట్ పాఠకుడికి తెలుసు.

సోవియట్ యూనియన్‌లో పాత్రికేయుల జీవన పరిస్థితులు ఎంతో సంతృప్తికరంగా వుంటాయి. వారికి వచ్చే నిర్దిష్ట వేతనాలతోబాటు వారు అదనంగా వ్రాసే వ్యాసాలకు కూడా డబ్బు చెల్లించబడుతుంది.

సోవియట్ పత్రికలగురించి మరికొన్ని వివరాలు:

సోవియట్ యూనియన్‌లో 7 వేలకు పైగా వార్తా పత్రికలు, 4 వేలకు పైగా జర్నల్స్, మేగజైన్లు వున్నాయి. సోవియట్ యూనియన్‌లో ప్రతిరంగానికి ఒక పత్రిక వుంది. ట్రూడ్ (కార్మిక) సెల్స్కాయా జీజ్న్ (గ్రామీణ జీవితం) కామ్సొమోల్‌స్కాయా ప్రావ్దా (యువజన) క్రాస్నయా జ్వెజ్దా (రెడ్ స్టార్) సోవియట్‌స్కాయా కల్చూరా (సోవియట్ సంస్కృతి) సోవియట్‌స్కీ స్పోర్ట్ (క్రీడలు) ఒగొన్యోక్, రబోత్నిత్సా (గ్రామీణ మహిళలు) నోవీ మిర్ (నూతన ప్రపంచం - సాహిత్య మాస పత్రిక) నవకా ఇజిన్ (విజ్ఞానశాస్త్రం) ఇవికాక ప్రపంచ ప్రఖ్యాతి వహించిన ప్రావ్దా, ఇజ్వెస్తియా, క్రొకొడైల్ పత్రికలున్నాయి. ప్రావ్దా, ఇజ్వెస్తియావంటి కేంద్ర పత్రికలు దేశంలోని 40 ప్రాంతాలనుండి ఒకేసారి ముద్రించబడతాయి.

ప్రావ్దా ప్రస్తుత సర్క్యులేషన్ 10 మిలియన్లు, ఇజ్వెస్తియా 8 మిలియన్లు, ట్రూడ్ 7 మిలియన్లు, రబోత్నిత్సా 10 మిలియన్లు, క్రొకొడైల్ 10 మిలియన్లు సర్క్యులేషన్ కలిగివున్నాయి. సోవియట్ యూనియన్‌లో ఏ పత్రికా 15-25 కోపెక్కులకు మించి వెల వుండదు.

సాంఘిక పీడనకి వ్యతిరేకంగా


సజీవ దహనం

కంచికచర్లలో హరిజన బాలుని సజీవ దహనోదంతాన్ని మొట్టమొదటిగా బయటపెట్టింది 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర వాణీ!
విజయం నీది

—డా॥ సి. నారాయణరెడ్డి

నాలుగున్నర కోట్ల తెలుగుల
చీలని నాలికగా
ఉజ్వలించే శ్రామికవర్గాల
ఉదయారుణ జ్వాలికగా
క్రాంతి గీతాన్ని పలికించిన
శాంతి సైన్యాన్ని నడిపించిన
విశాలాంధ్ర వాణీ! విజయం నీది.
పుట్టగానే నీవు పలికిన
మొట్టమొదటి అక్షరం - అభ్యుదయం
ఆ అక్షరమే క్రమంగా ప్రసరించి
అగ్ని సంగీతంగా మారింది.
బడా బడా పెత్తందార్ల
మడమల కింద నలిగిపడ్డ
బక్క రెక్కలను ఉక్కు కడీలుగా తీర్చింది.
వడ వడ వణికే బడుగు బక్కలను
వడిసెల గుండుగా మార్చింది.
నాటికి నేటికీ నీ వాణి
కార్మిక కర్షక యువజన
చైతన్య ధారా త్రివేణి.
ఇరవై రెండేళ్ళు గర్జించావు
జర పెరుగని సింగంలా.
కోటి గొంతులతో ఘోషించావు
క్రుద్ధ సాగర తరంగంలా
ఆ గర్జన ఇంకా మిన్నుముట్టాలని
ఆ ఘోషణ ప్రతీపశక్తుల
పన్నాగాలను బద్దలు కొట్టాలని
వేయి గుండెలతో కోరుకుంటున్నారు
విశాలాంధ్ర వాణీ
అశ్రాంత దీక్షతో సాగిపో
అంతిమ విజయం నీది.

సమ సమాజ స్థాపనాశయంతో

అర్ధ శతాబ్దంగా కమ్యూనిస్టు పత్రికల అవిరళ కృషి

యావత్ ప్రపంచాన్ని కుదిపివేసిన మహత్తర సంఘటన 1917 లో రష్యాలో జరిగింది. అదే అక్టోబరు మహా విప్లవం. మార్క్స్, ఏంగిల్సు కలలుకన్న సోషలిస్టు రాజ్యావతరణ. అక్టోబరు విప్లవ తరంగాలు పలు దేశాలలో వ్యాపించి, పలు దేశాల్లో నవ సమాజ నిర్మాణం కొరకు ఆకాంక్షిస్తున్న పురోగామిశక్తులకు నూతన పథాన్ని చూపెట్టాయి. ఆ విప్లవానంతరం క్రమంగా యూరప్, ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా ఖండాలలోని పెక్కు దేశాల్లో కమ్యూనిస్టుపార్టీలు స్థాపించబడ్డాయి. శక్తివంతమైన పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం కొరకు, సోషలిస్టు సిద్ధాంతాల ప్రచారం కొరకు పార్టీ పత్రికలు కూడా ప్రారంభించబడ్డాయి.

భారతదేశంలో ప్రారంభం

మొదటి ప్రపంచ యుద్ధానంతరం భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస పాలితత్వానికి వ్యతిరేకంగా జాతీయ విముక్తి కొరకు మహోద్యమం చెలరేగింది. సరిగ్గా ఆ కాలంలోనే — 1922 ప్రాంతంలో భారతదేశంలో సోషలిస్టు భావాలు ప్రవేశించి బొంబాయి, కాన్పూర్, కలకత్తాలోని కార్మిక వర్గంలో కాలూనాయి. నవసమాజం కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పరితపిస్తున్న భారతీయ యువకులను ఈ భావాలు ఉత్తేజపరిచాయి.

శ్రీ డాంగేచే 1922 లో ఇంగ్లీషు భాషలో 'సోషలిస్టు' పేరుతో ఇంగ్లీషు వారపత్రిక స్థాపించబడింది. మన దేశంలో సోషలిస్టు భావాలను ప్రచారం చేయడానికి ప్రారంభించబడ్డ మొట్ట మొదటి పత్రిక అదే. 1924లో శ్రీ డాంగే అరెస్టుకావడంతో ఆ పత్రిక ఆగిపోయింది.

ఆదివారం అనుబంధం ఎడిటింగ్ విభాగం

ఆ తరువాత మార్క్సిస్టు సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి, కార్మిక, కర్షక విద్యార్థి, యువజన వర్గాలను సంఘటిత పర్చడానికి వీలుగా పార్టీ కేంద్రం నుండే గాక వివిధ భారతీయ భాషల్లో కూడా రహస్య కరపత్రాలు, బులిటెన్లు పత్రికలు ముద్రించడం ప్రారంభమయింది. వాటిలో ఉర్దూ వారపత్రిక ఇన్‌కిలాబ్ (1922) పంజాబీ మాస పత్రిక కిర్తి (1925) గణించదగినవి. ఉజ్వల సమాజం కోసం గత అర శతాబ్ది కాలంగా భారత్ ప్రజలు సలుపుతున్న పోరాటాల చరిత్రలో కమ్యూనిస్టు పత్రికల చరిత్రకూడా మిళితమైవుంది.

కమ్యూనిస్టు పత్రికలు శ్రామిక ప్రజలు, ప్రగతిశీలురు జరిపే సమరశీల పోరాటాలకు ప్రోత్సాహమిస్తూ, కఠోర నిర్బంధాలను ఎదుర్కొంటూ దశలు దశలుగా అభివృద్ధి చెందాయి: స్వాతంత్ర్య పోరాటంలో ఉజ్వలమైన పాత్రను నిర్వహించాయి. భూస్వాములు, జాగీర్దారులు, స్వదేశీ సంస్థానాధీశుల దుష్పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహోజ్వల పోరాటాల్లో అగ్రశ్రేణుల్లో నిలబడ్డాయి. గుత్త పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికవర్గం జరిపే పోరాటాల్లో ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. ఈ మహత్తర పోరాటాలలో పత్రికా సంపాదకులు, కార్మికులు ఎన్నో చిక్కులకు నిర్బంధాలకు, కారాగార శిక్షలకుగురై కఠోర పరీక్షలను తట్టుకొని నిలబడ్డారు.

కాన్పూర్ కుట్రకేసు పేరుతో బ్రిటిష్ పాలకులు 1924 లో పెక్కుమంది కార్మిక నాయకులను బంధించారు. ఆ దమన తత్వం దేశవ్యాపితంగా పెద్ద సంచలనాన్ని కలిగించింది. సరిగా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశంలో నలుమూలలకు వ్యాపించడం ప్రారంభమయింది. 1925-29 మధ్య కాలంలో పార్టీచే వివిధ ప్రాంతీయభాషల్లో ముఖ్యంగా ఉత్తరభారత దేశంలో పెక్కు పత్రికలు ప్రచురించబడ్డాయి అసంఖ్యాకంగా రహస్య కరపత్రాలు, బులిటెన్లు ముద్రించబడ్డాయి. ఆనాడు పార్టీ ప్రచురించిన పత్రికల్లో లాంగలి, గణవాణి (బెంగాల్) స్పార్క్, క్రాంతి (బొంబాయి) కీర్తి (పంజాబ్) ముఖ్యమైనవి. పార్టీ పత్రికలు చదివి పునీతులైన వారిలో కమ్యూనిస్టులేగాక నాటి కాంగ్రెస్ వాదులు పలువురు కూడా అసంఖ్యాకులుగా వున్నారు, ఆనాటివారిలో విఠల్‌భాయ్‌పటేల్, జవహర్ లాల్ నెహ్రూ, రఫీ అహ్మద్ కిద్వాయ్, ఇందూలాల్ యాగ్నిక్, భగత్‌సింగ్, బటుకేశ్వర్ ముఖ్యులు. చిట్టగాంగ్ విప్లవవీరుల్లో ప్రతి ఒక్కరూ పార్టీపత్రికలను చదివి ఉత్తేజితులైనవారే. పై విషయాలను దృష్టిలో పెట్టుకుంటే జాతి జీవితాన్ని తీర్చిదిద్దడంలో కమ్యూనిస్టు పత్రికల విశిష్ట పాత్రను గూర్చి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

కమ్యూనిస్టు ఉద్యమం పెరుగుదల

1930-32 నాటి శాసనోల్లంఘన ఉద్యమం విఫలం కావడంతో కాంగ్రెసులోని పెక్కుమంది యువకులు సోషలిస్టు భావాలవైపు ఆకర్షింపబడ్డారు. 1935 తర్వాత మార్క్సిస్టు భావాలు వివిధ రాష్ట్రాల్లో వేగంగా అభివృద్ధి చెందాయి. భారత్ కమ్యూనిస్టు ఉద్యమంలో ఈ దశను ఒక మూల మలుపుగా పేర్కొనవచ్చును. సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురించబడ్డ పత్రికలు, పుస్తకాలతో పాటు ఇంగ్లాండునుండి రహస్యంగా భారతదేశంలో ప్రవేశించిన కరపత్రాలైన "ఇన్ ప్రికార్, (అంతర్జాతీయ వార్తా ప్రేరణ) లేబర్ మంత్లి (బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ మాసపత్రిక), ఆంగ్లంలో ప్రచురించబడ్డ సోషలిస్టు సిద్ధాంత గ్రంథాలు, సోవియట్ రష్యా పురోగాభివృద్ధిని తెలియపర్చే గ్రంథాలు ఎంతగానో దోహదం చేశాయి.

ఎంతో వ్యయ ప్రయాసతో పోలీసుల కనుగప్పి ప్రయాణంచేసే యీ సాహిత్యం సత్య మార్గాన్వేషణలో వున్న యువకులకు, విద్యార్థులకు అమృతంతో సమానంగా ఉపకరించేవి.

క్రి. శే. శ్రీ యస్. వి. ఘాటే ఆధ్వర్యాన మద్రాస్ నుండి వెలువడిన 'న్యూఏజ్' ఇంగ్లీష్ మాసపత్రిక దక్షిణ భారతదేశంలో మార్క్సిస్టు భావాల వ్యాప్తికి, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఎనలేని సాయం చేసింది.

శ్రీ జోషి సంపాదకత్వాన 1937 లో బొంబాయిలో ప్రారంభించబడ్డ 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతో పాటు, ఐక్యమైన ప్రజా సంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తరువాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమయింది. పార్టీచే 1937 లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం 1939 లో ప్రారంభమయింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్నికూడా యుద్ధంలో దించారు. ఆకాలంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని విమర్శించినపత్రికలు క్రూరంగాఅణచి వేయబడ్డాయి. కేంద్ర పార్టీ నడిపే 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు వివిధ భారతీయ భాషల్లో ముద్రించబడే పార్టీ పత్రికలు కూడా నిషేధించబడ్డాయి. ఆ కాలంలో పార్టీ ఎంతో వ్యయప్రయాసలకోర్చి వివిధభాషల్లో పరిమిత స్థాయిలోనైనా రహస్య పత్రికలను నడప గలిగింది. ఆంధ్రదేశంలో కూడా కమ్యూనిస్టు పార్టీ 'స్వతంత్రభారత్' అను పత్రికను రహస్యంగా అచ్చువేసి పంచడానికి పూనుకొంది.

ఉజ్వల దశ

ప్రపంచ రాజకీయ రంగంలో వచ్చిన మార్పులదృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగించబడింది. అటు తరువాత 1948 వరకూ పార్టీ, ప్రజా సంఘాలు పరుగులు వేస్తూ అభివృద్ధి చెందాయి. పార్టీ, ప్రజా సంఘాలు, సాంస్కృతిక ఉద్యమాల ఆధ్వర్యాన వివిధ భారతీయ భాషల్లో అసంఖ్యాకంగా పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఈ కాలంలోనే పార్టీ పత్రికలు పరిణత స్థాయి నందుకున్నాయి. కమ్యూనిస్టు పత్రికల చరిత్రలో ఈ కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొనవచ్చును.

యుద్ధకాలంలో జాతీయ నాయకుల విడుదల కోసం, బ్లాక్ మార్కెటీర్లకు వ్యతిరేకంగా పార్టీ పత్రికలు గట్టిగా కృషి సల్పాయి. అన్నిటికి మించి ఫాసిజం యొక్క రాక్షస కృత్యాలను గూర్చి కళ్ళకు కట్టినట్టు ప్రచారం చేశాయి.

1948-52

ఈ మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురి అయింది. అసంఖ్యాకంగా నాయకులను, వేలాది కార్యకర్తలను కాంగ్రెస్ ప్రభుత్వం జైల పాలున పెట్టుకుంది. కమ్యూనిస్టుపార్టీకి అదొక అగ్ని పరీక్ష.

ఆనాడు దేశవ్యాపితంగా కమ్యూనిస్టు పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి అయినప్పటి జీవన్మరణ పోరాటకాలంలో కూడా జంకుగొంకు లేకుండా పార్టీ ఎన్నో రహస్యకరపత్రాలను, పత్రికలను ప్రచురించ గలిగింది. పార్టీ సానుభూతిపరులు ప్రభుత్వ ఆటంకాలను తట్టుకొంటూనే బహిరంగంగా పెక్కు పత్రికలను ముద్రించగలిగారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం నిర్బంధకాలంలో కూడా బొంబాయిలో బహిరంగంగా పని చేస్తూ వుండేది. ప్రభుత్వ నిర్బంధ విధానాలను, నిషేధాజ్ఞలను తట్టుకుంటూనే పార్టీ కేంద్రం నుండి ఇంగ్లీషు వారపత్రిక వివిధ పేర్లతో వెలువడింది.

కేంద్ర పత్రికలు

1945 లో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం జరిగిన తరువాత పార్టీ శాఖలు, ప్రజాసంఘాలను ఉత్తేజపరుస్తూ, మార్గదర్శకంగా పార్టీ కేంద్రంనుండి బహిరంగంగా, రహస్యంగా అనేక పత్రికలు ప్రచురించబడ్డాయి.

శ్రీ పి. సి. జోషి సంపాదకత్వాన బొంబాయినుండి వెలువడ్డ నేషనల్ ఫ్రంట్ వారం వారం జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలను వివరిస్తూ, కార్మిక, రైతు, విద్యార్థి పోరాటాలను తెలియజేస్తూ, వర్గ సంఘాల నిర్మాణానికి ప్రోత్సాహమిస్తూ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పునాదులు వేసింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే ఆ పత్రిక నిషేధించబడింది తరువాత వివిధరాష్ట్రాల మధ్యసంధాన కర్తగాను, సిద్ధాంత పత్రికగాను రహస్యంగా 'కమ్యూనిస్టు' పేరుతో ఇంగ్లీష్ మాస పత్రిక ప్రచురించబడింది. ఆ నాడు అధికారులు, పోలీసులు బొంబాయిలో మనకు పెద్ద ప్రెస్ వుండేదని భావించేవారు. కాని, ఒక చిన్న ప్రెస్సు మాత్రమే మనకు వుండేది. ఆ ప్రెస్సు కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగర మంతా గాలించారు కాని, ప్రెస్ స్థావరం మాత్రం తెలుసుకోలేక పోయారు. ఆనాడు కమ్యూనిస్టు పత్రికను, గ్రంథాలను ప్రచురించే కార్యక్రమంలో శ్రీ పి. సి. జోషి, శ్రీ అధికారి నిర్విరామంగా కృషి సల్పారు బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతో మంది యువకులు కంపోజిటర్లుగా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజులలోనే తెలుగుదేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్సులో పని చేస్తూ మృతి చెందాడు. పార్టీ నడిపిన రహస్య పత్రికల చరిత్రలో ఆ కామ్రేడ్ పేరు నిత్య నూతనంగా వెలుగొందుతుంది.

శ్రీ నరేంద్రదేవ్

1942 లో పార్టీపై నిషేధం తొలగించబడింది. పత్రికలు బహిరంగంగా ప్రచురించుకోడానికి అవకాశం ఏర్పడింది. కాని దీర్ఘకాలం రహస్యంగా పనిచేయడానికి అలవాటుపడ్డ కామ్రేడ్సు బహిరంగంగా పని చేయడానికి ఎంతోయిబ్బందిపడ్డారు. ఒకపాత షాప్ సిలిండర్ ప్రెస్సునుపార్టీ కొనుగోలు చేసింది. ఆప్రెస్సును ముద్దుగా 'తాత' అని పిలిచేవారు. దేశవ్యాపితంగా అసంఖ్యాక విద్యావంతులను ఉత్తేజపరచిన 'పీపుల్సు వార్' ఇంగ్లీషు వారపత్రిక, పెక్కు మార్క్సిస్టు గ్రంథాలు ఆ ముసలి ప్రెస్సులోనే ముద్రించబడ్డాయి

అత్యుత్తమ సామాజిక వ్యవస్థ అయిన సోషలిస్టు సామాజిక వ్యవస్థకోసం అవిరళంగా కృషిసల్పుతున్న పార్టీ పత్రికల్లో పనిచేయడానికి, త్యాగాలు చేయడానికి ఎంతో మంది కామ్రేడ్సు ఉత్సాహ పడుతూ వుండేవారు. ఆనాడు కేంద్ర పార్టీ పత్రికల్లో పనిచేస్తూవుండిన ఎడిటర్లు, వర్కర్లు అందరూ హోల్‌టైమర్లే. అదే విధంగా వేతనాలలో కూడా వ్యత్యాసం వుండేదికాదు. ప్రతి ఒక్కరికి 25 రూ॥ వేతనం యివ్వబడేది, కుటుంబం వున్న వారికి మాత్రం అదనంగా 30 రూ॥ అలవెన్సు యివ్వబడేది. ప్రెస్సులో పనిచేసే వారిలో పెక్కు మంది బ్రహ్మచారులుగా వుండేవారు.

పార్టీ కేంద్రం 1943 లో 35 వేల రూ॥ వెచ్చించి లైనో టైప్ కంపోజింగ్ మెషిన్ను కొనుగోలు చేసింది. పని వత్తిడిగావుండటం వల్ల ఆ రోజుల్లో రెండుషిఫ్టులు నిర్వహించబడేవి అవసరం అయినపుడుషిఫ్టుండి రోజుకి 20 గంటలు పనిచేసేది. అసంఖ్యాకంగా కరపత్రాలు, పుస్తకాలుగాక వారపత్రికలు 70వేల కాపీలు ఆ ప్రెస్‌లో ముద్రించబడేవి.

ప్రెస్ పై దాడి

వీరోచిత ప్రతిఘటన

కార్మికవర్గ శత్రువులు కమ్యూనిస్టు పార్టీని నాశనం చేయాలని నిరంతరం కలలుకంటూ వుంటారు. సమయం దొరికనపుడు పార్టీ కార్యాలయాల పైన, ప్రెస్సుల పైన దాడులు చేస్తూ వుంటారు. క్విట్ ఇండియా ఉద్యమంలో తమతో కలసిరాలేదనే కక్షతో యుద్ధకాలంలో కాంగ్రెస్ వారు కమ్యూనిస్టుపార్టీపై కారాలు మిరియాలు నూరుతూ వుండేవారు. బొంబాయిలో కాంగ్రెస్ తదితర పార్టీలకు చెందినవారు 1945 జనవరిలో జనాన్ని రెచ్చగొట్టి పార్టీ ప్రెస్‌పై దాడి చేయించారు, ప్రెస్‌లోని ప్రతిఒక్క కార్మికుడూ దెబ్బలకు గురైనారు. దాడిచేసిన మూక ఒక్కొక్క కార్మికునికి వందమందిచొప్పున వున్నా కార్మికులు చలించలేదు. వర్గ చైతన్యంతో ప్రెస్ సిబ్బంది సంఘటితంగా నిలబడి, దాడిచేసిన మూకను తరిమికొట్టింది.

దుండగులదాడిలో అచ్చుయంత్రం దెబ్బతింది. న్యూస్ ప్రింట్ కాల్చివేయబడింది. కమ్యూనిస్టుల చైతన్యం సరిగా అర్థం కాని పార్టీ వ్యతిరేకులు ఒక్క వారం కూడా పత్రిక వెలువడదని ఆనంద పడారు. కాని, ఏదీ ప్రజల వాణి ఒక్క రోజుకూడా ఆగిపోలేదు. సదానంద్ ఫ్రీ ప్రెస్ జర్నల్, ప్రెస్‌లో రెండువారాల పాటు పార్టీ పత్రికలు ముద్రించబడ్డాయి.

ప్రెస్‌పై దాడి జరిగిన మరునాటిరోజున కాంగ్రెస్ 'ఉక్కు మనిషి' వల్లభాయ్ పటేల్ ప్రెస్సు వద్దకువచ్చి దెబ్బలుతిన్న కార్మికులను, విరగగొట్టబడ్డ యంత్రాలను చూచి చలించిపోయాడు. కమ్యూనిస్టుపార్టీ నష్టపరిహారం కోసం డిమాండు చేసింది. పరిహారం 20 వేల రూపాయలు చెల్లించబడ్డాయి.

అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడులు చేశారు. ఒకసారి బాంబులను కూడా విసిరివేశారు.

తిరిగి నిర్బంధం

ఐదులక్షల పెట్టుబడితో 1947 లో పార్టీ కేంద్ర ప్రెస్, పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ అభివృద్ధి చేయబడ్డాయి. మొదటి సారిగా వ్యాపార ప్రాతిపదికపై ప్రెస్‌లో పనిచేయడానికి బయటవారినికూడా ఒప్పుకోవడం జరిగింది. శ్రీ రణదివే నాయకత్వాన 1948-51 మధ్య కాలంలో పార్టీ దుందుడుకు వాద పంథాను అవలంబించడంవల్ల దేశ వ్యాపితంగా పార్టీ శాఖలు, కార్యాలయాలు, ముద్రణాలయాలు భయంకరమైన రూపంలో ప్రభుత్వదాడులకు గురైనాయి. బొంబాయి లోని ప్రెస్ సీలుచేయబడింది ఈ చర్య ప్రైవేట్ ఆస్తిపై దాడిగా బొంబాయి హైకోర్టులో పార్టీ దావా వేసింది. హైకోర్టు పార్టీకి అనుకూలంగా తీర్పునిచ్చింది. ప్రభుత్వాధికారులు ప్రెస్సుకు వేసిన సీలును తొలగించి వేశారు.

కేంద్రపార్టీ ప్రెస్, పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ 1954 లో బొంబాయినుండి ఢిల్లీకి తరలించబడ్డాయి. 10 లక్షల రూ॥ పెట్టుబడితో ప్రెస్, ప్రచురణాలయం అభివృద్ధి చేయబడ్డాయి. అటు తరువాత న్యూయేజ్ ప్రెస్ ఢిల్లీలో ప్రసిద్ధి కెక్కిన ప్రెస్సులలో ఒకటిగా గణుతి కెక్కినది

1945-49 మధ్య వివిధ కాలాల్లో డాక్టర్ జి. అధికారి, యం. బి. రామ్, వి. యం, కౌల్ సంపాదకులుగా 'పీపుల్సు యేజ్' ఇంగ్లీష్ వారపత్రిక వెలువడింది. మరాఠీ, గుజరాతి, హిందీ, ఉర్దూ భాషల్లో కూడా పీపుల్సు యేజ్ వారపత్రిక ముద్రించబడింది.

1948లో తిరిగి తీవ్రమైన రూపంలో పత్రికలపై దాడి ప్రారంభమయింది. బొంబాయిలో పార్టీ ప్రెస్ లీగల్‌గా పనిచేస్తూ వున్నా ప్రెస్‌లో ముద్రించబడే పత్రికలు పదే పదే నిషేధాజ్ఞకు గురైనాయి. ఇంగ్లీషు వారపత్రిక నిషేధాజ్ఞను తట్టుకుంటూ, న్యూయేజ్, కరెంట్ ఎఫైర్సు, పీపుల్సు హెరాల్డు, క్రాస్ రోడ్సు పేర్లతో వెలువడింది.

నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తరువాత ఆ పత్రికలు నిషేధించబడ్డాయి. తరువాత 1950-51 మధ్యకాలంలో మరాఠీ భాషలో 'యుగాంతర్'. గుజరాతీ భాషలో 'నై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తరువాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా పనిచేయ సాగింది. దానితో పార్టీ పత్రికల చరిత్రలోకూడా నూతన అధ్యాయం ప్రారంభమయింది. దేశ వ్యాపితంగా వివిధ భాషల్లోనూ పెక్కు పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఈ పత్రికలు శ్రామిక వర్గ హక్కులకొరకు, భారతదేశంలో ప్రజాతంత్ర ప్రభుత్వం కొరకు నిర్విరామంగా కృషి సల్పుతున్నాయి.

'విశాలాంధ్ర' రోటరీ విభాగం

పార్టీ కేంద్రం నుండి (1952 నుండి) న్యూయేజ్ ఇంగ్లీష్ వారపత్రిక, జనయుగ్ హిందీ వారపత్రిక, హయాత్ ఉర్దూ వారపత్రిక (1953 నుండి) ప్రచురించబడుతూ వున్నాయి.

1952 కు పూర్వం అటు తర్వాత పార్టీ కేంద్రంనుండి ప్రచురించబడ్డ సిద్ధాంత పత్రికల్లో 'కమ్యూనిస్ట్' (1934, 1936-41 1947-50) పార్టీ లెటర్ (1941-43, 1951-54) న్యూయేజ్ (1952-64) పార్టీ లైఫ్ (1965) ముఖ్యమైనవి. పై తెలిపిన పత్రికలన్నీ మాసపత్రికలే.

కేంద్రపత్రికలేగాక ప్రాంతీయభాషల్లో ప్రచురించబడే కమ్యూనిస్టు పత్రికలు కూడా సుదీర్ఘమైన చరిత్రను కలిగివున్నాయి.

1964 లో పార్టీ చీలికవల్ల పార్టీ, ప్రజా సంఘాలతోపాటు పార్టీపత్రికలుకూడా కొంత మేరకు బలహీన పడ్డాయని చెప్పక తప్పదు. పార్టీ చీలిన తరువాత మార్క్సిస్ట్ పార్టీ వారు దేశవ్యాపితంగా రెండే రెండు దిన పత్రికలను - స్వాధీనత (బెంగాల్) దేశాభిమాని (కేరళ) మాత్రం, స్వాధీనం చేసుకోగలిగారు.

చీలిక వాదులు తెచ్చిపెట్టిన ఆటంకాలను అతిక్రమించి తిరిగి దేశవ్యాపితంగా కమ్యూనిస్టు పత్రికలు పురోగమిస్తూ వున్నాయి.

తెలుగు, బెంగాలీ, పంజాబీ, మళయాళీ భాషల్లో మాత్రం పెక్కు సంవత్సరాలుగా కమ్యూనిస్టు దినపత్రికలు ప్రచురించబడుతూ వున్నాయి తమిళ్, మరాఠీ, గుజరాతీభాషల్లో కొద్ది రోజులు మాత్రం దినపత్రికలు ప్రచురించబడ్డాయి కాని ఒరియా, అస్సామీ, కన్నడ, కాశ్మీరీ, ఉర్దూ, హిందీ భాషల్లో కమ్యూనిస్టుపార్టీ యిప్పటివరకూ దినపత్రికను ప్రారంభించలేక పోయింది. ఏ ఏ జాతీయ ప్రాంతాల్లోనైతే కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాలు బలోపేతంగా అభివృద్ధి చెందుతాయో ఆ ప్రాంతంలో మాత్రమే దినపత్రికలు మనగలవు.

టెలి ప్రింటర్స్ సెక్షన్

భారతదేశ జనాభాలో మూడింట రెండు వంతులు హిందీభాష మాట్లాడేవారే ఈ హిందీభాష మాట్లాడే ప్రాంతంలో 120 దిన పత్రికలు ప్రచురించబడుతూ వున్నా వాటిలో గ్రామీణ ప్రజల శ్రేయస్సుకోసం కృషి సల్పే పత్రిక ఒక్కటి కూడా లేదు. ఈ పరిస్థితివల్ల భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీవ్ర నష్టం కలుగుతూ వుందని ప్రత్యేకించిచెప్పనవసరంలేదు. భారతకమ్యూనిస్టుపార్టీ కొద్ది రోజుల్లో హిందీ దిన పత్రికను ప్రారంభించబోతూ వుంది. హిందీ భాష మాట్లాడే ప్రాంతంలో గ్రామీణ ప్రజానీకానికి, ఆ పత్రిక ఉత్తేజకరంగా వుంటుందని ఆశిద్దాం.

కమ్యూనిస్టుపార్టీ, పార్టీకి సన్నిహితంగా వుండే ప్రజా సంఘాలు దేశవ్యాపితంగా ప్రచురించే పత్రికల సంఖ్య రెండువందలకుమించి వుంది. భారతదేశంలో ఒక రాజకీయ పార్టీ ప్రచురించే పత్రికలసంఖ్యలోను, సర్క్యులేషన్ లోను కమ్యూనిస్టుపార్టీదే అగ్రస్థానం. అయినప్పటికి మన పార్టీ పత్రికల మొత్తం సర్క్యులేషన్ 4 లక్షలకు మించలేదు భారతదేశంలో సుమారు 60 కోట్ల జనాభా గలిగిన ఒక మహా దేశాన్ని దృష్టిలో పెట్టుకుంటే మన పార్టీ పత్రికల సర్క్యులేషన్ చాలా స్వల్పమని ప్రత్యేకించి చెప్ప నవసరంలేదు. పెక్కు పెట్టుబడిదారీ దేశాల్లోని కమ్యూనిస్టుపార్టీలచే ప్రచురింపబడే పత్రికలతో పోల్చి చూచినపుడు మన పత్రికలు ఎంతస్థితిలో వున్నవని చెప్ప వచ్చు. కొన్ని మాసాలకు పూర్వం నేను మాస్కోలో వున్నప్పుడు ఈ విషయాన్ని గ్రహించగలిగాను. కాని, ఇటాలియన్, ఫ్రెంచి, జపానీస్ కమ్యూనిస్టుపార్టీల దినపత్రికల (వరుసగా లాయూనిటే, లాహూమనైట్, అకహాట) సర్క్యులేషన్ (ఒక్కొక్క పత్రిక సర్క్యులేషన్) 10 లక్షల కాపీలను మించివుంది దానితోపోల్చినపుడు మన పత్రికల సర్క్యులేషన్ చాలా తక్కువగా వుంది. ఇటలీ, ఫ్రాన్సు, జపాన్ దేశాల్లో కార్మికోద్యమాలు బలోపేతంగా పెంపొందడంవల్ల కార్మికుల హక్కుల కొరకై పోరాడే కమ్యూనిస్టు పత్రికల సర్క్యులేషన్ గణనీయంగా పెరిగింది.

ప్రజలతో పత్రికలు

వర్గ సమాజంలో ఆర్థిక, సాంఘిక హక్కులు న్యాయమైన అత్యధిక సంఖ్యాక జనసందోహం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో నవజీవనాన్ని ఆకాంక్షిస్తూ వుంటారు. అట్టి జీవితం కొరకు ఆందోళన చేస్తూ వుంటారు.

కమ్యూనిస్టు పత్రికలు అక్షరాలా కార్మిక వర్గ దృక్పథం కలిగి, సోషలిస్టు విప్లవం కొరకు దీక్షతో పనిచేస్తూ వుంటాయి. ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా తమ లక్ష్యాన్ని వదులుకోవు ఆ విధంగా వదులుకొన్ననాడు అవి కమ్యూనిస్టు పత్రికలుగా పరిగణింపబడవు

కమ్యూనిస్టు పత్రికలయొక్క మరొక ముఖ్య కర్తవ్యం. పార్టీ నిర్మాణాన్ని, సమరశీల స్వభావాన్ని పెంపొందించడం పార్టీపత్రిక, పార్టీప్రచారక సాధనంగాను, ఉద్యమ నిర్మాతగాను, శక్తివంతమయిన సాధనంగాను తన పాత్రను నిర్వహించ వలసివుంది.

విప్లవ పోరాటంలో పత్రికల పాత్రనుగూర్చి వివరిస్తూ లెనిన్ యిలా అన్నారు.

"పార్టీపత్రిక సమిష్టి ఆందోళనకారుడు మాత్రమేకాదు. సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా."

పై విషయాన్ని గమనిస్తే పాఠకుకి, పార్టీ పత్రికకు మధ్యవున్న విడదీయరాని సంబంధం బోధపడుతుంది.

శ్రామికవర్గం తన స్వంతపార్టీ - విప్లవకర పార్టీ కలిగివున్నప్పుడే ఆ వర్గం యొక్క ప్రయోజనాలు నెరవేరుతాయి. అట్టి పార్టీ కమ్యూనిస్టుపార్టీ గాక ప్రపంచంలో మరే పార్టీ గాదు

మార్క్సు, ఏంగిల్సు లెనిన్ ప్రవచించిన రూపంలో భారత కమ్యూనిస్టుపార్టీ పత్రికలు శ్రామిక ప్రజల హక్కులకొరకు, సమరశీల కార్మికవర్గపార్టీ అభివృద్ధి కొరకు దశాబ్దాలుగా నిర్విరామంగా కృషిసల్పుతున్నాయి

ప్రాంతీయభాషల్లో పత్రికలు

భారతదేశంలోని ప్రముఖ భాషలు అన్నింటిలోనూ కమ్యూనిస్టు పత్రికలు ప్రచురింపబడుతూవున్నాయి. వాటికి సంబంధించిన సమాచారం ఈ క్రింద యివ్వబడింది

'విశాలాంధ్ర' తెలుగు దినపత్రిక 'జనశక్తి' తమిళ వారపత్రిక 'మనియా', ఒరియా వారపత్రిక. 'కాలాంతర్' బెంగాలీ దినపత్రిక మరియూ వారపత్రిక, 'జనమత్' అస్సామీ వారపత్రిక, 'కలావో' మణిపురి దినపత్రిక, 'త్రిపురార్ కథ' త్రిపుర (బెంగాలీ భాష) వారపత్రిక, 'హమారా కాశ్మీర్' కాశ్మీరీ వారపత్రిక, 'నయా జమానా' పంజాబీ దినపత్రిక, 'జనతారాజ్' గుజరాత్ వారపత్రిక, 'యుగాంతర్' మహారాష్ట్ర వారపత్రిక, 'అరుణ' కన్నడ వారపత్రిక, 'జనయుగం' మళయాళం దినపత్రిక.

హిందీలో ప్రచురింపబడే పత్రికలన్నీ వారపత్రికలే. అవి: హిమాచల్ జనత హిమాచల ప్రదేశ్, హరియానా సర్వస్ (హరియానా), లాల్ కారవాన్ (మధ్య ప్రదేశ్), జనశక్తి (బీహార్).

---

21 ఏళ్ళ క్రితం

[హైదరాబాద్ సెంట్రల్ జైలులోని రాజకీయ డిటెన్యూలు 1952 జూన్ 22 వ తేదీ 'విశాలాంధ్ర' వెలువడుతున్న సందర్భంలో వ్రాసిన లేఖలోని భాగాలు.]

హైదరాబాద్, జూన్ 20 - 1952

'విశాలాంధ్ర'లో ప్రజారాజ్య స్థాపనే ప్రధానాశయంగా 22-6-52 వ తేదీన నీవు వెలువడుతున్నావని తెలుసుకొని నీరాకకై ఎంతో కాలంనుండి ఎదురుచూస్తున్న మేము అమిత ఆనందభరితుల మయ్యాము....

....ఈ నరకకూపంలో ....భయానక మొగాలతో ....చిక్కి శల్యావశిష్టులమైయున్న మేము నీ జన్మదిన పండుగను ఆహ్లాద కరంగా జరుపుకుంటున్నాం. నీ జన్మదినాన విశాలాంధ్ర ప్రజానీకం గ్రామ గ్రామాన సుస్వాగతం చెబుతూ, పండుగ జరుపుకుంటారు. అలాంటి పండుగ సమయంలో విశాలాంధ్ర ప్రజల బిడ్డలమైన మేము మా తల్లి - దండ్రులతో కలిసి వారి ఆనందంలో భాగము పంచుకోలేని స్థితిలో ఉన్నందుకు మా హృదయాలు క్షోభ చెందుతున్నాయి.

'విశాలాంధ్రా !' నిన్ను దర్శించు భాగ్యం మాకులేనందుకు విచారిస్తున్నాం. మా బంధ విముక్తికి, విశాలాంధ్రలో ప్రజారాజ్యాన్ని స్థాపించేందుకు నీవు పాటుపడతావనటంలో మా కెట్టి సందేహంలేదు. విశాలాంధ్ర ప్రజలు వివిధరంగాలలోని పోరాటాల యొక్క ప్రతిబింబమైన నీకు అన్నిరకాల సహాయం చేస్తారు.

....విశాలాంధ్రలో మారు మూలలకు వెళ్ళి పీడిత ప్రజల విముక్తి పోరాటంలో నీ కర్తవ్యాన్ని అచంచలంగా నిర్వహించ గలవని ఆశిస్తున్నాం. మా బొందిలో కొనవూపిరి ఉన్నంతవరకు నీ నీడనే నడుస్తామనీ, నీ కండగా ఉంటామనీ హామీ యిస్తున్నాం.

'విశాలాంధ్ర' వర్ధిల్లు....
అందుకో సుస్వాగతం.

తెలుగులో
కొత్త సోవియట్ పుస్తకాలు

		పేజీలు	రూ. పై
1. వ్లదీమిర్ ఇల్యిచ్ లెనిన్ కావ్యం	మయకోవ్‌స్కీ	122	1-25
2. వి. ఐ. లెనిన్ సంక్షిప్త జీవిత చరిత్ర		215	1-20
3. తెలుగు రష్యన్ నిఘంటువు		744	12-10
4. నిత్యజీవితంలో భౌతికశాస్త్రం మొదటి భాగం	యాకోవ్ పెరల్మాన్	232	3-65
5. రెండవ భాగం	,,	294	3-70
6. చక్షువు - జగచ్చక్షువు	ఎస్. వవీలోవ్	150	0-90
7. మనకు వినపడని ధ్వనులు	కుద్ర్యావ్త్సెవ్	150	0-60
8. మనం చూడని ప్రపంచం	లెవ్‌పొక్రొవ్	208	4-40
9. సోవియట్ విద్యాలయాలు - బోధనాసమస్యలు	మకరెంకో	227	3-00
10. తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియవిక్	100	1-70
11. గతితార్కిక భౌతికవాదం (సంగ్రహ పాఠం)	వి. పొడొసెట్నిక్	139	2-00
12. అర్థశాస్త్ర మూలసూత్రాలు	ఏ. నికిటిన్	566	4-00
13. మార్క్సిస్టు రాజకీయ అర్థశాస్త్ర మూలసూత్రాలు	లియోంటీవ్	136	4-00
14. నీలం నోట్ బుక్	ఇ. కజకేవిచ్	183	2-50
15. మిత్రుని హృదయం	,,	271	1-80
16. అమ్మ	మక్సీం గోర్కీ	391	3-00
17. దిటవుగుండెలు	ద్మిత్రియ్ మెద్వేదెవ్	271	2-00
18. అయిలీత	అలక్సేయ్ టాల్‌స్టాయ్	310	1-75
19. తల్లి భూదేవి	చెంగీజ్ ఐత్‌మాతోవ్	190	0-90
20. గొడ్లకాపరి గాథ	సల్‌చాక్ తోకా	251	0-80
21. కథలు	మక్సీమ్‌గోర్కీ	182	2-40
22. కథలు	మిహాయిల్ షోలొహోవ్	199	1-30

పిల్లల పుస్తకాలు

	రూ. పై
23. మంచినడత - రెండు పిల్లి కూనలు	0-45
24. సూర్యుడు కుట్టిన చొక్కా	0-60
25. నీళ్ళకుపోయిన ఎలుక	0-60
26. కానుక	0-95
27. తీరికలేని లారీలు	0-75
28. కదులుతున్న టోపీ	0-60
29. కరిబొజి - మరుగుజ్జి	0-50
30. చిన్నారి చిరుతలు	0-70
31. చిట్టి జంతువులు	0-45
32. జీవిత రీతులు	0-65

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు - విజయవాడ-2.

★ ★ ★

విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ - హైదరాబాద్.

ADMARK

దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ

2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం

చలం సమర్పించు
శ్రీరమణ చిత్ర ఇంటర్నేషనల్ వారి

దర్శకత్వం: కె.వి.నందనరావు
శ్రీఫిలింస్

శ్రీరామా టాకీస్	విజయవాడ
శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్	గుంటూరు
రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్	విశాఖపట్నం
స్వామీ టాకీస్	రాజమండ్రి
వెంకటేశ్వరటాకీస్	కాకినాడ
శ్రీ లీలామహల్	నెల్లూరు
మినర్వా టాకీస్	విజయనగరం
శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్	ఏలూరు
శ్రీ వెంకట్రామాటాకీస్	భీమవరం
రాధిక థియేటర్	మచిలీపట్టణం
శ్రీ వెంకటేశ్వర థియేటర్స్	గుడివాడ
శ్రీ సత్యనారాయణటాకీస్	తెనాలి
శ్రీనివాసమహల్	శ్రీకాకుళం
శ్రీ ప్రమీలా మహల్	అనకాపల్లి
శ్రీవెంకటేశ్వరటాకీస్(డీలక్స్)	అమలాపురం
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	తణుకు

శ్రీ వెంకట్రామా థియేటర్	తాడేపల్లి గూడెం
శ్రీనివాస డీలక్స్ థియేటర్	ఒంగోలు
లక్ష్మి పిక్చర్ ప్యాలెస్	నిడుబ్రోలు
గజలక్ష్మి ప్యాలెస్	పాలకొల్లు
భాస్కర్ పిక్చర్ప్యాలెస్	చిలకలూరిపేట
వెంకటేశ్వర కళామందిర్	పార్వతీపురం
రమేష్ థియేటర్	కడప
శ్రీ రఘువీర టాకీస్	అనంతపురం
విక్టరీ టాకీస్	కర్నూలు
రామ్‌రాజ్ టాకీస్	తిరుపతి
సంగమ్ థియేటర్	బళ్ళారి
దీపక్ మహల్	హైదరాబాద్
రీగల్ టాకీస్	హైదరాబాద్
రాజేశ్వర్ టాకీస్	సికిందరాబాద్
శ్రీ దుర్గా కళామందిర్	వరంగల్
రాఘవ మహల్	ఖమ్మంమెట్టు
పిక్చర్ ప్యాలెస్	నిజామాబాద్

2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం

దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ 2 వ,వారం దేవుడమ్మ

దేవుడనే వాడున్నాడా..?
బావుపుట్టుకల
రహస్యం ఏమిటి?
ఈ అన్వేషణలో...
జీవితాన్నే త్యాగం చేసిన
ఒక అబల
యదార్థ గాథ!

త్వరలో!

అశోక్ బ్రదర్స్ సమర్పించు.
అభిరామీ మూవీస్...

దేవి అభిరాంబి

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
G·N·వేలుమణి

రచన: సముద్రాల; సంగీతం: G·K· వెంకటేశ్; సహాదర్శకుడు: V.S.రంగస్వామి

నవయుగ

విశాలాంధ్ర పాత కాపులు

[‘ప్రజాశక్తి’లోనూ తర్వాత ‘విశాలాంధ్ర’ ప్రారంభమైనప్పటినుండి యిప్పటికీ పనిచేస్తున్న సీనియర్ కార్మికులతో జరిపిన యింటర్వ్యూలను ఈ క్రింద పొందుపరుస్తున్నాం] — సం॥

కె. గోపాలరావు

"అమలకాలంటూ ఏమీ వుండాయండి ప్రెస్ పెట్టిన దగ్గరనుండి పని చేస్తున్నాను. అప్పట్లో ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ కన్వీనర్‌గా వున్నాను. అది ప్రెస్‌కు కావలసిన కార్మికులను తీసుకురావటంలో కొంత కృషి చేశాను అన్నారు. శ్రీ గోపాలరావు

శ్రీ గోపాలరావు ప్రస్తుతం ఇంగ్లీష్ జాబ్ సెక్షన్‌లో పని చేస్తున్నారు.

ముక్కుమీదకు జారుతున్న కళ్ళజోడును పైకి నెట్టుకుంటూ - పీడిత ప్రజలవాణిని నిరాటంకంగా తీసుకురావాలనే లక్ష్యంలోనే కార్మికులను రిక్రూట్ చేసుకోవటం జరిగింది.

ప్రెస్ జీవితంలో మరిచిపోలేని ఘటన పార్టీలో చీలిక సమయం. ఆ సమయంలోనే పత్రికను ఆపకూడదనే కృతనిశ్చయంతో పనిచేశాం అని సగర్వంగా అన్నారు.

ప్రెస్ అభివృద్ధి పరిచేందుకు మేమేమి మాటనలివ్వగలము. ఏదిఏమైనా మన ప్రెస్‌లో వర్క్ మాత్రం ఆంధ్రదేశంలోని ప్రెస్ అన్నింటికన్నా నీట్‌గా వుంటుంది. అందుకు ప్రధానకారణం టీమ్ వర్క్, కమ్యూనిస్టు పార్టీలో వున్న చైతన్యం కారణం. కొత్తగా అనేక మంది యువకులు ప్రెస్‌లోకి, పార్టీలోకి వస్తున్నారు. వారికి క్రమశిక్షణ నేర్పి అభివృద్ధి చేసుకోవాలంటూ తన అభిప్రాయాన్ని ముగించారు.

"కొత్తగా మోనోలు మొదలయినవి తెచ్చి మన ప్రెస్‌ను అభివృద్ధి చేసుకోవాలండి."

వడ్లమూడి వెంకటబాపనయ్య

"ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్స్ యూనియన్‌కు మంచిపేరు వచ్చింది. వేతనాల కొరకు పోరాటమేకాదు. ఆ సంఘ సభ్యుడంటే తన పనిని గంటల పనిని ఖచ్చితంగా చేస్తాడని ఏ మేనేజ్‌మెంటుకు అయినా వుండేది. ఆ యూనియన్ యిచ్చిన తర్ఫీదే నాకు యిప్పటికీ ఆసరాగా వున్నాయి" అని అన్నారు. ప్రజాశక్తి దినపత్రిక కాలంనుండి పని చేస్తున్న 28 సంవత్సరాల శ్రీ వడ్లమూడి వెంకటబాపనయ్య.

బయటి ప్రెస్సులలోనూ యూనియన్‌లోనూ ఎంతో అనుభవం గడించి, కమ్యూనిస్టుపార్టీపై అభిమానంతో పార్టీ పత్రికలో కంపోజిటర్‌గా చేరారు. "ప్రెస్ క్రమంగా అభివృద్ధి చెందుతున్నది. మోనో మిషన్ ఎంతో అవసరం. మోనోమిషన్ వల్ల కంపోజిటర్ల రిట్రెంచ్‌మెంటు ఏమీ జరుగదు. మిగులును యితర సెక్షన్లలో ఉపయోగించుకోవచ్చునన్నారాయన.

గేదెల రాములు

"ప్రపంచమంటే ఏమిటో తెలియని యువజన సంఘాలు, పార్టీ ప్రెస్‌లు చెప్పాయి" అని ప్రజాశక్తి దినపత్రిక కాలంనాటి నుండి పనిచేస్తున్న శ్రీ గేదెలరాములు తన అభిప్రాయం చెప్పారు.

శ్రీ గేదెలరాములు ప్రస్తుతం బుక్ సెక్షన్‌లో ఫోర్మన్‌గా వున్నారు.

యువజన సంఘాలలో పనిచేస్తూ కష్టజీవులు రచించిన గేయాలను పాడుతూ కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితులయ్యానని ప్రెస్‌లో పనిచేస్తూనే పత్రిక చందాలను చేర్పిస్తూ ఏడి పత్రికలను కూడా అమ్మేవాడినని ఆయన తన కార్యకలాపాలను గురించి చెప్పారు.



"ఇటీవల నన్ను ప్రత్యేకాంధ్ర అందోళన కలవరపరచింది. విశాలాంధ్రను ధ్వంసం చేయాలని అభివృద్ధి నిరోధకశక్తులు కలలుకన్నాయి. విశాలాంధ్రపై చేయిపడితే ఆ చేయి తిరిగి వెనక్కు వెళ్ళదని వారికి తెలుసు, ఆ రోజుల్లో నేను అదే ప్రచారం చేశాను. అని అన్నారాయన.

చావల సుబ్బారావు

విశాలాంధ్ర ప్రారంభించినప్పటికి నా వయస్సు 11 సంవత్సరాలు. మొదట కొంతకాలం ట్రెడిల్‌వద్ద ఫీడరుగాను, తర్వాత ట్రెడిల్‌మన్‌గా పనిచేస్తున్నాను. అప్పటికంటె యిప్పుడు సంస్థలో నైపుణ్యత పెరిగింది. కలర్ వర్క్ బాగా వస్తోంది. ప్రొడక్షన్ బాగా పెరిగింది.

ఇప్పుడున్న మిషన్‌మీదకంటే, హైడల్‌బర్గ్ మిషన్ తెస్తే కలర్‌వర్క్ యింకా బాగుంటుంది, ప్రొడక్షన్ కూడా ఎక్కువ అవుతుంది.

ఇటీవల జరిగిన వేర్పాటు ఉద్యమం సందర్భంగా సంస్థలో పనిచేసే కార్మికులం, యితర ఉద్యోగులు, ఎడిటర్లు ఎటి భేదం లేకుండా ఒకే త్రాటిపై నిలబడి సంస్థను కాపాడుకోగలగడం నాపై ఎంతో ప్రభావం కలిగించింది. పార్టీ యావత్తూ ఐక్యంగా

నిలబడితే, యాజమాన్యం అవాంతరాలనైనా ఎదుర్కోగలదనే గట్టి అభిప్రాయం కలిగింది. ఒకప్పుడు యింటివద్ద వున్నా ఆఫీసు పరిస్థితి ఎలావుందో అనే ఆందోళన కలుగుతూ వుండేది. కర్ఫ్యూ టైములో కూడా ఆఫీసుకు వచ్చి రాత్రింబవళ్ళు ఆఫీసు కావలా కాచి, సంస్థను కాపాడుకున్నాం.

మా సెక్షనులో పనివిధానం బాగానే వుంది. సంస్థలో ట్రెడిల్‌మెన్‌గా పనిచేస్తూ, సంస్థ అభివృద్ధికి, నా అభివృద్ధికీ కృషి చేయడం నా లక్ష్యం.

చావల జితేంద్రనాథ దాసు

విశాలాంధ్ర ప్రారంభించేనాటికి నా వయస్సు 15 సంవత్సరాలు. నేను మొదట ఫీడర్‌గాను, తర్వాత ఆటో ట్రెడిల్‌మన్‌గాను పనిచేస్తున్నాను. మన ప్రెస్సు ఆంధ్రదేశంలోనే కలరు ప్రింటింగ్ చేసే ప్రెస్సులో వన్నెకెక్కింది.

లోగడకంటే ఉత్పత్తి యిప్పుడు బాగా పెరిగింది. లోగడ కొన్ని ఒడిదుడుకులున్నప్పటికీ, యిప్పుడు ప్రధానమైన సంస్థగా మన ప్రెస్సు నిలబడగలిగింది.

ఇటీవల వచ్చిన వేర్పాటు ఉద్యమాన్ని తట్టుకొని నిలబడగలిగామంటే అందుకు ప్రెస్సులోను, ఆఫీసులోను పనిచేసేవారం, అంతా పార్టీలో పనిచేసేవారం అందరం కలిసి ఏకతాటిపై నిలబడడమే కారణం.

ప్రస్తుతం పనివారందరికీ పనికివారం దించిన మెష్యూర్లు పట్టి, వర్కర్ల మంచి చెడ్డలను మేనేజిమెంటు గమనికలోకి తీసుకొంటూంది. ఇది ప్రెస్సు అభివృద్ధికి ఎంతో ఉపయోగకరం.

నేను ఆటో ట్రెడిల్‌మన్‌గా పనిచేస్తున్నాను. స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు వర్కర్సు యూనియన్ కమిటీ సభ్యుడుగా నేను పని చేస్తున్నాను.

(శ్రీ చావల సుబ్బారావు, జితేంద్రనాథ్ దాసు లిరువురూ స్మృతిశేషుడు శ్రీ చావలాల వెంకటేశ్వరరావు కుమారులు, శ్రీ చావలాల 1939-45 రెండవ ప్రపంచ యుద్ధకాలంలో కమ్యూనిస్టుపార్టీ రహస్య పత్రికలను అచ్చువేసే రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ టౌంబాయిలో అనారోగ్యంపాలై అసువు లర్పించారు. వెంకటేశ్వరరావు పెట్టిన సంప్రదాయాలను వారి కుమారులు కొనసాగిస్తున్నారు)



భ. వి. శర్మ

శ్రీ భమిడి విశ్వేశ్వరశర్మ 1952 జూన్ నుండి విశాలాంధ్రలో పనిచేస్తున్నారు. కొన్నాళ్ళు ప్రూఫ్ రీడర్‌గాను, ఇప్పుడు సహాయ సంపాదకులుగాను వున్నారు.

తూర్పు గోదావరి జిల్లా ముంగండలో 1937 నుండి వీరికి కమ్యూనిస్టు ఉద్యమంతో పరిచయం ఏర్పడింది.

కమ్యూనిస్టు, స్వతంత్ర భారత్ రహస్య



పత్రికలు ఎందుకూ అందేవాను 1937-38లో మావెళ్ళి, అమలాపురంలో ఆకలియాత్రలో పాల్గొన్నారు. 1942 ఆగస్టు ఉద్యమంలో అమలాపురంలో దేశరక్షణ చట్టం క్రింద బ్రిటిష్ ప్రభుత్వంచే అరెస్టు చేయబడ్డారు. 8 మాసాలు శిక్షవిధించబడి బళ్ళారి సెంట్రల్ జైలులో ఉన్నారు.

1944 లో విడుదలైన తర్వాత కొత్తపేట తాలూకాలో పార్టీ ఆర్గనైజరుగా పనిచేశారు. 1946-47 లో పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలోను, కొవ్వూరులోను పార్టీ ఆర్గనైజరుగా ఉన్నారు.

1947 లో ప్రజాశక్తి దిన పత్రికగా ప్రారంభమైనప్పుడు పత్రికలో ప్రూఫ్ రీడర్‌గా పని చేశారు. 1948-52 మధ్య తీవ్ర నిర్బంధకాలంలో పార్టీ రహస్య కార్యకలాపాల్లో పాల్గొన్నారు. ఇదే సమయంలో కొన్నాళ్ళు విశాఖపట్నంలో పని చేశారు.

1952 ఎన్నికల సమయంలో తూర్పు గోదావరిజిల్లాలో పనిచేసి 1952 జూన్ 2వ విశాలాంధ్ర దినపత్రిక ప్రారంభమైనప్పటి నుండి పత్రికలో పని చేస్తున్నారు.

గొట్టాపు సీతారామ్

"విశాలాంధ్ర కార్యాలయం ప్రెస్ నా ఆస్తి, నా యిల్లు, అని అన్నారు. ప్రజాశక్తి కాలం నాటినుండి కంపోజిటర్‌గా పని చేస్తూ, ప్రస్తుతం డెయిలీ సెక్షన్ ఫోర్మన్‌గా వున్న శ్రీ గొట్టాపు సీతారామ్

"కమ్యూనిస్టుపార్టీ కార్మిక వర్గం శ్రేయస్సుకొరకు పోరాడుతున్నది. ఆ విశ్వాసం నాకు వున్నది. ఆచరణలో అదే జరుగుతున్నది. ఆ విశ్వాసమే హుషారుగా పని చేయటానికి ఇప్పటికీ నాకు ఊపునిస్తున్నది" అని అన్నారు.

బక్కపలుచని శరీరం, చురుకైన దృష్టి, 45 సంవత్సరాలు పైబడ్డా 1943 నుండి అదే కంపోజింగ్ పని అయినా, యువకునిలా ఉత్సాహంగా రోజువారీ కంపోజింగ్ పనిలో మునిగి పోతారు.

"తెలంగాణా సాయుధ పోరాట కాలంలో కరపత్రాలకు మేటరు కంపోజ్ చేశాను. ట్రెడిల్ తొక్కాను. వాటిని కట్టలు కట్టి జీపులో పడేశాను. తిరిగి రోజువారీ మామూలు పనికి హాజరయ్యాను. పోలీసులు ప్రజాశక్తి కార్యాలయంపై దాడి చేశారు. కొంత ప్రెస్ సామగ్రి, కొన్ని కాగితపు రీమ్సును మరోచోటికి తరలించాను" అని సగర్వంగా చెప్పారాయన.

ఇటీవలి ప్రత్యేకాంధ్ర ఆందోళనంతటి రాక్షసత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. అయితే దాన్ని చూసి బెదిరిపోలేదు. ఎందుచేతనగా అటువంటి ఫాసిస్టు ధోరణులను ఎదిరించగల శక్తి కమ్యూనిస్టుపార్టీ కున్నదని నాకు తెలుసు. విశాలాంధ్ర ఇంకా అభివృద్ధి చెందాలి. అందుకు మోనోమిషను అవసరం అని తన కోరికను తెలిపారు.

డి. నారాయణరావు

"ప్రెస్‌లోనే పని నేర్చుకున్నాను. పెరిగాను, ప్రస్తుతం అన్ని పనులు చేయటం తెలుసు ఇంతకుమించి అనుభవాన్ని గురించి ఏం చెప్పమంటారు. మరో మాటలో చెప్పాలంటే పార్టీ అనుభవమే నా అనుభవం" అని అన్నారు శ్రీ డి. నారాయ

ణరావు.

నారాయణరావు ప్రస్తుతం బైండింగ్ సెక్షన్ పని చేస్తున్నారు. బలంగా, ఆరోగ్యకరంగా, కొంచెం లావుగా కనిపించే శ్రీ నారాయణరావు ప్రజాశక్తి కాలంనుండి పని చేస్తున్నారు.

1945 ప్రజాశక్తి నుండే నా ప్రెస్ జీవితం ప్రారంభమయింది. తర్వాత పార్టీపై నిషేధం విధించిన తరువాత ఎటు వాళ్ళం అటు పోయాం. తరువాత తిరిగి 1949లో స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్‌లో ప్రవేశించాను. కొంతకాలం తరువాత ఒక సంవత్సరంపాటు బయట ఫౌండ్రీలో పని చేసి, తిరిగి 1952లో విశాలాంధ్ర ప్రారంభించేప్పుడు సంస్థలో చేరాను."

గతంతో పోల్చిచూసుకుంటే ప్రెస్ బాగా పెరిగింది. అంటే అభివృద్ధి చెందింది. యింకా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు వున్నాయి అన్నారు శ్రీ నారాయణరావు ఆయన 8 మంది పిల్లల తండ్రి.

ప్రస్తుతం నగరానికి కొంచెం దూరంగా వున్నాంకాబట్టి వర్క్-జేకప్ చేసేందుకు గాను ప్రెస్ బ్రాంచి నొకదానిని సెంటర్‌లో పెడితే బాగుంటుందని సూచించారు.

జంపన సుబ్బరాజు

మా బైండింగ్ సెక్షన్ బాగా అభివృద్ధి అయింది మొదట స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్‌లో ఐదుమంది బైండర్స్ మాత్రమే వుండేవారము. యిపుడు 30 మంది వున్నాం. అప్పటికీ యిప్పటికీ ఎన్నో ఆధునాతన యంత్రాలు ప్రవేశ పెట్టబడ్డాయి. నేను ఆ కాలంలో ఆంధ్ర రాష్ట్ర ప్రెస్ వర్కర్స్ యూనియన్ సభ్యునిగా వున్నాను, 1950 నుండి ఆ సంస్థలో పనిచేస్తున్నాను అని అన్నారు బైండర్ శ్రీ జంపన సుబ్బరాజు.



డైలీ కంపోజింగ్ సెక్షన్‌లో పని సాగుతున్న సమయం



విశాలాంధ్ర హైదరాబాదు సబ్-ఆఫీసు

"విశాలాంధ్రస్యదివ్యాజ్ఞా వర్ధతా మభివర్ధతామ్"

ద్వితీయ సంగ్రామ సమయం. నేను ఊరికే ఉండలేక హవాల్దారు గుమాస్తాగా చేరాను. నా సహోద్యోగులంతా రాజకీయాలు బాగా చదువుకున్నవారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు, స్వాతంత్ర్యం మొదలయిన విషయాలు చర్చించేవారు. ఒకరోజు ఆంధ్ర రాష్ట్రం పైనే చర్చ తీవ్రంగా సాగుతున్నది. ఏమి ముంచుకొని వచ్చింది? అనుకున్నాను. నిజంగా ముంచుకొనే వచ్చింది. ఒక పుస్తకం. అపూర్వమైంది! నూతన వివాదంలాగ పివర్ ఎకరీలాగ. అందరి నాలుకల మీద నాట్యమాడ సాగింది, విశాలాంధ్రలో ప్రజారాజ్యం అన్నది! ఎలాటి పేరు పుస్తకానికి. మహాంధ్ర, అఖండాంధ్ర, అనే పదాలు ఉన్నాయి - సులభంగా ఉచ్చరించదగినవి, విశాలాంధ్ర! విశాలాంధ్ర

తిరుమల రామచంద్ర

అని కళ్ళు మూసుకొని, మననం చేసుకున్నాను. దావిడా నుంచి పులికాట్‌కు, పులికాట్ నుంచి నాగలాపురానికి, నాగలాపురం నుంచి చంద్రనగర్‌కు, చంద్రనగర్ నుంచి దారువాకు ఒక్కసారి మనసు పరిగెత్తింది. శాతవాహనుల కాలంలో ఆంధ్రప్రాంతం ఒక్కటిగా వుండదా? కాకతీయుల కాలంలో ఒక్కటిగా వుండదా?

ఇదారేళ్ళు గడిచాయి మిత్రులు శ్రీ శెట్టి ఈశ్వరరావు మద్రాసుకు వచ్చారు, పత్రిక పెట్టడానికి. పేరేమిటి? - అన్నాను. "విశాలాంధ్ర!" అన్నారు ఆనందంతో ఎగిరి గంతు వేశాను. "ఎలాటి పేరు కొట్టేశారండీ!" అన్నాను, "మీ పత్రిక దినపత్రిక కావాలి శాశ్వతంగా ఉండాలి!" అన్నాను. ఎస్. శాశ్వతం అన్నారు ఆయన. శాశ్వతమనేది కూడా ఎక్కడికక్కడే. పంద సంవత్సరాలున్నా శాశ్వతమే: మానవుని ఆయుః ప్రమాణంబట్టి, శ్రీ ఈశ్వరరావు సంపాదకత్వాన వున్న పత్రిక దిన పత్రిక కాకపోతుందా? నాకు సంపూర్ణ విశ్వాసం.

నా శుభ కామన ఫలించింది.

విశాలాంధ్ర - ప్రజాశక్తి స్థానంలో రాజకీయంగా విశాలాంధ్ర ఏర్పడకముందు బెజవాడనుండి వెలువడింది, 1952 లో ప్రజాశక్తి చివరి ప్రతిని భద్రపరచుకొన్నట్టే విశాలాంధ్ర తొలిసంచికను భద్రపరచుకొన్నాను. మనస్సులోని హృదయంలో, మొదలో, చివరకు నాకాలనాటి స్టీలుట్రంకు పెట్టెలో. నాది నాదోవేనాని పీడిత తాడిత నష్టంచేయటం - ఇష్టముగ్నా వసవ్వర కలహాలతో పాడుచేసుకోవడమనేది విషయాంతరమనుకోండి. నా రెండుకళ్ళు పోయినా సరే, పక్కింటివాడి ఒక కన్ను పోవాలనేది ఆంధ్రుల లక్షణం. అసూయకు అంతులు, అకర్మణ్యత్వానికి ఆలంబనం నేటి తెలుగుజాతి "మగర పాలించావు, ఖాశా ఎలాటిది? ఎంతటి గొప్ప సంపద నీ ప్రజాభిమానంకంటే మరేమి? ఇది.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తన కరపత్రంలో అన్నట్లు విశాలాంధ్ర శ్రామిక ప్రజల వాణిగా, సామ్యవాద ప్రగతిశీల శక్తుల సమైక్య వేదికగా విలసిల్లి సంత



విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.

ప్రజాని మరిచామూకొనూ

ఔను విశాలాంధ్ర అన్నిటా విశిష్టత కలది అది పెట్టుబడిదారీ వ్యాపారస్థుల లాభాలకోసం జన్మించిందికాదు. మరొక విశిష్టత. విజయవాడనుంచి తొలిసారిగా వెలువడిన దినపత్రిక, విజయవాడను పత్రికా కేంద్రంగా రూపొందించిన శ్రేయస్సు దానిదే.

ప్రజల సౌజన్యమే పెట్టుబడిగా పత్రిక నడపడం ఎంత కష్టం? నిజం! నాకు తెలుసు పదికోట్లను మూడేళ్ళు నడపడానికే నాటంగుజు తెరాయే? దినపత్రికను నడవడం మాకలా మరి? అంత బడే, బడే సాలు, పెద్దలు పెద్దదొర పున్న తెలంగాణం నుంచి ఒక్క దిన పత్రిక వచ్చేది లేదే! మరి ఆంధ్రోద్య ఎట్లా భరాయిస్తుండదు రజ్బా ఈ అభారిసు! అందులోను ప్రజల ప్రేమే పరమావధి అయిన పత్రికను - విశాలాంధ్రను!

మరొక సంగతి! తెలుగుజాతి లక్షణం, తనకు ఇష్టంలేనిది ఏదైనా సరే మమ్ము తాల నెగుర వేశావు నీ జయపతాక" అని స్వకుచమర్దనం చేసుకుంటూ, మురిక్కాల్వ అద్దు మనసారా ఆరగిస్తూ ఉంటున్న జాతి. మరి ఇలాటిది విశాలాంధ్రను, సమైక్యాన్ని శతసహస్ర విధాల సమర్థిస్తున్న "విశాలాంధ్ర"ను ఎలా సహించిందా, సహిస్తున్నదా నేటి తెలుగు జాతి అని విస్తుపోతుంటాను. ఔను నిజంగా ఆశ్చర్యమే నాకు. కాని సిద్ధాంత బలం వాస్తవ పరిజ్ఞానం ఒకటాను అనే పెట్టని కోటలున్న విశాలాంధ్ర చెక్కు చెదరదు. అనే విశ్వాసం నాకు నానాటికీ బలపడుతూంది. సిద్ధాంత బలం, ప్రజాహిత సమాచారం అందిస్తున్న ఎప్పుడూ కీ ఏదంతా వారూ వెరవలేదు. నేడు చెరవు. లేకపోతే రెండు ఉప్పెనలు ముంచుకు వచ్చాయే! రెండు ప్రళయపాత వర్షాలు వచ్చాయే! రెండు భూకంపాలు పుట్టుకు వచ్చాయే! తట్టుకొని నిలబడడం



విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాద్.

దకటన అవలంభలంగా వుంటుంది. విశాలాంధ్ర వాణి విస్తరించుగాక! విశాలాంధ్ర ప్రభావం వర్ధిల్లుగాక!

విశాలాంధ్రస్య దివ్యాజ్ఞా
వర్ధతామ్ అభివర్ధతామ్
దిగంత వ్యాపినీ భూయాత్
సాహిలోక హితైషిణీ.

సినిమాలు - విశాలాంధ్ర

రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న ఫిలిం పరిశ్రమను దృష్టిలో వుంచుకొని ప్రప్రథమంగా వారానికి రెండుసార్లు సినిమా శీర్షికలను అందించడంలో కూడా విశాలాంధ్రదే ప్రథమ ప్రయత్నం అయింది.

హిందీ వార్తలు

ఆంధ్రలో హిందీ చిత్రాల పంపిణీకి కేంద్రం విజయవాడ. హిందీ చిత్రాల వారికి విశాలాంధ్ర యిచ్చిన ప్రాధాన్యత మరొకరు యివ్వలేదనడంలో తప్పు లేదను కుంటాను.

వెండితెర నవల

సినిమా వెండితెర నవలలకు అందమైన గెటప్ యిచ్చిన క్రెడిట్ విశాలాంధ్ర ప్రెస్‌కే దక్కింది. ఇటు ముద్రించడం, అటు మార్కెట్ చెయ్యడం విశాలాంధ్ర అనుబంధ సంస్థలే చేశాయి.

సహాయ నిధులు

అగ్ని బాధితుల సహాయనిధికి, బాంగ్లాదేశ్ సహాయనిధికి విజయవాడ, గుంటూరు, మొదలయిన నగరాల్లో ప్రత్యేక సినిమా ప్రదర్శనలు ఏర్పాటుచేసి - వాటికి సంబంధించిన వివరాలను పత్రిక ద్వారా అందించి ఆర్థికంగా ప్రజలకు ఎంతో తోడ్పడ్డారు.

1954, 1969 సంవత్సరాల్లో 'ఆంధ్ర దర్శిని' అనే గ్రంథం అచ్చువేసి - ఆ పుస్తకంలో సినిమాకు సముచితస్థాన మిచ్చారు. (ఒక పరిశీలకుడు)

‘విశాలాంధ్ర’ ఇరువది రెండవ జన్మదినోత్సవసందర్భమున
★ మా హృదయపూర్వక శుభాకాంక్షలు ★

పైనీర్ ఆటో మొబైల్సు
ట్రంకు రోడ్ - గుంటూరు-1 - ఫోను : 20101

: అథరైజ్డ్ స్టాకిస్టులు :
‘మెకో’ పంపుసామానులు, ‘లేల్యాండు’ సామానులు, ‘బజాజ్’ స్కూటరుసామానులు.

బ్రాంచి :
పాప్యులర్ ఆటో మొబైల్సు
జవహర్ ఆటోనగర్ - విజయవాడ-7
ఫోను : 86310
డాడ్జి, బెంజి, లేల్యాండు మరియు యితర
ఆటో మొబైల్సు సామానుల డీలర్సు.

బ్రాంచి :
పాప్యులర్ ఆటో మొబైల్సు
ప్రకాశం రోడ్ - విజయవాడ-2
ఫోను : 73982
అన్నిరకముల ట్రక్కు, బస్సుల సామానుల డీలర్సు.

ఆంధ్రా ఆటో & అగ్రికల్చరల్
ట్రేడర్సు
కొత్తపేట మెయిన్ రోడ్ - గుంటూరు-1
ఆటోమొబైలు మరియు ట్రాక్టరు సామానులడీలర్సు.

పైనీర్ ఆటో మొబైల్సు
(Estd. 1969)
స్టేషన్ రోడ్ - గుంటూరు-1
ఫోను : 22166
సబ్ డీలర్సు :
‘ఫియట్’ కారులు, ‘ఫార్గో’ ట్రక్కులు.

'విశాలాంధ్ర' కు ప్రముఖుల సందేశాలు

విశాలాంధ్ర 22 సం॥లుగా సేవలు చేస్తూ, ఆంధ్రులు ఆరాధించినది. [illegible] నిష్పక్షముగా ప్రజల [illegible] దాని ధ్యేయం, దానికి [illegible] త్యాగ [illegible] ప్రజల నూతన [illegible] దాని [illegible].

ప్రజా సాహిత్యమును "విశాలాంధ్ర" విస్తృతపరచినది, నిలువపడుటకు, కొనసాగుటకు నిరంతర కృషిని చేసి, అకుంఠిత దీక్షను ప్రదర్శించినది.

ఈ సందర్భమున నా శుభాకాంక్షలు.

బెజవాడ గోపాలరెడ్డి
నెల్లూరు

* * *

విశాలాంధ్ర త్వరలో తన 22వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటుందని వినడానికి సంతోషిస్తున్నాను. పోషకులు పరిపక్వతకు ఇంకా ఎన్నో సంవత్సరాలు అది విజయవంతమైన కృషి జరపాలని ఆకాంక్షిస్తున్నాను.

'విశాలాంధ్ర' పుట్టిన నాటినుంచి నేటి వరకు నాకు వస్తోంది. కాని, ప్రెస్ కమిషన్‌లో నేను సభ్యునిగా వున్నప్పుడు, మద్రాసు ప్రభుత్వం పంపిన వార్తాపత్రికల జాబితాలో 'విశాలాంధ్ర' లేకపోవడం నాకు విడ్డూరంగా కనిపించింది. ఈ అంశాన్ని నేను వెంటనే కమిషన్ దృష్టికి తీసుకెళ్ళాను. ఈ విషయాన్ని గురించి మద్రాసు ప్రభుత్వాన్ని వివరాలడిగినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం దానికి అడ్వర్‌టైజ్‌మెంట్లివ్వనందున 'విశాలాంధ్ర' పేరు గుర్తింపు పొందిన వార్తాపత్రికల జాబితాలో లేదని మాకు తెలియవచ్చింది. ఇప్పుడటువంటి పరిస్థితి లేదని ఆశిస్తాను.

ఎమ్. చలపతిరావు,
ఎడిటర్, నేషనల్ హెరాల్డ్,
న్యూ ఢిల్లీ.

* * *

విశాలాంధ్ర 22వ జన్మదినోత్సవం సందర్భంగా, నా హార్దిక శుభాకాంక్షలు అందుకోండి. దాని జీవితమే పెను ఉప్పెన లాంటిది, అలాగే వుండాలి కూడా. సమాజాన్ని కదిపి కుదిపేసే ప్రజా వెల్లువకు కేంద్రంగా ఉన్నప్పుడే ఏ పత్రిక అయినా గొప్ప పత్రిక అనిపించుకుంటుంది. అలా కాని నాడది, తన నిష్పక్షపాత ప్రజాసేవా నిర్వహణలో విఫలమవుతుంది.

ప్రజాసేవా నిర్వహణ పథంలో, మహా ప్రభంజనంలా విశాలాంధ్ర చిరకాలం ముందుకు సాగిపోవాలని ఆశిస్తున్నాను!

భవదీయుడు
వి. ఆర్. నార్ల.
ఎడిటర్, ఆంధ్రజ్యోతి,
'ఇందిర' బంజారా హిల్స్, హైదరాబాద్.

* * *

మీ ఉత్తరం అందింది.

ఈనెల 22వ తేదీ విశాలాంధ్ర జన్మదినోత్సవం జరుగబోతోందని తెలిసినందుకు చాలా సంతోషంగా ఉంది. విశాలాంధ్ర జన్మదినోత్సవాలన్నీ ఎంతో విజయవంతంగా జరగాలని కోరే వాళ్ళలో నేనొకడిని:

శివలెంక రాధాకృష్ణ,
సంపాదకులు, ఆంధ్రపత్రిక
మద్రాసు

* * *

ఈ నెల 22వ తేదీనాడు 'విశాలాంధ్ర' తన యిరవై రెండవ పుట్టిన రోజు పండుగ చేసుకుంటున్నట్లు తెలుసుకొని మిక్కిలి సంతోషించినాను. ఈ పండుగలో పాల్గొనమని నన్ను మీరు కోరినందుకు మీకు నా హృదయపూర్వక అభినందనలు. కాని సరిగా అదేరోజు మా దగ్గర బంధువుల యింట్లో వివాహము జరుగుతున్నందున నాకు తప్పకుండా ఆ వివాహానికి వెళ్ళవలసిన బాధ్యత ఉన్నది. అందుచేత మీ సమావేశాలలో పాల్గొనజాలనందుకు క్షమించ ప్రార్థన.

ఈ సందర్భంలో విశాలాంధ్రకు నా శుభాకాంక్షలు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి నిర్వాహకులకు, పత్రికా సంపాదకులకు నా హృదయపూర్వక అభినందనలు.

గడచిన 21 సంవత్సరాలలో విశాలాంధ్ర తెలుగుజాతికి మహత్తరమైన సేవ గావించినది. ఈ సేవ అన్ని రంగాలలోను గుర్తించవచ్చును. సుస్పష్టమైన ఆదర్శములతో ఆంధ్రావని సర్వతోముఖాభివృద్ధికి విశాలాంధ్ర చేసిన కృషి ప్రశంసనీయమైనది. తన ఆదర్శానికి అనుగుణంగా పురోగమించడంలో యీ పత్రిక ఎన్నడూ చలించలేదు. పత్రికా నిర్వహణతోపాటు విశాలాంధ్ర విజ్ఞానసమితి ఉత్తమ ప్రచురణలను ప్రకటించినది. ఈ ప్రచురణలను చూస్తే సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ, వ్యవసాయిక - పారిశ్రామిక, కార్మిక రంగాలలోనూ విశాలాంధ్ర ఆశయాలు మనకు స్పష్టంగా గోచరిస్తవి.

కందుకూరి వీరేశలింగం, గురజాడ, గిడుగు, మాడపాటివంటి ఆంధ్ర మేధావుల, రచయితల కృషికి అనుగుణంగా విశాలాంధ్ర ఆంధ్ర సంస్కృతి వికాసానికి కృషి చేసినది. పీడిత ప్రజల హక్కులకొరకు పోరాడినది. తెలుగుజాతి ఏకత్వాన్ని ప్రతిపాదించి సర్వదా బలపరచి, అభ్యుదయకరమైన ఉద్యమాలకు పెట్టనికోటగా నిలచినది.

నాలుగున్నర కోట్ల తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధి ప్రధానఆశయంగా యీ పత్రిక, ఇకముందు అనేక దశాబ్దాలు యిదేవిధంగా కృషిచేసి, తెలుగు సీమలోని ప్రజానీకము అన్ని రంగాలలో అభ్యుదయకరమైనదృక్పథముతో పురోగమించడానికి బలమైన అంశగా నిలువగలదని ఆశిస్తున్నాను. ఇటువంటి పుట్టినరోజు పండుగలు భవిష్యత్తులో నూర్ల సంఖ్యలో విశాలాంధ్ర చేసుకోవలెనని నా ఆకాంక్ష.

దేవులపల్లి రామానుజరావు
హైదరాబాద్.

విశాలాంధ్ర ఎడిటోరియల్ బోర్డు

ఈ నెల 22వ తేదీన 'విశాలాంధ్ర' 22వ జన్మదినం జరుపుకుంటున్నదని తెలిసి చాలా ఆనందిస్తున్నాను. ప్రగతి శక్తులవాణిగా ప్రయోజనాత్మక ఉద్యమాల శ్రేణిగా విశాలాంధ్ర పూర్వమే చరిత్రపుటలలో ఒక స్థానాన్ని ఏర్పరచుకొంది. ఆ తొలి దినాల నుంచి విశాలాంధ్ర పుటలలో అప్పుడప్పుడు నేనూ చోటుచేసుకొన్నందుకు సంతోషిస్తున్నాను. అభ్యుదయ కాముకుల హృదయాలలో విశాలాంధ్ర సుస్థిరంగా నిలకొనాలని దేశంలోని వామపక్ష శక్తుల సమైక్యతనూ సంఘటిత కార్యాచరణను పాటుపడుతూ సమకాలిక సమస్యలకూ, వాస్తవికతకూ సామ్యవాద భాష్యాన్ని చేస్తుందని ఆశిస్తున్నాను. 'విశాలాంధ్ర విజ్ఞాన సమితి' లోని మిత్రులకు నా శుభాకాంక్షలు.

ఆరుద్ర,
మద్రాసు.

* * *

తాడిత, పీడిత ప్రజాకోటి సమర్థనకు "విశాలాంధ్ర" చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయం.

మనదేశంలో రానున్న రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక విప్లవానికి ఆంధ్ర ప్రజానీకాన్ని "విశాలాంధ్ర" సన్నద్ధపరుస్తుందని నమ్ముతున్నాను.

శ్రీనివాస చక్రవర్తి.
సంపాదకులు, నాట్యకళ

* * *

విశాలాంధ్ర దినపత్రిక ఇరవై ఒక్క వసంతాలు గడిచి 22వ వసంతంలో ప్రవేశించి జన్మదినోత్సవం జరుపుకొంటున్నందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

నాలుగున్నర కోట్ల తెలుగుజాతి ఏకం కావాలని చెక్కముక్కలై చెదిరిపోయిన తెలుగుజాతిని ఏకం చేసి చైతన్యవంతులను చేయాలనీ అహర్నిశలూ ఎలుగెత్తి చాటింది విశాలాంధ్ర.

ఈనాడు దేశంలో ఆకలి, దారిద్ర్యం అవినీతి, నిరుద్యోగం విశృంఖలంగా విజృంభిస్తున్న ఈ తరుణంలో జనవాణిగా శ్రామిక ప్రజలవాణిగా, ప్రగతిశీల ప్రజాస్వామిక పురోగమన శక్తుల సమైక్యవేదికగా నిలబడి అభ్యుదయ విరోధక శక్తులనెదిరిస్తూ, భవిష్యత్తులో పురోగమించి విశాలాంధ్రను కాపాడి విశాలాంధ్ర పేరును సార్థకం చేసుకోగలదని మనసారా ఆశిస్తున్నాను.

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
మద్రాసు

* * *

'విశాలాంధ్ర' పత్రిక అంటే నాకెంతో యిష్టం. ఇతర తెలుగు పత్రికలకు లేని సూక్ష్మ పరిశీలనాశక్తి చిత్రం రెండో వైపునకూడా ఏముందో చూసి చెప్పే నైపుణ్యమూ దానికి వున్నాయి. ఎందరు హేళన చేసినా, మరేం చేసినా గుండెనిబ్బరంతో పీడితప్రజల పక్షాన నిలబడే ధైర్యం దానికి వుంది.

నేను గుంటూరులో వున్న రోజుల్లో విశాలాంధ్ర ప్రథమ సంచిక వచ్చిన రోజున తెల్లవారు ఝామునే నిద్రలేచి బజారువెళ్ళి దానికోసం వేచి వుండి పత్రిక కొని చదివినప్పటినుండి ఇటీవలం కొన్ని స్వార్థపరవర్గాలు సృష్టించిన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని ఏకాకిగా నిలబడి ఎదుర్కొనే వరకు యీ పత్రిక నేను చెప్పిన లక్షణాలను అక్షరాలా ఆచరించి చూపించింది.

నాకు సంబంధించినంత వరకు ముఖ్యంగా ఆధునిక సాహిత్యరంగంలో వచ్చిన కొత్త విలువలను సమర్థించడంలోనూ వింతపోకడలను ఎదుర్కొనడంలోనూ విశాలాంధ్ర దీక్షతో పని చేసింది.

అందుకే నాకు విశాలాంధ్ర అనే ఆదర్శం ఎంత యిష్టమో, ఆ ఆదర్శం కోసం కృషి చేసిన, చేస్తున్న విశాలాంధ్ర పత్రిక కూడా అంత యిష్టం.

కుందుర్తి
హైద్రాబాదు.

* * *

విశాలాంధ్ర దిన పత్రిక గురించి చెప్పవలసింది ఎంతోవున్నా టూకీగానే నా అభిప్రాయం తెలుపుతున్నాను.

మన దేశంలో జరుగుతున్న వర్గ పోరాటంలో నిలువు దోపిడికి గురవుతున్న వర్గం పక్షాన నిజాయితీతోనూ, ధైర్య సాహసాలతోనూ నిలబడిన దిన పత్రిక 'విశాలాంధ్ర' అనే విషయం ఎప్పుడో నిరూపించబడింది.

మహా పోరాటాలు జరుగుతున్న యీ సమయంలో దోపిడీకి వ్యతిరేకంగా ప్రజాబలం పెరుగుతున్నకొద్దీ దోపిడి వర్గాల నుండి ప్రజా బాంధవులు పుష్కలంగా ముందుకొచ్చి గొప్ప నాటక ప్రదర్శనలిస్తున్నారు; వీరి చచ్చుకళను ప్రజలకు తెలుపుతూ ప్రజావెల్లువకు మంగళహారతి పడుతున్న పత్రికలు మన కెన్నోవున్నయ్ 'విశాలాంధ్ర' దిన పత్రికతప్ప:

మా గోఖలే
చిత్రకారుడు, మద్రాసు.

* * *

విశాలాంధ్రా!

21 సంవత్సరముంకు పూర్వం నీవు వెలువడునప్పుడు "నీ కర్తవ్యాన్ని, ధ్యేయాన్ని, ఆశయాన్ని" నిర్దేశించావు.

ఆ నాటి నీ "ఆశయాన్ని" తెలుగునాట ఇంటింట ప్రతిధ్వనింపచేయాలి; నీవు ఆగమ్యాన్ని చేరుకోవాలని కోరుకున్నాను, అలా చేరుకుంటావని ఆశిస్తున్నాను.

సి సుందర
[illegible]

* * *

ప్రచురణార్థం అభినందన కవిత పంపుతున్నాను. లాంఛన ప్రాయంగా రూ.116/-లు విరాళం చెక్కురూపంలో పత్రికకు పంపుతున్నాను. స్వీకరించండి.

సి. నారాయణరెడ్డి,

ప్రజా పోరాటాల దర్పణం 'విశాలాంధ్ర'

వివిధ సమస్యలపై నిరంతరం సాగే జన సమీకరణ కార్యాచరణలకు సంబంధించి కొన్ని పతాక శీర్షికలు



ప్రభుత్వోద్యోగుల సమ్మె జయప్రదం
[illegible] స్థలాల్లో అవకతవకలకు 2½ లక్షల మంది [illegible]
విజయవాడ, గుంటూరు, ఏలూరు, నిడదవోలు, నూజివీడు తదితర కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలు మూత



విజయవాడ 11-10-71 సోమవారం
6 పేజీలు 15 పైసలు
కొచ్చిన్‌లో కమ్యూనిస్టుపార్టీ మహాసభ ముగింపు సందర్భంగా
మందితో అపూర్వ ప్రజా ప్రదర్శన
మైళ్ల పొడవున ఊరేగింపు: అగ్రభాగాన 35 వేలమంది రెడ్ వాలంటీర్లు
కమ్యూనిస్టు ఉద్యమ పురోగతికి ప్రతీకగా సాగిన అరుణవాహిని



శ్రామిక జన చైతన్య ప్రదీప్తి
జయవాడలో 50 వేలమందితో ప్రదర్శన
సమస్యల పరిష్కారానికి, రాష్ట్రసమైక్యతా పరిరక్షణకై పీడితప్రజావాణి ప్రతిధ్వని



విశాలాంధ్ర
సంపుటి 22 సంచిక 387 | 28-3-73 | 6 పేజీలు 15 పైసలు
5 లక్షలమందితో చారిత్రాత్మక ప్రజా ప్రదర్శన
భారత కమ్యూనిస్టుపార్టీ, ఇతర ప్రజాసంఘాల నాయకత్వాన చైత్రయాత్ర



విజయవాడ 12-10-71 మంగళవారం
6 పేజీలు 15 పైసలు
కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందేశం వెల్లువలో శ్రామిక ప్రజల కార్యాచరణకు నాంది
లో 2 లక్షల జౌళి కార్మికుల సమ్మె
కనీస బోనసు సాధనకై ఏ. ఐ. టి. యు. సి. నాయకత్వాన
వియత్నాంలో అమెరికా సైనికదళం తిరుగుబాటు
అందోళన సన్నాహాలు



60 వేలమందితో కూలిదండు జైత్రయాత్ర
హైద్రాబాద్ నగరంలో కనీవినీ ఎరుగని శ్రామిక ప్రజా సమీకరణ
మైళ్లపొడవున రెపరెపలాడుతున్న అరుణపతాకాలతో ఉత్తేజకరంగా సాగిన మహాప్రదర్శన

విశాలాంధ్ర : పాఠకుల అభిప్రాయాలు-సూచనలు

[విశాలాంధ్ర పత్రిక 22 వ జన్మ దినోత్సవ సందర్భంగా గత 21 ఏండ్ల కాలంలో వివిధ వర్గాలకు చెందిన పాఠకుల అభిప్రాయాలను సేకరించాలని తలపెట్టాం. వివిధ ప్రాంతాల్లోని పాఠకులు వెలువరించిన అభిప్రాయాలను, చేసిన సూచనలను క్రింద పొందుపరుస్తున్నాం. సం॥]

భండారు నాగభూషణరావు

(వయస్సు 50 సంవత్సరాలు. నివాసం వరంగల్లు. 1962 లో పట్టణ నియోజక వర్గం నుండి ఇండిపెండెంటుగా శాసన సభకు ఎన్నికయ్యారు. ఆజాంజాహి మిల్లు కార్మిక సంఘానికి పలుమార్లు అధ్యక్షులుగా వున్నారు. ఇతర కార్మిక సంఘాలలో కూడా బాధ్యత గలిగిన స్థానాల్లో వున్నారు. 10 సంవత్సరాలుగా విశాలాంధ్ర పాఠకులు.)

కార్మిక, కర్షకుల శ్రేయస్సునే లక్ష్యంగా పెట్టుకొని నిర్విరామంగా పనిచేస్తున్న విశాలాంధ్ర మా కార్మికులను సర్వదా ఆదుకొని ఆందోళనలను బలపరచిన ఏకైక తెలుగు దినపత్రిక. ఇతర పత్రికలలో రాని వార్తలను, గ్రామీణ వార్తలను, నిత్యజీవితంలో సామాన్య ప్రజలకు కలుగుతున్న అన్యాయాలను విశాలాంధ్రలోనే ఎక్కువగా చదువుతాను. కార్మిక వివాదాలపై నాకు సహజంగానే ఎక్కువ శ్రద్ధ. ప్రతివారం ఒకరోజు సుప్రీం కోర్టు, హైకోర్టులు, లేబర్ కోర్టులు ఇచ్చిన ముఖ్యమైన తీర్పులు తెలుగులో ప్రకటిస్తే మాలాంటి వారికి, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు మరింత విజ్ఞానదాయకంగా వుంటుంది. రాజకీయాలకు సంబంధించి వార్తలు, వ్యాఖ్యలు ఏకపక్షంగా వుంటాయి. మధ్య తరగతి వర్గాల సమస్యలపై ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపడం పత్రిక అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.

కళ్ళేపల్లి పున్నంరాజు

(విజయవాడలో సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుడు, వయస్సు 40 సంవత్సరాలు, 5 గురు పిల్లల తండ్రి. 21 సంవత్సరాలుగా విశాలాంధ్ర పాఠకుడు)

మా సమస్యలనేగాక యావత్తు శ్రామిక వర్గం సమస్యలను తీసుకొనడం, శ్రామిక వర్గ సమస్యలపై జరిగే ఆందోళనలను ప్రతిబింబించడంలో విశాలాంధ్ర దినపత్రిక నూటికి 80 శాతం కృతకృత్యురాలైంది. కార్మికవర్గానికి సంబంధించి ఇంకా ఎక్కువగా రాసినట్లయితే ఆ 20 శాతంకూడ కృతకృత్యురాలవుతుందని విశ్వసిస్తున్నాను.

శ్రామికవర్గ అనుకూల దృక్పథంతో వార్తలను ఇవ్వడంలోనూ, వాస్తవాన్ని వాస్తవంగా చిత్రీకరించడంలోనూ విశాలాంధ్ర మినహా మరే పత్రికలేదు. బహుళ ప్రజానీకం ప్రయోజనాలను ప్రతిబింబించే వార్తలనే విశాలాంధ్ర ఇస్తుండటం సంతోషకరం.

నేను వార్తలు ప్రధానంగా చదువుతుంటాను. తరువాత ఎడిటోరియల్, కత్తిరింపులు చదువుతుంటాను. అవి సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే రీతిలోనే ఎక్కువ భాగం ఉంటున్నాయి. కత్తిరింపులు చదువుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది.

మాకు సంబంధించిన సమాచారాన్ని, వార్తలను ఇవ్వడంలో విశాలాంధ్ర పత్రిక వైఫల్యం చెందలేదు. విశాలాంధ్ర ఏరంగంలోను వైఫల్యం చెందలేదు.

పత్రికలో మహిళా, కార్మిక రంగం శీర్షికలను ప్రవేశపెడితే బాగుంటుందని భావిస్తున్నాను.

వార్తలలోనూ, వ్యాసాలలోనూ అప్పుడప్పుడు గొప్పపదాలను ఉపయోగిస్తుంటారు. ఏదో ఒక మాదిరిగా చదవడం వచ్చిన కార్మికులకు విషయం అర్థమయ్యేటట్లుగా పదాలను ఉపయోగించి కార్మిక వర్గానికి విశాలాంధ్ర పత్రిక ఇంకా ఎక్కువ చేస్తుందని ఆశిస్తున్నాను.

కొల్లిపర రామారావు

(వయస్సు 29 సంవత్సరాలు. నివాసం గుంటూరువారి తోట, గుంటూరు, హిందీ పండిట్. గత ఏడాదిగా విశాలాంధ్ర రెగ్యులర్‌గా చదువుతున్నారు)

(శ్రమజీవుల సమస్యలతో పాటు మా ఉపాధ్యాయ లోకానికి సంబంధించిన సమస్యలపై జరుగుతున్న ఆందోళనకు సరైన స్థానం ఇస్తున్నారు.

అవినీతి పరులైన అధికారుల గురించిన వార్తలు, సినీమా పేజీలో వస్తుండే వ్యాసాలు, సంస్కరణ సమస్యలతో కూడిన చిత్రాలపై సమీక్షలు, ప్రశ్నలు-జవాబులు ఆదివారం ఫీచర్ ప్రత్యేకించి అన్ని శీర్షికలు చదువుతాను. ఇటీవల వస్తున్న గేయాలు చక్కగా వుంటున్నవి. 'వాణి'లో వలె రేడియో ప్రోగ్రాం యథాతథంగా ఇవ్వడం నిష్ప్రయోజనం. విశేషకార్యక్రమాలు సంక్షిప్తంగా ఇస్తే చాలు; నాటకం, నాటికలు, బుర్రకథలు ముఖ్యమైన చర్చలు, గోష్ఠులు మాత్రమే చాలు.

పాఠకుల ప్రశ్నలు - మా సమాధానాలు, మన సమస్యలు - పరిష్కారాలువంటి కొత్త శీర్షికలు ప్రవేశపెట్టాలి. కార్టూన్ ప్రతి రోజూ తప్పక వుండాలి. ఇటీవల వచ్చిన బొమ్మలు మంచి ప్రభావం కలుగచేసినాయి.

డా॥ టి. యస్. మూర్తి

(వరంగల్లు 1967 లో వరంగల్లు పట్టణ నియోజకవర్గంనుండి శాసనసభకు ఎన్నికైనారు. అనేక సంస్థల నిర్వహణలో, సన్నిహిత సంబంధం వుంది గత యిరవై ఏళ్ళుగా విశాలాంధ్ర పాఠకులు)

పత్రికా రంగం పూర్తిగా పెట్టుబడిదారీ వర్గం చేతులలో కీలుబొమ్మ. ప్రజల వాస్తవికమైన సమస్యలకు ఏవిధమైన ప్రచారంలేని రోజుల విశాలాంధ్ర తీర్చినదనడం నిస్సందేహం. ముఖ్యంగా సంపాదకీయాలు నన్ను ఎక్కువగా ఆకర్షించాయి. ఇంగ్లీషు భాషలోనే ఆలోచించి తెలుగులోనికి తర్జుమా చేస్తూ మాట్లాడే అనేకమంది పెద్దలకు తెలుగు భాషలో చక్కగా, తియ్యగా సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే సామెతలతో రాయ వచ్చునని కనువిప్పు చేయగలిగిన ఒకే పత్రిక విశాలాంధ్ర - దానికదే సాటి.

యువతరం సమస్యలకి మరింత ప్రాధాన్యత

సమత

రవి

"[illegible] స్కూల్ ఫైనల్ నుండి విశాలాంధ్ర చదువుతున్నాను" అని సగర్వంగా చెప్పేసింది 19 ఏళ్ల సమత విజయవాడ స్టెల్లాకాలేజీలో బి.యస్. సి. చదువుతోంది. విద్యార్థి ఉద్యమంలో పాల్గొంటుంది.

"చిన్న చిన్న వార్తలూ ఉపన్యాసాలూ వేయడం మామూలే, కాని అసలు మా-అంటే యువజనుల సమస్యల గురించి విశాలాంధ్ర పెద్దగా శ్రద్ధ చూపించడం లేదు. ఇక రాజకీయంగా వ్యాసాలూ, వ్యాఖ్యలూ చాలా ఎడ్యుకేటివ్‌గా ఉంటాయి. ఇతర పత్రికలకంటే నాకివే నచ్చుతాయి. సినిమా పేజీ బొత్తిగా చదవను.

"పోయమ్స్ సంగతి - ఆదివారం పేపర్లో గేయాలు నాకు బాగా నచ్చుతాయి. ఒక్కొక్కప్పుడు మాత్రం మరీ [illegible] గేయాలొస్తున్నాయి."

"ఇప్పుడు యువతీ యువకులు చాలా సమస్యల్ని ఎదుర్కొంటున్నారుకదా! ఫ్యాషన్లు, కల్చర్ గురించి చాలా గందరగోళం వుంది. అసలు మొత్తంగా ఈ ప్రాబ్లమ్స్ చర్చించే శీర్షిక ఏదన్నా ఉండాలి, అని సోషల్ లైఫ్‌ని వివరించేదిగా ఉంటే బాగుంటుంది విశాలాంధ్రలో ఇప్పుడున్న భాష నాకు బాగుంటుంది కొందరికి ఇది అర్థంకాని మాట మాత్రం నిజమే, అది కూడా మార్చేస్తే ఇతర పత్రికలకీ దీనికీ తేడా ఏముంది మరి?' అని ఓ ప్రశ్నతో తన సమాధానాలు ముగించేసింది సమత.

"దాదాపు పదేళ్ళ నుంచీ విశాలాంధ్ర చదువుతున్నాను" అన్నాడు రాజకీయాలు, విద్యార్థి ఉద్యమాలతో పరిచయంగల (అంతగా ప్రవేశంలేని) యువకుడు రవికుమార్. కొన్నాళ్ళ క్రితమే ఓటు హక్కు వయసు సంపాయించుకున్నట్టున్నాడు బి. యస్. సి పూర్తిచేశాడు.

విశాలాంధ్ర ఇచ్చే వ్యాసాలు మంచివి; నాకు బాగుంటాయి-కాకపోతే ఒక్కోసారి లెంటీగా ఉండి విసుగు పుట్టిస్తాయి"

దినపత్రిక గనుక జనరల్‌గా రాజకీయాలే ఎక్కువగా ఉంటాయి అంటాడు కూడా. ఏదయినా "యూత్ ప్రాబ్లమ్స్"కి సంబంధించింది విశాలాంధ్రలో ఎక్కువగా ఏమీ రావడంలేదు అది పెద్ద లోపమే.

సినిమాల గురించి పేపర్లో వివరాలు అన్నీ చదువుతాను. ఉత్త రివ్యూలే కాకుండా కొన్ని విమర్శలూ, వివరాలున్న వ్యాసాలుంటే బావుంటుంది.

ఇక టెర్మినాలజీ సంగతి—"బూర్జువా వర్గం, గుత్త పెట్టుబడిదార్లు"లాంటి పదాలను మనం అర్థం చేసుకోవచ్చు. కాని రిక్షావాళ్ళకీ, రైతులకీ అర్థం కావాలంటే కాస్త ఈజీ లాంగ్వేజి ఉండాలి. పెద్ద పదాల గురించి అర్థాలు, ఇతర వివరాలు వ్యాసాల్లో ఇచ్చుకోవచ్చు.

ఆదివారం అనుబంధంలో హాస్య రచనలూ, విజ్ఞాన వీధి లాంటివి ముందు చదువుతాను. కవిత్వం వేపు చూసే సమస్యే లేదు. అన్నిటి కంటే ఇంపార్టెంట్ ఏంటంటే కథలుండాలి—చిన్నవి; అవి లైఫ్‌ని, సమస్యల్ని చూపేవిగా ఉండాలి. యువకుల సమస్యలకి దాంట్లో చోటిస్తే మంచిది.

క్రీడా రంగానికి ప్రతిరోజూ కొంత భాగం ఖచ్చితంగా కేటాయించాలి. అలాగే కార్టూను, బొమ్మల లాంటివి రెగ్యులర్‌గా రావాలి.

ఇంటర్నేషనల్‌గా, అంటే ఒక దేశంలోనే కాకుండా అన్ని దేశాల్లోని వ్యవహారాలకు ఇంకా స్పేస్ కేటాయించాలి.

కె. రంగారావు

విజయవాడ, సత్యనారాయణపురంలో పూర్ణా ఇండస్ట్రీస్ పెన్‌వర్క్స్‌ను నడుపుతున్న శ్రీ కె. రంగారావుగారు గత 21 సంవత్సరాలుగా విశాలాంధ్ర పాఠకులు. తను విద్యార్థి దశనుండి పత్రిక చదువుతున్నారు.

లఘుపరిశ్రమలు - అందరి సమస్యల గురించి ఇంతవరకు విశాలాంధ్ర ఎక్కువ పట్టించుకోలేదని, కార్మిక కర్షక, మధ్యతరగతి విద్యార్థుల సమస్యలతోపాటు లఘు పారిశ్రామికుల సమస్యలపట్ల కూడా విశాలాంధ్ర శ్రద్ధ వహించాలని వీరు అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రజాందోళన పోరాటాలతోబాటు గ్రామీణ పట్టణ సమస్యలను విశాలాంధ్ర ఎక్కువగా చిత్రించాలని తెలిపారు.

రాజకీయ, సిద్ధాంతపరమైన వైజ్ఞానిక, సాంకేతికపరమైన శీర్షికలు, వ్యాసాలు తనకు ఇష్టమని, యువకులను రాజకీయంగా చైతన్యవంతులను చేయడానికి శీర్షికలు అవసరమని అన్నారు.

నేటి యువతరంలో [illegible] విచ్ఛృంఖలత్వాన్ని పోగొట్టడానికి వారిని కర్తవ్యోన్ముఖులుగా చేయడానికి 'యువతరం' శీర్షిక అవసరమని సూచించారు.

సంవత్సర చందా తిరిగి కట్టించడానికైనా విధిగా ప్రతి చందాదారుని సంవత్సరానికొకసారి కలుసుకోవాలని, పాఠకులకు దైనందిన విషయాలపై ఉపయుక్తమైనశీర్షికలు పెట్టడం అవసరమని అన్నారు. విశాలాంధ్రలో వాడే భాషసరళంగా ఉండాలని పూరకపదాలు తగ్గించాలని అన్నారు. ఇటీవల జరిగిన వేర్పాటు ఉద్యమ కాలంలో విశాలాంధ్రను కాపాడుకొనిన శ్రమజీవులను అభినందిస్తున్నానని వీరు అన్నారు.



యం. యస్. చౌదరి

(వయస్సు 43 సంవత్సరాలు. నివాసం పటమట పోస్టల్ కాలనీ. చలనచిత్ర పంపిణీ సంస్థ కొక దానికి మేనేజర్. విశాలాంధ్ర ప్రారంభం అయినప్పటి నుండీ పాఠకులు.)

చిత్ర నిర్మాణ రంగానికి సంబంధించిన వార్తలకు పత్రికలు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారు. పరిశ్రమలో గాక ఇతర రంగాలు అనగా స్టూడియోలు, పంపిణీ సంస్థలు, ప్రదర్శనశాలల్లో పనిచేస్తున్నవారి స్థితిగతులను గూర్చిగాని, వారి సమస్యలను గురించిగాని, ఏ విధమైన వార్తలుగాని, వ్యాసాలుగాని దాదాపు ఉండటంలేదు. అప్పుడప్పుడు ప్రదర్శన శాలలకు సంబంధించిన వివాదాల ఆందోళనలను గురించి వార్తలు మాత్రం ప్రచురిస్తున్నారు.

కేవలం ఒక వర్గ దృక్పథానికి సంబంధించిన వార్తలనే ప్రచురిస్తోంది. వ్యాసాలుకూడా అంతే జాతీయ దినపత్రికగా ఉండవలసిన దినపత్రికలో ఒకే వర్గానికి సంబంధించిన వార్తలకే ప్రాముఖ్యత ఇవ్వటం వలన పాఠకులకు కొంత చికాకుగా ఉంటోంది. వివిధ సమస్యలపై ప్రచురిస్తున్న వ్యాసాలు కూడా సంపాదకీయాలలోని భావాలనే యథాతథంగా ప్రతిబింబిస్తున్నాయి. మిగిలిన పత్రికలతో విశాలాంధ్రను పోల్చిచూడటం సమంజసం కాదనుకుంటాను. ఆ పత్రికలకు వ్యాపారదృష్టి హెచ్చు. జన సామాన్యంలో ప్రబలివున్న మూఢ నమ్మకాలపైన వారి ఆవేశకావేశాలను తమ వ్యాపారాభివృద్ధికి ఏ విధంగా ఉపయోగించుకోవాలా అన్నదే వాటి తాపత్రయం. వాటికి ఒక స్థిరమైన దృక్పథం అంటూ లేదు

ప్రపంచంలోని ప్రముఖవ్యక్తుల పరిచయాలు, ఇరుగు పొరుగు దేశాలను గురించిన వివరాలు విజ్ఞాన సంబంధమైన వ్యాసాలు, గేయ కవితలు, అంతర్జాతీయ సమస్యలపై వ్యాఖ్యలు తప్పనిసరిగా చదువుతాను. ఈ విషయాలపై పత్రికలో ప్రతి ఆదివారం ప్రత్యేక స్థానం ఇస్తే బాగుంటుంది.

దేశంలోను, రాష్ట్రంలోను ప్రజా సామాన్యం అనేక కష్ట నష్టాలకు గురి అవుతున్నారు. ప్రజారోగ్య పరిస్థితులు క్షీణిస్తున్నాయి. విద్యార్థులకు తగినన్ని విద్యా సౌకర్యాలు లేవు. వ్యాపార దృష్టితో పాఠశాలలు నడుపబడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో సామాన్యునికి పనులు జరగటంలేదు విపరీతంగా ఆహార పదార్థాల ధరలు పెరిగిపోతున్నాయి. అన్ని ప్రాంతాలలోను రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఈ సమస్యలను ప్రతిబింబించడంలో విశాలాంధ్ర ఇప్పటికన్నా ఎక్కువ శ్రద్ధ ప్రదర్శించాలి.

ప్రజా రంగాలకు సంబంధించిన వార్తలు బులిటెన్‌గా దిన పత్రిక ఉండరాదు. అంటే వాటిని నిర్లక్ష్యం చెయ్యాలని నా అభిప్రాయం కాదు, వాటికి ఒక ప్రత్యేక స్థానం ఏర్పాటుచేసి దఫాల వారీగా ప్రచురిస్తే బాగుంటుంది.

క్రీడారంగం ప్రతిరోజూ ఉండాలి. బాల జగత్తు, మహిళా లోకం, విజ్ఞాన విషయాలు ప్రముఖుల చరిత్రలు వారానికొక రోజు తప్పకుండా ప్రచురించాలి. అంతర్జాతీయ వార్తా వ్యాఖ్య తప్పకుండా ఉండాలి.

ఇతర భాషలలో నుండి వ్యాసాలను అనువదించేటప్పుడు చిన్న చిన్న పదాలతో చిన్న చిన్న వాక్యాలు వ్రాయటం మంచిది. లేనట్లయితే అనవసరమైన గజిబిజి, ముద్రారాక్షసాలతో వ్యతిరేకార్థం వచ్చే అవకాశం ఉంది.

గోసుల హనుమాయమ్మ

(భర్త కార్మికుడు, తను ప్రత్యేకంగా ఏ పని చేయదు. గృహ నిర్వహణ, మిగతా కాలం మహిళా సంఘం, కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం. నివాసం కార్మికపురం, విజయవాడ. 12 సంవత్సరాల నుండి విశాలాంధ్ర పాఠకురాలు.)

ప్రజా సమస్యలపై ఆందోళనలు జరిగితే సరిగా వ్రాసేది విశాలాంధ్ర ఒక్కటే. ఏ విషయంలోనైనా ప్రభుత్వం ఏది చేసినా వ్రాసేదికూడా ఇదొక్కటే. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనోత్సవాలకు మంత్రులు వేసినట్లు ఫోటోలు వేయకుండా జీవితసమస్యలపై ప్రజా ప్రదర్శనలు, ఆందోళనలు, సమ్మెలు మొదలైన ఫోటోలనే వేస్తుండే పద్ధతి మంచిది.

ఇటీవల జరిగిన జై ఆంధ్ర ఆందోళన కాలంలో అందరితోపాటు పత్రికలూ బెదిరింపులకు దౌర్జన్యాలకు లొంగిపోయిన సందర్భంలో విశాలాంధ్ర ఒక్కటే ఎవరికీ భయపడకుండా తన పాలసీ ప్రకారం వ్రాసింది.

కరెంటు లేకపోయినా ఎట్లాగొట్లా పత్రిక ఒక్కరోజైనా ఆగిపోకుండా వచ్చింది. అందుకనే జై ఆంధ్ర తర్వాత విశాలాంధ్ర చదివేవాళ్ళు ఎక్కువయ్యారు. నన్ను అడిగి కూడ కొత్తవాళ్ళు తీసుకుంటున్నారు.

ముందు కమ్యూనిస్టుపార్టీ వార్తలు చదువుతాను. ఎక్కడ మన నాయకులు ఏం మాట్లాడుతుందీ చదువుతాను. సినిమాలంటే ఇష్టంలేదు. అందుకని ఆ వార్తలు చూడను.

మన పత్రికలో వచ్చే వార్తలను మిగతా వాళ్ళకు కూడ చదివి వినిపిస్తాను. రోజూ 10, 15 మంది ఆడవాళ్ళను కూర్చోబెట్టి వాళ్ళకు చదివి వినిపిస్తాను.

12 పైసలిస్తే 12 మిరపకాయలు రావటంలేదు. 10 పైసలిచ్చినా కుంకుడు కాయలు ఇవ్వటం లేదు.

50 పైసలిచ్చి కొబ్బరినూనె కొంటే ఇద్దరి తలకు వచ్చేసరికి పెట పెట లాడిపోతుంది.

మరి ఇవన్నీ విశాలాంధ్రలో రావటం లేదు. వీటిని బాగా రాయాలి. ఇళ్ళసమస్య ఎక్కువయింది. బియ్యం దొరకటంలేదు, మరి ఇవి కూడా బాగా రాయాలి.

రోడ్లు సరిగా వుండవు. వీధి బల్బులలో కాంతి వుండదు. ఎక్కితే ముందుకూ వెనక్కూ జరగమని కండక్టరు [illegible], పిల్లల వేసుకొని కదలాలంటే కష్టం. రిక్షా ఎక్కాలంటే డబ్బులుండవు. మరి ఇవికూడ విశాలాంధ్రలో బాగా రాయాలి, ఇవి సరిగా రావటం లేదు. ఫోటోలు వేసి మరీ రాయాలి.

* * *



రెమ్మా పెషన్



ట్రెడిల్ పెషన్

సోవియట్ సమీక్ష చదవండి!

సోవియట్ సమీక్ష
ఒక వార్తా సంకలనం,
ఇది తెలుగులోను మరియు
పదకొండు ఇతర భాషలలోను
నెలకు రెండుసార్లు ప్రచురించబడుతూన్నది

: చందా రేట్లు :

ఒక సంవత్సరం	2 సంవత్సరాలు	3 సంవత్సరాలు
రు. 4-00	రు. 7-00	రు. 10-00

మీ చందా నేడే పంపండి
సోవియట్‌లాండ్ ఆఫీస్,
44, త్యాగరాయ రోడ్, మద్రాసు-600017.



ఇది ఆగాలి — అతను ప్రయాణీకుడు

జాతి జీవనాడి - ఈవిధంగా ఉద్దేశపూర్వకంగా ఎందుకు విచ్ఛిన్నమైపోతున్నదని ఆశ్చర్యపడుతున్నారా? ఆందోళనలు, వివాదాలు మొదలైనవాటితో రైల్వేలకు ఎట్టి సంబంధం లేదు. ఎలాంటి విధ్వంసకచర్యలు లేకపోతే తాను అధికతర సేవలను పొందగలుగుతానని తెలుసు. హృదయ పరివర్తన జరుగుతుందనే ఆశ తనకు వుంది.
ఆయన ఆశలో రైల్వేకూడా పాలు పంచుకుంటుంది.

రైల్వే ఆస్తుల ధ్వంసం అంటే దేశానికి పెద్ద నష్టం — మరి దేశమంటే మీరే.
దయచేసి అధికతర సేవలు చేసేందుకు రైల్వేలకు తోడ్పడండి.

దక్షిణ మధ్య రైల్వేచే జారీ చేయబడింది



STUDIO Roophala

నేడే విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం!

కథ: ఆర్.కె. ధర్మరాజ్.
మాటలు:
ఆదుర్తి నరసింహామూర్తి
పాటలు:
ఆత్రేయ, దాశరథి, గోపి
కెమెరా: హెచ్. అప్పారావు S.I.C.A.
కళ: రాజేంద్రకుమార్ B.A
కూర్పు: అంకిరెడ్డి
నృత్యం: హీరాలాల్, శీను
అసోసియేట్ డైరెక్టర్: బి.యస్.ఆర్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: కొవిశెట్టి సుబ్బారాయుడు
ప్రొడక్షన్ మేనేజర్: సి.హెచ్. వెంకట్రావు

ఆంధ్ర: శ్రీ కల్యాణి పిక్చర్స్,
నైజాం: పి.యస్.ఆర్. పిక్చర్స్
సీడెడ్: విజయశ్రీ పిక్చర్స్
మైసూర్: యం.యస్. కంబైన్స్,
విశాఖ-శ్రీకాకుళం-ఒరిస్సా & నార్త్
విశాఖపట్నం బుర్రారిహాత్రియేట్సు రిలీజ్.

సీతారామాంజనేయ మూవీస్

నిండు కుటుంబం

నిర్మాత: అమరా రామసుబ్బారావు దర్శకత్వం: పి. సాంబశివరావు
సహనిర్మాత: కొవిశెట్టి శివప్రసాద్ (B.com) సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

VIJAYA



50
వ రోజు

విజయవాడ, గుంటూరు
సంయుక్త 12 వ వారం

అన్నపూర్ణ సినీ ఎంటర్ ప్రైసెస్

శారద

దర్శకత్వం నిర్మాత
కె. విశ్వనాథ్ B.Sc. పి. రాఘవరావు
రచన: బొల్లిముంత శివరామకృష్ణ
సంగీతం: చక్రవర్తి ఫొటోగ్రఫి: జి.కె. రాము
కూర్పు: అంకిరెడ్డి కళ: కుదరవల్లి నాగేశ్వరరావు
ప్రొడక్షన్ కంట్రోలర్: డి. కోటేశ్వరరావు
అసోసియేట్ డైరెక్టర్: యం. అప్పారావు

ఆంధ్ర: జ్యోతి సీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్
నైజాం: సౌజన్య చిత్ర (S.N.A.P. ద్వారా)
మైసూరు: వాహిని ఫిలింస్ ఒరిస్సా: నాగేశ్వర ఫిలింస్
VIJAYA

Kala Mandir